ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 228 పేజీలు: 12 వెల: 8.00


**మోడీ పర్యటన వేళ.. ఎన్‌కౌంటర్ల మోత**

**15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన**

5లో

# వరద బాధితులకు పూర్తి సాయం



## బీమా అంశాల పరిష్కారంలో సరైన న్యాయం అవసరం

## 7087 కి.మీ.రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్ల నిధులు విడుదల

## ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో 3931 రహదారుల అభివృద్ధి: సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదబాధితులందరికి పూర్తి న్యాయం,నష్ట పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.వరద సహాయకచర్యలు, బాధితులకు ప్రయోజనం కలిగించే దిశలో ఆయన నిరంతరం అధికారులు, ఆయా సంస్థలు, మంత్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.ఈ సమావేశాల అంశాలను సిఎం చంద్రబాబు తన "ఎక్స్" ఖాతా ద్వారా వెల్లడించారు. సిఎంఒ కార్యాలయం నుంచి ఇదే అంశాలపై సమాచార పత్రాలు అందుబాటులోకి వచ్చాయి. మానవతా కోణంలోనూ బాధితులకు సహాయసహకారాలో అందించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ బ్యాంకులు సేవలందించాలి. సంస్థలపై విశ్వసనీయత పెరిగేలా కృషిచేయాలి. ఇప్పటి నుంచి ఏడు రోజుల్లో క్లెయిమ్‌ల పరిష్కార పూర్తికావాలి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు. బ్యాంకర్లు, ఎలక్ట్రానిక్ వస్తు కంపెనీల ప్రతినిధుల అర్బన్ కంపెనీ ప్రతినిధులతోను తమ సమావేశాన్ని నిర్వహించినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు.

గతంలో ఎన్నడూలేని విధంగా విజయవాడకు వరద ముంపు ఎదురైంది. సంక్షోభ స్థితిలో ఉన్నవారికి మానవతా కోణంలో సహాయసహకారాలు అందించాల్సి అవసరముంది. వినూత్న ఆలోచనలతో ప్రజలకు సహాయసహకారాలు అందించాం. 110కి పైగా ఫైర్ ఇంజిన్లతో గృహాలు, రహదారులను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేశాం. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా న్యాయమైన సెటిల్ మెంట్స్ జరిగేలాచూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయాల్సిందంతా చేస్తున్నాయి. ఇదే విధంగా ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకులు నిబద్ధతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సేవలందించాలి. వాహనాల గృహాల, వ్యాపార వాణిజ్య ఆస్తులనష్టాలకు సంబంధించి జరిగిన నష్ట >>2



# కృష్ణలో ఇంకా కొనసాగుతున్న బోట్ల తొలగింపు ప్రక్రియ

**ప్రకాశం బ్యారేజ్ వద్ద చురుకుగా సాగుతున్న పనులు**

**నదిలో 18 అడుగుల లోతున చిక్కుకున్న రెండు బోట్లు**

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద బోట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. నాలుగు రోజులుగా వీటిని వెలికితీసే ప్రక్రియ విస్తృతంగా సాగుతోంది. బేకమ్ సంస్థ ఆధ్వర్యంలో వైజాగ్‌కు చెందిన అబ్బులు బృందం ఈ పనులు చేపట్టింది. బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో 18 అడుగుల దిగువన రెండుబోట్లు చిక్కుకున్నాయి. బోట్లు ఒక >>2

# ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ!

## కమిషనర్ పర్యవేక్షణలోనే ఇక నియంత్రణ, పాలన

## ఎస్పీ లేదా డిఐజి స్థాయి అధికారిని నియమించే అవకాశం

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను కూటమిప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ఈ శాఖ అస్తవ్యస్తంగా తయారైందనే ఆరోపణల నేపథ్యంలో 2020 మే నెల కంటే ముందున్న ఎక్సైజ్ శాఖ స్వరూపాన్ని ఇప్పుడు పునరుద్ధరించింది. బహుళ అధికారుల పర్యవేక్షణ, నియంత్రణ నుంచి ఈ శాఖను తప్పించి నియంత్రణ, పర్యవేక్షణ, పరిపాలన బాధ్యతలన్నీ ఎక్సైజ్ ఎమిషనర్‌కు అప్పగించింది. వైఎస్సార్సీ హయాంలో రద్దైపోయిన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని మళ్లీ పునుద్ధరించింది. దీనికి ఎస్పీ లేదా డిఐజి స్థాయి అధికారిని డైరెక్టర్‌గా నియమించనుంది. ఈ మేరకు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర స్థాయిలో కార్యనిర్వాహక, ఎన్‌ఫోర్స్‌మెంట్, డిస్టిలరీ, బెవరేజస్ కార్పొరేషన్ విభాగాల సమాహారంగా ఎక్సైజ్ కమిషనరేట్ ఉంటుంది.

ఈ నాలుగు విభాగాలకు ఎక్సైజ్ కమిషనర్ అదిపతికగా వ్యవహరిస్తారు. ఆయన నేతృత్వంలో కార్యనిర్వాహక విభాగానికి అదనపు కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి డైరెక్టర్, డిస్టిలరీ విభాగానికి సంయుక్త కమిషనర్ బెవరేజస్ కార్పొరేషన్‌కు ఎండి ప్రధాన బాధ్యులుగా ఉంటారు. ఒక్కో జిల్లాకు ఒక్కో అసిస్టెంట్ కమిషనర్‌తో పాటు అనకాపల్లి రాజమహేంద్రవరం జోన్లకు అదనంగామరో ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు ఉంటారు. 26 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక ఎక్సైజ్ సూపరింటెండెంట్ సహాయకారులుగా ఉంటారు. ప్రకాశం జిల్లాలోని మార్కాపురం తిరుపతి జిల్లాకు సంబంధించిన ఎఇఎస్ పలాసలో, అల్లూరి సీతారామరాజు జిల్లాకు సంబంధించిన ఎఇఎస్ రంపచోడవరంలో ఉంటారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 208 సెబ్ స్టేషన్లుగామారిపోయాయి. ప్రతి స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి ఎస్‌హెచ్‌వోగా ఉంటారు. ఎక్సైజ్‌తోపాటు స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్, రెగ్యులేషన్, 74 రకాల లైసెన్సులు, పర్మిట్లు ,షాపులు, బార్‌లు రెవెన్యూ, నేర నియంత్రణ బాధ్యతలన్నీ ఎస్‌హెచ్‌వో పర్యవేక్షించాల్సి ఉంటుంది.

# ముగ్గురు ఐపిఎస్‌లపై చర్యకు రంగం సిద్ధం?

## ముంబయి నటి జత్వానీ కేసులో కీలక మలుపు

## చక్రం తిప్పిన విద్యాసాగర్‌పై కేసు నమోదు

## సహకరించిన ఎసిపి హనుమంతరావు, సిఐ సత్యన్నారాయణపై వేటు

## తెర వెనుక సూత్రధారులు, పాత్రధారులకు బిగుస్తున్న ఉచ్చు?



శనివారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు వచ్చిన జత్వానీ

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** నటి కాదంబరి జత్వానీ కేసు కీలక మలుపు తిరిగింది.ఈ కేసులో ఆమెపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన అప్పటి సిఐ ఎం.సత్యన్నారాయణతో పాటు అప్పటి ఎసిపి హనుమంతరావుపై వేటు పడింది. వీరిద్దరిని సస్పెండ్ చేస్తూ సిపి రాజశేఖరబాబు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం జత్వానీ తన తల్లిదండ్రులు, న్యాయవాదులతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కుక్కల విద్యాసాగర్ తదితరులపై ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదు మేరకు కుక్కల విద్యాసాగర్ తదితరులపైన అసభ్య ప్రవర్తన, కుట్ర,మోసం (192,211,218, 220,354,467, 420,469,రెడ్ విత్ 120బి) తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. శనివారం కూడ ఆమె కేసుకు సంబంధించిన వివరాలను ఇబ్రహీంపట్నం పోలీసులకు అందచేశారు.

జత్వానీ కేసులో అప్పటి ఎసిపి హనుమంతరావు ప్రస్తుతం కాకినాడలో డిఎస్‌పిగా పనిచేస్తున్నారు. దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన అప్పటి ఇబ్రహీంపట్నం సిఐ ఎం. సత్యన్నారాయణ కేసు పూర్వాపరాలు పరిశీలించకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడమే కాక వెనువెంటనే ముంబాయి వెళ్లి జత్వానీని అరెస్ట్ చేసారు. ప్రస్తుతం ఆయన గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ సిఐగా పనిచేస్తున్నారు. ఈ కేసులో తెర వెనుక నుండి వ్యవహారం నడిపించిన ముగ్గురు ఐపిఎస్‌లైన సీతారామాంజనేయులు,క్రాంతి రాణా టాటా,విశాల్ గున్నీలపై కూడ చర్యలకు రంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం.ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసును నమోదు చేసి,తనను తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసిన ముగ్గురు ఐపిఎస్‌లపై కూడ చర్య తీసుకోమని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలియవచ్చింది.తనను కస్టడీకి తీసుకున్న ఐదు రోజుల పాటు తనపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, నిబంధనలకు విరుద్ధంగా అర్థరాత్రి కూడ తనను ఇంటరాగేషన్ చేశారని, తనను,తన కుటుంబ సభ్యులను ఒక తప్పుడు కేసులో 42 రోజుల పాటు జైలులో మగ్గేలా చేశారని,కారకులపై చర్యలు తీసుకోమని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.జత్వానీ ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం ప్రస్తుత సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేశారు. కేసు నమోదుకు ముందు న్యాయసలహా తీసుకున్నట్లు తెలియవచ్చింది.

దీంతో ముగ్గురు ఐపిఎస్‌లపై చర్యల నిమిత్తం ఉన్నతాధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు, ప్రభుత్వ ఆదేశాల అనంతరం వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై చిక్కుముడి త్వరలో వీడనుంది. ముగ్గురు ఐపిఎస్‌ల అరెస్ట్ అనంతరం ఈ కేసులో ఇంకా రాజకీయ 'పెద్ద' తలకాయలు ఎంతమంది ప్రముఖ వ్యాపారికి అనుకూలంగా తెరవెనుక ఇన్‌వాల్వ్ అయ్యారో అనే వ్యవహారంపై త్వరలో చిక్కుముడి వీడనుంది.ఈ కేసులో త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలు కల్గించే సంఘటనలు జరుగుతాయనేది నిర్వివాదాంశమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఎంత మంది రాజకీయ నాయకులకు ఉచ్చు బిగుసుకోనుందో?**

ఈ కేసులో జత్వానీ పేర్కొన్న ఫిర్యాదు ప్రకారం అసలు నిందితులను అరెస్ట్ చేస్తే,విచారణలో ఎంత మంది ఈ కేసులో ఇన్‌వాల్వ్ అయ్యారో, ఎంత మంది రాజకీయ నాయకులు తెరవెనుకనున్నారో, ఎంతమంది ఈ కేసు ద్వారా లబ్ధి పొందారో అనే విషయంపై త్వరలో పోలీసులు నిర్వహించే నిష్పక్షపాత విచారణతో సందిగ్ధత వీడనుంది.పోలీసుల విచారణలో త్వరలో ఈ కేసులో తెర వెనుక ఉన్న సూత్రధారులు,పాత్రధారుల మెడకు ఉచ్చు బిగియనుంది.

# కోల్‌కతా హత్యాచారం కేసు

# మాజీ ప్రిన్సిపాల్ అరెస్టు

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** నగరంలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీడాక్టరు హత్యాచారం కేసులో సిబిఐ మొట్టమొదటి అరెస్టునుప్రకటించింది. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను అరెస్టుచేసినట్లుప్రకటించింది. అలాగే మొదట కేసును నమోదుచేసి దర్యాప్తుచేసిన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను కూడా అరెస్టుచేసింది. దర్యాప్తులో తదుపరి విచారణను పక్కదారిపట్టించేందుకే కృషిచేసినట్లు ఎస్‌హెచ్ఒపై అభియోగాలు నమోదు చేసింది. ప్రిన్సిపాల్‌ఘోష్, ఎస్‌హెచ్ఒ ఇద్దరూకూడా దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు కృషిచేసారని, సిబిఐఆరోపించింది. నిరసన తెలుపుతున్న వైద్య విద్యార్థులు సిఎం నివాసంనుంచి తిరిగివచ్చిన కొద్దిసేపటికే సిబిఐ ఈఅరెస్టులు ప్రకటించింది. సమావేశం ప్రత్యక్షప్రసారానికి అంగీకరించకపోవడంతో వైద్యవిద్యార్థులు వెనక్కి తిరిగి వచ్చేసారు. ఇదిలా ఉంటే దర్యాప్తులోభాగంగా సిబిఐ మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌ను ప్రశ్నిస్తూనేఉంది. అంతేకాకుండా ఘోష్‌పై అత్యాచారం, హత్య అభియోగాలనుకూడా నమోదుచేసింది. ఈకేసులోప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌తోపాటు సహనిందితుడు అనూప్‌దత్తానుకూడా సిబిఐ పలుమార్లు ప్రశ్నించింది.

# గన్నవరంనుంచి మరిన్ని నగరాలకు విమానాలు



జాతీయరహదారి నుండి విమానాశ్రయంలోకి అప్రోచ్‌రోడ్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి

## వచ్చేనెల విశాఖ-విజయవాడ కొత్త సర్వీసు

## ఆరంభం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**గన్నవరం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధానికి ఉన్న ఏకైక విమానాశ్రయమైన విజయవాడ విమానాశ్రయంనుండి దేశంలోని మరిన్ని నగరాలకు, విదేశాలకు విమాన సర్వీసులు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని, వచ్చేనెల్లో విశాఖ పట్నం-విజయవాడ మధ్య నూతనవిమానసర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌరవిమానయానశాఖా మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. గన్నవరం విమానా శ్రయం నుండి జాతీయరహదారికి నూతనంగా నిర్మించిన అప్రోచ్‌రోడ్‌ను శనివారం ఉదయం బందరు యంపి వల్లభనేని బాలశౌరి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, మైసూర్ యువరాజు యంపి యదువీర్ వడియార్‌లతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం విమానాశ్రయం ఆవరణలో మొక్కలు నాటారు. న్యూఢిల్లీ -గన్నవరంల మధ్య ఇండిగో నూతన విమానసర్వీసును మంత్రి ప్రారంభించి తొలి ప్రయాణికుడికి బోర్డింగ్‌పాస్‌ను అందించారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణ పనుల జాప్యంపై మంత్రి అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. టెర్మినల్ భవనాన్ని సత్వరమే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా జరిగిన సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నెలకి సరాసరి 80వేలమంది ప్రయాణికులు ఇక్కడి నుండి రాకపోకలు సాగించగా తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈమూడునెలల కాలంలో ప్రయాణికుల సంఖ్య లక్షకుపైగా చేరిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ముంబాయికి రెండు, బెంగుళూరుకు ఒకటి, ఢిల్లీకి ఒకటి మొత్తం నాలుగు నూతన సర్వీసులు ప్రారంభించామన్నారు. రాజధానికి ఉన్న విమానాశ్రయం ఇదే కనుక దీని అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పారు. ఇక్కడి నుండి ఎయిర్‌కనెక్టివిటీని పెంచితే కేవలం ప్రయాణికులకే సౌలభ్యం కాకుండా రాష్ట్రఅభివృద్ధికి మేలు కలుగుతుందన్నారు. రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర పౌరవిమానయానశాఖామంత్రిగా అశోక్‌గజపతిరాజు ఉన్న సమయంలో గన్నవరం నుండి 32 విమానసర్వీసులు నడిచేవని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వాటి సంఖ్య 24కు పడిపోయిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో టెర్మినల్ భవననిర్మాణ పనులు ప్రారంభం కాగా గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇంత వరకు నిర్మాణం పూర్తికాలేదని ఆరోపించారు. ప్రస్తుతం భవననిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు. ఇక్కడి నుండి దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రిని కోరారు.




# ఎన్ఎస్‌జి-2గా గుంటూరు రైల్వే స్టేషన్

## డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణ

**సచివాలయం సెప్టెంబరు 14:** గుంటూరు రైల్వే స్టేషన్ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.110 కోట్ల వార్షిక ఆదాయాన్ని మరియు 5.92 మిలియన్ల ప్రయాణికులను నిర్వహించడం ద్వారా నాన్ సబర్బన్ గ్రూపు 2 (ఎన్ఎస్‌జి 2) హోదాను గుంటూరు రైల్వే డివిజన్ సాధించిందని గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) ఎం.రామకృష్ణ తెలిపారు. రైల్వేబోర్డు నిర్వహించిన తాజా సమీక్షలో గుంటూరు రైల్వే స్టేషన్ రూ.110 కోట్ల ఆదాయాన్ని ఆర్జించి మరియు తద్వారా ఎన్ఎస్‌జి 2గా వర్గీకరించబడిందన్నారు. అంతకు ముందు ఎన్ఎస్‌జి 3గా ఉందన్నారు. ఇటీవల సమీక్ష నిర్వహించిన రైల్వే బోర్డు, రైల్వే స్టేషన్‌కు ఎన్ఎస్‌జి 2 హోదాను ప్రదానం చేసిందన్నారు. ప్రయాణికుల వార్షిక ఆదాయం రూ.100 కోట్ల నుండి రూ.500 కోట్ల వరకు లేదా సంవత్సరానికి 10 నుండి 20 మిలియన్ల మంది బయటి ప్రయాణికులను హ్యాండిల్ చేసిన రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జి 2 స్టేషన్‌గా వర్గీకరించడుతుందన్నారు. పెరుగుతున్న ప్రయాణికుల డిమాండ్‌ను తీర్చడానికి మేము పని చేస్తూ ఉంటామన్నారు. భౌగోళిక మరియు స్ట్రాటెజిక్ లొకేషన్ కారణంగా ఎన్ఎస్‌జి 2 కేటగిరీ కింద దక్షిణ మధ్య రైల్వేలోని టాప్ 11 రైల్వే స్టేషన్‌లలో గుంటూరు ఒకటిగా చేరిందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సిహెచ్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఇప్పుడు గుంటూరు డివిజన్‌లో ఎన్ఎస్‌జి 4 కింద మొత్తం 5 స్టేషన్లు, ఎన్ఎస్‌జి 5 కింద 11 స్టేషన్లు మరియు ఎన్ఎస్‌జి 6 కింద 40 స్టేషన్లు మరియు 4 హాల్ట్ స్టేషన్లు ఉన్నాయన్నారు.

# 5 లక్షల లడ్డూలు తయారీ దిశగా ప్రణాళికలు!

## ప్రసాదం ఉత్పత్తికి బూందీపోటులో మెరుగైన సదుపాయాలు



**ప్రభాతవార్తప్రతినిధి - తిరుమల:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు 5లక్షల వరకు తయారీచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం బూందీ తయారీపోటులో భద్రతతో బాటు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చూస్తున్నారు. తిరుమలలో ప్రస్తుతంరోజుకు 4లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తున్నారు. ఇందులో 3లక్షల >>2

# హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరులేన్లుగా విస్తరణ

**విజయవాడ సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న 65వ జాతీయ రహదారిని విస్తరించే దిశలో జాతీయరహదారుల ప్రాధికార సంస్థ సంబంధిత పనుల్లో జోరు పెంచింది.దీంతో హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసలుగాగా జాతీయ రహదారి విస్తరణ విస్తీర్ణం మరింత పెరగనుంది. తొలుత ఈ రహదారిని హైదరాబాద్ సమీపంలోని దండు మల్కాపూర్ నుండి జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి వరకు విస్తరించాలనుకున్నారు.తరువాత నందిగామ శివారు వరకు విస్తరించాలనుకున్నారు.అయితేప్రస్తుతం గొల్లపూడివరకు పెంచాలని కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రత్వశాఖ నిర్ణయించింది. తొలుత దండు మల్కాపూర్ నుండి జగ్గయ్యపేట వరకు విస్తరణ పనులు చేపట్టేందుకు వీలుగా 181.5 కి.మీకు సవివర నివేదిక (డిపిఆర్) తయారు చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. తాజాగా గొల్లపూడి వరకు విస్తరించాలని నిర్ణయించి మరో 40 కిలోమీటర్ల పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని డీపీఆర్ తయారు చేయించాలని నిర్ణయించారు. దీనికి ఈ నెల 24వ తేదీని తుది గడువుగా నిర్ణయిస్తూ తాజగా టెండర్లను కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆహ్వానించింది. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న 17 ప్రమాదకర ప్రాంతాల(బ్లాక్‌స్పాట్స్)ను రూ.925 కోట్లతో చక్కదిద్దే పనులను ఇటీవల జాతీయ రహదారుల సంస్థ చేపట్టింది. ఈ టెండరులో దిద్దుబాటు పనులను మినహాయించినట్లు కేంద్రం ప్రకటించింది.



శనివారం సీతారామ్ ఏచూరి భౌతికకాయంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# సీతారామ్ ఏచూరి భౌతిక కాయం ఎయిమ్స్‌కు అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** వామపక్ష ఉద్యమనేత సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి భౌతిక కాయాన్ని పార్టీసాంప్రదాయాన్ని పాటిస్తూ కుటుంబసభ్యులు అఖిలభారత వైద్యవిజ్ఞాన సంస్థకు అప్పగించారు. అంతకుముందు భౌతికకాయాన్ని సిపిఎం కేంద్రకార్యాలయంలో పార్టీకార్యకర్తలు, సందర్శకులకోసంఉంచారు. కుటుంబసభ్యులు, పార్టీనేతలు ఘన నివాళుల అనంతరం ఆయన భౌతిక కాయాన్ని శనివారం సాయంత్రం ఎయిమ్స్‌కు అప్పగించినట్లు వైద్యసంస్థ తెలిపింది. ప్రజల సందర్శనార్థం ఎకెజిభవన్‌లో ఉంచారు. భారీఎత్తున ప్రజలు సిపిఎం కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి తమ అభిమాన నేతకు కడసారి వీడ్కోలు చెప్పారు.

ముందు వసంత్‌కుంజ్‌లోని ఆయననివాసంలో ఒకరోజంతా ప్రజల సందర్శనార్థం ఉంచారు. ప్రకాష్‌కారత్, బృందాకారత్ ఇతర ముఖ్యనేతలు, పార్టీరహితంగా ప్రముఖ నాయకులు అందరూవిచ్చేసి సీతారామ్ ఏచూరికి ఘననివాళులర్పించారు. ఏచూరి తుదిశ్వాసతో కేంద్రకార్యాలయంలోని పార్టీ జెండాను అవనతంచేసారు. శనివారం ప్రముఖులందరి సందర్శన తర్వాత 72 ఏళ్ల సీతారామ్ఏచూరి భౌతికకాయం ఎయిమ్స్‌కు తరలి వెళ్లింది. ఆయన భౌతిక కాయాన్ని విద్యాసంబంధిత బోధనాంశాలకు, పరిశోధనలకు వినియోగిస్తారని తేలింది.

# పల్ల కడియంలో వృద్ధ దంపతులు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం పల్ల కడియం గ్రామంలో వృద్ధ దంపతులు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రాజానగరం ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన వెలుచూరి గోవింద్ (75), అప్పాయమ్మ (64) ఇంటి ఆవరణలో ఒక కోతి పొలాలకు ఉపయోగించే క్రిమి సంహారక గుళికల మందు ప్యాకెట్ పడేసింది. సరిగ్గా కళ్ళు కనిపించని అప్పాయమ్మ అది టీపొడి అనుకుని శుక్రవారం ఉదయం పాలల్లో వేసి కాచి తన భర్తతో పాటు టీ అనుకుని పొరపాటున ఇద్దరు సేవించారు. కొద్ది సేపటికి గోవింద్, అప్పాయమ్మ నోటి నుండి నురగలు, వాంతులు కావడంతో స్థానికులు చికిత్సకోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధ దంపతులు మృతి చెందారు. రాజానగరం ఎస్సై మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వృద్ధ దంపతుల మృతితో పల్ల కడియంలో విషాద ఛాయలు అలముకున్నాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 682285
2nd Prize Rs.7000/- 06850
3rd Prize Rs.3500/-
21755 23577 24472 42523 48246
61760 77073 82268 84224 86245
4th Prize Rs.200/-
0316 0492 1086 1311 3106
4429 5792 7465 8540 9022
5th Prize Rs.100/-
0776 1198 1727 2079 2767
5276 8315 8597 9360 9862
6th Prize Rs.50/-
0061 1520 2844 5039 6414 8180
0067 1566 3050 5102 6585 8243
0134 1602 3058 5188 6690 8994
0341 1623 3066 5206 6723 9057
0363 1624 3315 5574 6743 9181
0656 1699 3386 5603 6858 9366
0784 1893 3389 5669 6933 9456
0866 1905 3474 5911 7003 9477
0930 1965 3607 5982 7127 9501
1040 2130 3786 6020 7219 9518
1085 2150 3871 6042 7402 9635
1142 2151 4066 6139 7528 9662
1352 2216 4285 6174 7621 9699
1374 2252 4286 6218 7629 9867
1376 2293 4304 6340 7683 9976
1407 2717 4702 6344 7833
1472 2725 4705 6395 7948

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 561597
2nd Prize Rs.7000/- 42707
3rd Prize Rs.3500/-
11726 17116 19008 21946 21953
31349 57885 59904 75822 93168
4th Prize Rs.200/-
0219 0608 0992 1661 1905
2983 5956 8360 9647 9698
5th Prize Rs.100/-
2580 3908 3941 4621 4797
4846 5662 7327 7730 9715
6th Prize Rs.50/-
0260 1861 3338 5333 7024 8353
0288 2102 3461 5361 7168 8401
0399 2163 3573 5395 7218 8427
0548 2193 3809 5475 7232 8550
0550 2194 3948 5979 7332 8571
0612 2251 3956 6061 7408 8828
0706 2356 4122 6086 7439 8863
0836 2505 4123 6207 7533 9080
0843 2525 4169 6237 7636 9193
0846 2528 4299 6344 7663 9264
0969 2657 4389 6347 7712 9537
1129 2839 4490 6404 7749 9819
1191 2847 4503 6564 7795 9884
1464 2848 4516 6602 7803 9920
1541 2909 4605 6745 7934 9969
1568 2935 4758 6828 7985
1756 3045 5155 6841 8146

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 440505
2nd Prize Rs.7000/- 86416
3rd Prize Rs.3500/-
07087 09423 24472 25687 40081
62012 66400 79989 85767 90533
4th Prize Rs.200/-
0640 1848 5027 5168 5421
5488 7111 7665 8706 9970
5th Prize Rs.100/-
1026 1272 4212 5250 6303
7465 8353 8763 9281 9919
6th Prize Rs.50/-
0176 2340 3940 5089 6419 8504
0330 2412 4090 5200 6615 8519
0503 2502 4143 5256 6699 8592
0582 2535 4144 5351 6866 8635
0795 2818 4177 5559 6930 8675
1205 3003 4231 5793 6996 8902
1224 3100 4309 5825 7065 8938
1292 3164 4405 5892 7106 8979
1303 3305 4446 5900 7135 9115
1311 3388 4575 6025 7466 9118
1398 3470 4596 6105 7617 9245
1449 3533 4612 6155 7672 9434
1576 3621 4619 6276 7788 9504
1717 3652 4654 6306 7797 9659
1901 3674 4688 6314 7817 9940
2019 3724 4907 6371 7867
2141 3818 4926 6372 8109

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 213900
2nd Prize Rs.7000/- 87456
3rd Prize Rs.3500/-
00485 02115 16893 17800 18695
22297 55486 55875 59779 64599
4th Prize Rs.200/-
1033 4446 4671 6492 7008
7881 8423 8501 8915 9235
5th Prize Rs.100/-
0714 1983 3990 4426 4593
4794 8240 8417 9495 9561
6th Prize Rs.50/-
0207 1347 3439 5186 6499 8528
0447 1393 3478 5236 6717 8700
0462 1499 3502 5277 6788 8721
0541 1620 3644 5314 6819 8980
0547 1738 3747 5336 6902 9007
0602 1763 3850 5533 6983 9029
0694 1804 3938 5555 7173 9077
0829 1887 4131 5732 7244 9102
0880 2163 4137 5777 7269 9282
1097 2191 4144 5804 7670 9296
1145 2527 4194 5919 7702 9369
1218 2530 4232 6044 7723 9393
1232 2843 4340 6078 7768 9413
1250 2997 4470 6085 7832 9771
1254 3014 4520 6180 8104 9830
1280 3062 4816 6285 8277
1284 3402 5163 6380 8393

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 672703
2nd Prize Rs.7000/- 64514
3rd Prize Rs.3500/-
14702 22335 29938 50191 54764
67805 71153 79042 91468 99516
4th Prize Rs.200/-
0669 0763 1619 3005 5740
7560 7958 8793 9102 9338
5th Prize Rs.100/-
0082 2004 2906 3165 3723
4312 5198 6151 6695 8358
6th Prize Rs.50/-
0009 1219 2829 4585 6595 8159
0066 1383 2998 4960 6637 8264
0140 1543 3437 5202 6675 8485
0147 1574 3464 5519 6690 8808
0152 1649 3775 5534 6694 8886
0208 1673 3839 5540 6782 8922
0221 1717 3956 5553 6808 8959
0353 1877 4053 5750 6881 9048
0417 1887 4127 5763 7101 9266
0633 1972 4146 5777 7298 9582
0635 1990 4232 6045 7392 9693
0784 2035 4262 6216 7502 9705
0967 2074 4284 6252 7618 9712
0981 2460 4293 6291 7747 9761
0997 2672 4351 6303 7845 9797
1113 2700 4482 6463 7861
1184 2746 4578 6548 8014

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 375651
2nd Prize Rs.7000/- 50947
3rd Prize Rs.3500/-
18827 22201 35786 38049 50571
52149 60860 78170 82625 96018
4th Prize Rs.200/-
0132 1516 4276 5365 5934
6503 6961 7638 8172 9856
5th Prize Rs.100/-
2762 4742 6175 6475 6621
6978 7456 7971 8674 9028
6th Prize Rs.50/-
0076 1517 3224 4804 6669 8870
0085 1522 3278 4873 6679 8898
0342 1546 3348 4892 6865 8983
0355 1666 3455 4992 7063 9066
0435 1723 3457 5202 7217 9112
0531 1739 3527 5419 7612 9210
0560 1802 3837 5445 7650 9282
0636 1933 3860 5447 7791 9356
0802 2023 3862 5453 7950 9472
0898 2047 3896 5528 8094 9557
0993 2155 3957 5598 8117 9623
1052 2224 4122 6099 8184 9768
1160 2763 4202 6185 8383 9783
1180 2816 4360 6369 8467 9883
1187 2889 4381 6395 8676 9961
1295 3155 4397 6400 8756
1430 3212 4436 6611 8758

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 592485
2nd Prize Rs.7000/- 77601
3rd Prize Rs.3500/-
00286 10860 14083 29820 31277
42365 47645 78879 92980 95522
4th Prize Rs.200/-
0011 0437 1582 2014 2650
3251 5264 6076 7487 9294
5th Prize Rs.100/-
0747 1940 2134 3168 3373
4350 4504 5271 5452 8217
6th Prize Rs.50/-
0030 1447 3031 4446 6462 8379
0152 1470 3041 4785 6601 8423
0174 1670 3166 4851 6608 8561
0212 1888 3349 4863 6730 8591
0247 1986 3564 5057 6827 8602
0488 2073 3566 5060 6900 8777
0648 2167 3645 5358 7057 8873
0850 2220 3666 5396 7167 8882
0885 2277 3855 5398 7334 8977
1026 2278 3901 5503 7581 9031
1117 2352 3961 5751 7618 9145
1241 2528 4047 5855 7660 9299
1292 2567 4155 5907 7889 9423
1320 2600 4182 5978 8003 9647
1350 2611 4231 6024 8029 9911
1380 2670 4287 6143 8183
1413 2883 4376 6438 8300

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 476136
2nd Prize Rs.7000/- 23252
3rd Prize Rs.3500/-
10407 28102 37915 47179 57115
64455 74486 82722 85649 89646
4th Prize Rs.200/-
0121 1235 2004 3706 4494
5061 7318 7592 8025 8693
5th Prize Rs.100/-
0323 4815 4911 6078 7029
7681 8240 8359 8963 9633
6th Prize Rs.50/-
0036 1534 2990 5827 7165 8910
0251 1692 2999 5894 7264 9080
0256 1751 3025 5895 7391 9094
0543 1841 3156 5941 7427 9225
0593 2188 3225 5950 7466 9271
0638 2247 3640 5971 7557 9386
0654 2273 3942 5981 7832 9432
0709 2324 4029 6113 7881 9559
0813 2334 4213 6128 7896 9573
0992 2347 4389 6138 7920 9593
1002 2463 4539 6356 8196 9782
1060 2478 4722 6562 8249 9786
1127 2521 4789 6563 8411 9850
1133 2799 5267 6886 8551 9857
1300 2819 5360 6946 8577 9913
1360 2919 5466 7056 8687
1447 2952 5790 7090 8713

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 854120
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
02051 03650 13138 31039 59953
72566 73500 77671 78836 88625
4th Prize Rs.200/-
0836 1412 2333 2431 2797
4111 4327 6660 7176 9287
5th Prize Rs.100/-
0930 1128 1307 1726 3713
6039 6179 8445 8463 9454
6th Prize Rs.50/-
0040 1778 3360 4659 6565 8958
0112 2059 3361 4851 6581 8962
0145 2100 3586 4937 6895 8990
0221 2212 3590 4960 6916 9123
0223 2218 3591 4966 7093 9172
0338 2433 3827 4990 7188 9246
0451 2437 3834 5035 7448 9277
0485 2440 3965 5260 7536 9303
0492 2502 4026 5465 7828 9322
0604 2540 4079 5504 7999 9370
0852 2623 4150 5510 8012 9430
1150 2692 4167 5530 8174 9491
1162 2967 4184 5917 8196 9720
1205 3013 4397 6046 8561 9961
1309 3041 4443 6357 8617 9962
1314 3068 4527 6466 8886
1437 3311 4593 6549 8911

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 528328
2nd Prize Rs.7000/- 51530
3rd Prize Rs.3500/-
04957 36516 38915 39942 47887
60529 65913 80065 84045 84745
4th Prize Rs.200/-
1301 1859 4995 5464 6158
8132 8404 8433 8872 8917
5th Prize Rs.100/-
1185 1702 3032 4326 5092
5095 5528 5896 6316 7568
6th Prize Rs.50/-
0050 1543 3011 5456 6917 8411
0140 1575 3584 5530 6933 8544
0339 1875 3749 5666 6936 8561
0378 1890 3967 5741 7012 8653
0478 1922 4190 5761 7066 8698
0512 1940 4328 5792 7135 8765
0578 2001 4406 5827 7286 8858
0579 2096 4490 5882 7422 8923
0676 2218 4524 6383 7534 9353
0715 2251 4660 6402 7562 9370
1035 2289 5057 6462 7924 9498
1064 2349 5078 6595 7974 9508
1193 2540 5182 6634 8054 9583
1251 2565 5206 6758 8215 9699
1270 2609 5262 6857 8251 9736
1359 2812 5372 6868 8252
1534 2939 5413 6909 8308

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 761345
2nd Prize Rs.7000/- 83567
3rd Prize Rs.3500/-
26193 37289 37842 48427 59317
59726 72139 72946 83916 94454
4th Prize Rs.200/-
0284 1098 2027 3448 3496
7366 8090 8274 8457 9115
5th Prize Rs.100/-
0195 0454 1459 1773 3556
6834 7794 7799 8579 9513
6th Prize Rs.50/-
0010 1591 3378 5338 6907 8353
0037 1593 3479 5340 7261 8632
0102 1609 3491 5424 7325 8879
0191 1646 3760 5542 7350 9188
0359 1778 3936 5587 7419 9227
0502 1819 4140 5789 7458 9259
0602 1830 4163 5822 7468 9457
0671 1888 4265 5979 7505 9500
0702 2092 4301 6155 7507 9503
0704 2113 4338 6229 7567 9555
0955 2509 4530 6235 7803 9596
1065 2548 4599 6256 7814 9633
1077 2558 4746 6347 7921 9695
1155 2730 4853 6350 7964 9739
1305 2989 5003 6418 7992 9759
1409 3004 5134 6465 8230
1570 3316 5329 6628 8269

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 982760
2nd Prize Rs.7000/- 69403
3rd Prize Rs.3500/-
14552 25304 36251 47725 58243
58833 69858 71909 82571 93416
4th Prize Rs.200/-
1985 2330 3264 5498 7160
7206 7340 7705 9839 9914
5th Prize Rs.100/-
0629 1240 3474 4057 6018
7635 8020 9305 9758 9908
6th Prize Rs.50/-
0097 1915 3997 5217 6956 8328
0178 2122 4043 5235 7074 8602
0270 2282 4083 5394 7120 8612
0322 2364 4174 5413 7164 8762
0345 2481 4190 5531 7172 8829
0388 2570 4344 5553 7265 8850
0441 2616 4372 5651 7287 8951
0565 2707 4593 5849 7294 9269
1127 2713 4616 5987 7334 9412
1360 2832 4705 6268 7365 9450
1364 3022 4737 6308 7426 9455
1464 3025 4808 6388 7740 9617
1530 3406 4875 6531 7796 9691
1538 3407 4880 6822 7803 9888
1714 3714 4894 6894 7889 9892
1781 3728 4930 6895 7992
1847 3924 5042 6952 8262


# పూర్తి సాయం

>> లని వచ్చిన ప్రతి క్లెయిమ్‌నూ సరైన విధంగా అసెస్ చేసి ఆ మేరకు పూర్తిస్థాయిలో సెటిల్‌మెంట్ చేయాలి. మొత్తం మీద వరదిగ్రామాల్లో ఈ ప్రక్రియ పూర్తిచేసేందుకు కృషిచేయాలి. ప్రజలకు భరోసా కల్పించేలా సంస్థ విశ్వసనీయతను పెంచేలా బాధిత ప్రజలకు సేవలందించాలి. మానవతా కోణంలోనూ సాయపడాలన్న దృక్పథంతో పనిచేయాలి. సంక్షోభంలో ఉన్న ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు తమవంతు సహకారం అందించాలి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు. చివరి మైలు వరకూ న్యాయం అందాలి సర్వేను వేగవంతం చేయాలి. అవసరమైతే ఫీల్డ్ సర్వేయర్లను పెంచుకోండి ఎట్టిపరిస్థితుల్లోనూ పోర్టల్‌లో సెటిల్‌మెంట్స్ జరక్కూడదు. ఒకవేళ క్లెయిమ్‌లు పరిష్కారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రభుత్వం పరంగా తగిన చర్యలకు ముందుకెళతాం. ప్రో యాక్టివ్‌గా బ్యాంకులు వరద ప్రభావిత ప్రజలకు సేవలందించాలి. రుణాల రీషెడ్యూలింగ్, రీస్ట్రక్చర్ వెసులుబాట్లను కల్పిస్తుంతో అమలుచేయాలి. కొల్లేటరల్ సెక్యూరిటీ వంటి నిబంధనలు లేకుండా చూడాలి. వడ్డీ విషయంలో అదనపు భారం అనేది లేకుండా చూడాలి. కొత్తగా నీడ్ బేస్ట్ లోన్స్‌ను బాధితులను అందించాలి. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో కంపెనీలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. 100శాతం లేబర్ చార్జీల్లో 50 శాతం వరకు స్పేర్ పార్ట్‌లో రాయితీ కల్పిస్తూ సేవలందించాలి. ఇప్పుడు మీరు స్పందించే తీరే కస్టమర్లలో విశ్వసనీయతను పెంపొందిస్తుంది. మార్కెట్లోబ్రాండ్ నిలబడుతుంది. అవసరం మేరకు టెక్నీషియన్లను పెంచుకోండి హైదరాబాద్, చెన్నై నుంచి కూడా వనరులను సమీకరించుకోండి. కష్టకాలంలో అన్ని మార్గాలద్వారా బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరమెందని గుర్తుంచుకోండి. ఆయిదు రోజుల్లోగా వచ్చిన ఫిర్యాదులన్నీ పరిష్కరించేలా కంపెనీలు రోజుల్లోగా వచ్చినఫిర్యాదులన్నింటినీ పరిష్కరించేలా కంపెనీల సేవా కేంద్రాలు కృషిచేయాలి. రాష్ట్రంలో రోడ్లపై ఎక్కడా గుంతలు కనిపించకూడదు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే పాత చంద్రబాబును చూడాల్సి వస్తుంది. సస్పెండ్ చేయడానికి వెనకాడను. రెండు నెలల్లో యుద్ధప్రాతిపదికన గుంతలన్నీ పూడ్చాలి. లేకపోతే చర్యలు తప్పవు అని సిఎం చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. గుంతలమయమైన 7087 కి.మీ.రోడ్లు పునరుద్ధరించేందుకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయాలని ఆదేశించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖజానాను ఖాళీచేసి వెళ్లిపోయింది. పనులు చేసేందుకు అవకాశం లేకుండా చేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోకపోవడంతో అవి అధ్వాన్నంగా మారాయని, దీనికితోడు ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో అవి మరింత దారుణంగా తయారయ్యాయన్నారు. వరదలతో దెబ్బతిన్న రోడ్లను డ్రోన్లతో సర్వే చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో 3931 రాష్ట్ర రహదారులను అభివృద్ధి చేసేందుకు వీలుగా సాధ్యాసాధ్యాల నివేదిక సిద్ధ చేయాలని సూచించారు. ఇందుకు సలహా సంస్థను నియమించుకోవాలని ఆదేశించారు. రూ.350 కోట్లు విడుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులను సిఎం ఆదేశించారు. రాష్ట్రంలోని 45 వేల కి.మీ. రహదారుల పరిస్థితి తెలుసుకునేందుకు లైడార్ సర్వే చేయాలన్నారు. గతంలో 2016లో ఈ సర్వే చేసినట్లు సిఎం వెల్లడించారు.

## ఎన్టీఆర్ జిల్లాను వరద ప్రభావిత జిల్లాగా ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాయుగుండం ప్రభావంతో కురిసిన అత్యంత భారీవర్షాలతో అతలాకుతలమైన ఎన్టీఆర్ జిల్లాను వరద ప్రభావిత జిల్లాగా ప్రభుత్వం ప్రకటించింది. చాలాచోట్ల 30 సెం.మీ.కు పైగా వర్షపాతం 48 గంటల్లో నమోదైంది. అత్యంత భారీవర్షాల కారణంగా కృష్ణా నది మున్నేరు, బుడమేరుకు పెద్దఎత్తున వరద ముంచెత్తడంతో ఎన్టీఆర్ జిల్లాలోని అధికశాతం ప్రాంతాలు తీవ్రంగా ద్వంసమయ్యాయి. సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. వరదల కారణంగా పలువురు మరణించారు. పశువులు చనిపోయాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి. వ్యవసాయ ,ఉద్యాన పంటలు నీటమునిగాయి. ప్రభుత్వ ప్రైవేట ఆస్తులతోపాటు పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఎన్టీఆర్ జిల్లాలో లక్షల మంది ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం పడింది అని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా శుక్రవారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఒడిశా టు కర్ణాటక గంజాయి రవాణా గుట్టు రట్టు

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం నుంచి కర్ణాటకు తరలి వెళ్తున్న గంజాయి గుట్టు రట్టుచేశారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సీఐ ఎం.చిన్నంనాయుడు విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం చిమోగో జిల్లా మారవగత్తినకు చెందిన ఎన్.రాజేష్ గౌడ్ అదే కర్ణాటక హరేజ్ గ్రామానికి చెందిన జి.మధు అలియాస్ మనులు శనివారం స్టేషన్ రోడ్డులో ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ఉండగా వీరి వద్ద నుంచి 11.07 కిలోల గంజాయిని, రెండు సెల్‌ఫోన్‌లను సీజ్ చేసినట్లు చెప్పారు. బ్లాస్టింగ్ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసై సునీల్‌అనే వ్యక్తితో పరిచయమై గంజాయిని రవాణా సాగిస్తున్నాడని, తనకు పరిచయమున్న మధుతో కలిసి గంజాయిని కొనుగోలుచేసి బెంగళూరునకు తరలి వెళ్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు.



శనివారం న్యూఢిల్లీలో 4వ అఖిల భారత రాజ్‌భాషా సమ్మేళనంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి నిత్యానంద్ రాయ్

# విచారణకు హాజరైన ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, రఘురామ్, దేవినేని అవినాష్, జోగి రమేష్‌లు

**మంగళగిరి,సెప్టెంబరు 14,ప్రభాతవార్త :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైసీపీ నేతలను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు శనివారం విచారించారు.వైసీపీ ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి,తలశిల రఘురామ్,దేవినేని అవినాష్, విజయవాడ న్యాయవాది బొగ్గు గవాస్కర్‌లు మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 9గంటల వరకు మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌లో పోలీసులు విచారించారు.ఏఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ,రూరల్ సిఐ శ్రీనివాసరావులు నేతలను విచారించారు. మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ సుదీర్ఘ సమయం పాటు రాత్రి 9గంటల వరకు కొనసాగింది. పోలీసుల విచారణలో 35ప్రశ్నలను అడిగి వైఎస్సార్సీ నేతల నుండి వివరాలు సేకరించారు.ఘటనలో సమయంలో మీరు వినియోగించిన సెల్‌ఫోన్స్,కాల్స్ ఎవరెవరితో మాట్లాడారు అనే అంశాలపై ప్రశ్నించారు.సీఎం చంద్రబాబు నాయుడు నివాసంపై దాడికేసులో వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ రాత్రి 8గంటలకు మంగళగిరి రూరల్ పోలీస్టేషన్‌కు విచారణ నిమిత్తం వచ్చారు.రాత్రి 9గంటలకు తిరిగి విచారణ ముగించుకొని వెళ్ళారు.

**పోలీసుల విచారణకు సహకరిస్తున్నారు : వైఎస్సార్సీ న్యాయవాది శర్మ**

సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు వైఎస్సార్సీ నేతలు పోలీసులకు పూర్తిస్థాయిలో విచారణకు సహకారం అందిస్తున్నారని వైఎస్సార్సీ న్యాయ వాది శర్మ శనివారం రాత్రి తెలిపారు.వైసీపీ నేతల విచారణ ముగింపు అనంతరం శర్మ మీడియాతో మాట్లాడారు.సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సెల్ ఫోన్‌లు ఇవ్వలేదని,పాస్‌పోర్టులను పోలీసులకు అందజేయడం జరిగిందన్నారు. పోలీసులు ఎప్పుడు విచారణకు పిలిస్తే అప్పుడు వచ్చేందుకు వారు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

**వైఎస్సార్సీ నేతలు విచారణకు సహకరించలేదు : డిఎస్పీ మురళీకృష్ణ**

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసుతోపాటు కరకట్ట వెంబడి గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంపై దాడి కేసులో వైసీపీ నేతలను విచారించామని డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేవినేని అవినాష్,జోగి రమేష్,లేళ్ళ అప్పిరెడ్డి గవాస్కర్ తలశిల రఘురామ్ లను విచారించామని గవాస్కర్,అవినాష్,రఘురాంలు తమ పాస్‌పోర్టులను అప్పగించారని తెలిపారు.దర్యాప్తుకు వైసీపీ నేతలు సహకరించలేదని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేదని డిఎస్పీ తెలిపారు.ఆ సమయంలో వారి ఇంటివద్ద ఉన్నామని తెలిపారని కానీ ఇంటి వద్ద లేరని పోలీసులు విచారణలో తేలిందని పేర్కొన్నారు. చాలా ప్రశ్నలకు తెలియదని సమాధానం చెప్పారనిపేర్కొన్నారు.వారిచ్చిన సమాధానాలను తిరిగి పరిశీలించి అవసరమైతే మళ్ళీ విచారణకు పిలిపిస్తామని డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.

## ప్రధాని జన్మదినంరోజున అజ్మేర్‌దర్గా భారీ అన్నదానం

**అజ్మేర్, సెప్టెంబరు 17:** భారతప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా ప్రసిద్ధ అజ్మేర్ షరీఫ్ దర్గా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోంది. నాలుగువేల కిలోల శాకాహారాన్ని పంపిణీచేయాలని నిర్ణయించింది. అందులో భాగంగా అన్నం, నెయ్యి, డ్రైఫ్రూట్స్ పదార్థాలను భక్తులు పేదలకు వడ్డించనున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా దేశంలోని పలు ప్రార్థనా మందిరాల్లోసేవా కార్యక్రమాలునిర్వహిస్తారు. మేం నాలుగువేల కిలోల శాకాహారం సిద్ధం చేస్తున్నాం. సేవా పఖ్వాడా ప్రచంరగత ఏడాది ప్రధానిమోడీ పుట్టినరోజు సందర్భంగాప్రారంభించారు. ఇక ఈ ఆహారాన్ని బిగ్‌షాహీ దేగ్ (ఒక పెద్దపాత్ర)లో సిద్ధంచేస్తారు. ఆహార పంపిణీ కోసం దర్గా 550 ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగిస్తోంది.

## కేథార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు క్షేమం

**విజయవాడ సెప్టెంబరు14,ప్రభాతవార్త ప్రతినిధి:** కేదార్‌నాథ్ యాత్రలో చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు సురక్షితంగా ఉన్నారు. వీరిలో కొంతమంది యాత్రికులు గుప్త కాశీకి చేరుకున్నారు. మరో ముగ్గురు యాత్రికులు కూడ మరి కాసేపట్లో గుప్తకాశీకి చేరుకోనున్నారు. ఆపదలో ఉన్నామని, కిందకు చేరుకోలేక పోతున్నట్లు శుక్రవారం పలువురు యాత్రికులు విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడుని సంప్రదించారు. ఈ విషయాన్ని వెంటనే మంత్రి లోకేష్,సిఎం కార్యాలయం దృష్టికి ఎంపి తీసుకెళ్లారు. ఉత్తరాఖాండ్,కేంద్ర ప్రభుత్వ అధికారులతో మంత్రి లోకేష్,సిఎం కార్యాలయ అధికారులు మాట్లాడారు. దీంతో శనివారం వారిని సురక్షిత ప్రాంతానికి చేర్చారు. యాత్రికులు ఎంపీకి,లోకేష్‌కు,సిఎం కార్యాలయానికి ధన్యవాదాలు తెలిపారు.

**పైడితల్లి అమ్మవారి జాతరకు సిఎం చంద్రబాబున ఆహ్వానించి ఎంపీ కలిశెట్టి**

విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతరకు హాజరుకావాలని సిఎం చంద్రబాబును ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఢిల్లీలో కలిసి ఆహ్వానం అందచేశారు. పైడితల్లి అమ్మవారిని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్న రోజునే చంద్రబాబుకు బెయిలు లభించిందని పేర్కొన్నారు. విజయవాడలోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు అంకితభావంతో చేపట్టిన సేవలకు ప్రజల్లో మంచి గుర్తింపు లభించిందన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని విపత్తులను ఎలా ఎదుర్కోవాలో రుజువు చేశారని కలిశెట్టి అప్పలనాయుడు కొనియాడారు.

## తొలగింపు ప్రక్రియ

>> దానికి ఒకటి లంకెపడి ఉండటంతో బయటకు తీయడం కష్టతరంగా మారింది. శుక్రవారం సాయంత్రం బోట్లను కలిపిఉన్న చిక్కుముడిని అబ్బులు బృందం విడదీసింది. బ్యారేజీ నుంచి 200 మీటర్ల దూరం వరకు బోట్లను పొక్లెయినర్‌తో లాగేందుకు చర్యలు చేపట్టారు. బోట్లకు గొలుసులు కట్టి బ్యారేజి నుంచి లాగాలని ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# తయారీ దిశగా ప్రణాళికలు!

>> వరకు లడ్డూలు రోజువారీగా భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. మరో లక్షలడ్డూలను బయటి ప్రాంతాల్లో భక్తులకు విక్రయాలకు పంపుతున్నారు. వారాంతం, ప్రత్యేక పర్వదినాలు, సెలవురోజుల్లో లడ్డూలు మరిన్ని భక్తులకు అవసరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో త్వరలో రోజుకు 5లక్షల లడ్డూలు నాణ్యతగా తయారుచేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతుండటంతో అందుకు తగ్గట్లు అవసరమైన లడ్డూప్రసాదాల తయారు చేయాలని అధికారులు ఆలోచన. లడ్డూతయారీలో కీలకమైన బూందీ తయారుపోటులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంది. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. అయితే ఆ మేరకు ఉత్పత్తి జరగడంలేదు. తిరుమలకొండపై భక్తుల రద్దీ లక్షమందికి చేరుతోంది. సాధారణరోజుల్లో సరాసరి 80వేలమంది నుండి 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. 85వేల వరకు ఉచిత లడ్డూప్రసాదం అందజేస్తున్నా మిగిలిన లడ్డూల్లో ఒక్కో భక్తుడు కనీసం 10లడ్డూలు అవసరమై కొనుగోలుచేసినా 3లక్షల వరకు అవసరమవుతోంది. రద్దీ మరీ విపరీతంగా పెరిగిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తుంటారు. టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ప్రోటోకాల్ శాఖలు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగుతున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధాన్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ఏడాదిలో 15కోట్ల లడ్డూలు విక్రయాలు జరుగుతుండటం విశేషం. ప్రతినెలా కూడా 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్నునుదర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.

**డిమాండ్ మేరకే 5లక్షలు లడ్డూలు !:**

తిరుమలేశుని దర్శనార్థమ్ వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు ఉత్పత్తిలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు అవసరమని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తోబాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేలవరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యం పెంచాలనే దిశగా ఆలోచన చేస్తున్నారు.

తిరుమలేశుని లడ్డూప్రసాదానికి ఉన్న ప్రత్యేకత, పవిత్రతతో 2014లో పేటెంట్ హక్కులు కూడా టిటిడి పొందింది. దీంతో శ్రీవారి లడ్డూలను ఇంకెక్కడా బయట తయారు చేయడానికి వీల్లేదు. లడ్డూప్రసాదం తయారీలో నాణ్యత ఉన్న ఆవునెయ్యి, మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీపంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి సా.6.12
శ్రవణం సా.6.48
వర్జ్యం : రా.10.26-11.53
దు.సా.4.37-5.26
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆస్తి వివాదాలు ఎదురై చికాకులుపెడతాయి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**మిథునం:** పూర్వపు మిత్రుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకొంటారు. వస్తుసేకరణ.

**కర్కాటకం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని ఎంతటిపనినైనా సాధిస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తిచూపుతారు.

**కన్య :** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం:** కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ప్రయాణాలు.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుండును. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు పదోన్నతి అవకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు : నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఐదేళ్ళ పాలనే ఏపీకి అతి పెద్ద విపత్తు అని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా క్రింద గత ప్రభుత్వం రూపాయి కూడ చెల్లించలేదన్నారు. 2020 ఖరీఫ్‌నుండి రైతులకు పంట భీమా కూడ ఇవ్వలేదని చెప్పారు. వరద భాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని తెలిపారు. అర్థం లేని విమర్శలతో వైకాపా కాలక్షేపం చేస్తోందని మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న వరద భాధితులను ఆదుకోవాలన్న ఆలోచనే జగన్‌కు లేదన్నారు. ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు లేవని చెప్పారు. ఎక్కడ కష్టమొచ్చినా జనసేన సైనికులు ముందుంటున్నారని ఆయనతెలిపారు. సహాయ కార్యక్రమాల్లో మీరూ భాగస్వాములు కావచ్చు.నాయకుడు ఎలా ఉండాలో పవన్‌ను చూసి నేర్చుకోండి. ప్రతి పంచాయితీకి రూ.లక్ష చొప్పున విరాళమిచ్చారు. తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున సాయం చేశారు. ఈ వయసులో సిఎం చంద్రబాబు రాత్రింబడళ్ళు కష్టపడుతున్నారు. బుడమేరు గండ్లు పూడ్చి వాటర్ సీపేజ్ లేకుండా పనులు జరుగుతున్నాయి. అక్రమంగా బియ్యం తరలిస్తున్న వారిపై చ్యలు తీసుకున్నాం అని నాదెండ్ల మనోహర్ చెప్పారు.ఈ సమావేశంలో శాసనమండలి సభ్యుడు పిడుగు హరిప్రసాద్, జనసేన పార్టీ నిర్వహణ కమిటీ కన్వీనరు కల్యాణం శివ శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం కారణంగానే ఆరోగ్యశ్రీకి రూ.2500 కోట్ల బకాయిలు!

## మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై వైఎస్ జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆరోపించారు.ఐదేళ్లు జగన్ అధికారంలో ఉన్నారు. 8840 కోట్లు వైద్య కళాశాల నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉండగా 2120 కోట్లు మాత్రమే ఖర్చు చేసారని ఆరోపించారు. దాంట్లో కూడా 700 కోట్లు బకాయిలు పద్దారని అన్నారు. మేం అధికారంలోకి వచ్చి మూడు నెలలు మాత్రమే మీరు ఐదేళ్లు పులివెందులలో ఆసుపత్రి కట్టారు, కళాశాలలు కట్టలేదని విమర్శించారు. పులివెందులలో సీట్లు అడ్డుకున్నారని ఆరోపణలు చేస్తున్నారని కళాశాల నిర్మాణం కాకుండా, వసతులు లేకుండా విద్యా ప్రమాణాలను ఎలా ప్రారంభించాలని ప్రశ్నించారు. రాజమంత్రిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి వైద్య కళాశాల నిర్మాణంలో ఉందని, ఎన్ఎంసీకి నివేదికలు ఇచ్చారని తెలిపారు. వైద్య విద్య అందించాలంటే ప్రమాణాలుంటాయిని, వాటిని పాటించకుండా చేస్తే ప్రజల ప్రాణాలతో ఆడుకున్నట్టేనని వ్యాఖ్యానించారు సత్యకుమార్ యాదవ్ వైద్య విద్యకోసం ఎదురు చూస్తున్న విద్యార్తులు దీనిపై అవగాహన చేసుకోండని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 12 కళాశాలలో రాబోయే ఏడాదికి విద్యా సంవత్సరం ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇక మద్యంపై 10 లక్షల కోట్లు గత ప్రభుత్వం అప్పుపెట్టివెళ్లిందని గుర్తు చేశారు. ఏపీ బేవరేజ్ కార్పొరేషన్ మీద ముందుగానే అప్పు చేసిన ఘనత జగన్ దేనని ఆరోపించారు. 13 సార్లు గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ మీద ముందుగానే అప్పు చేసిన ఘనత జగన్ దేనని యాజమాన్యాలు చెప్పినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 2500 కోట్లు బకాయిలు పెట్టింది వెళ్లిందని 652 కోట్లు మేం బకాయిలు చెల్లించామని వివరించారు. అధికారంలోకి వచ్చిన 3 నెలలోనే వేలాది కోట్లుబకాయిలు చెల్లించడం భారమే, కానీ, గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తామని అన్నారు. సదరన్ సర్టిఫికేట్ల అంశంలో సర్వే జరుగుతుందని తప్పుడు సర్టిఫికేట్లు పెట్టినవారి పెన్షన్లు తొలగిస్తామని ఎవరైన ఫేక్ సర్టిఫికెట్స్ ఇచ్చారని తేలితే వైద్యులపైన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్.హెచ్చరించారు.




రైల్వే విద్యుత్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం ఇమేజ్

## రైల్వే ఇటిటిసి సీనియర్.. ఇన్‌స్ట్రక్టర్ల పరీక్ష ఫలితాలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ ట్రాక్షన్ శిక్షణ కేంద్రం (ఇటిటిసి)లో ఖాళీగా ఉన్న స ఈనియర్ ఇన్స్ట్రాక్టర్ల పోస్టులు భర్తీకి నిర్వహించిన పరీక్ష ఫలితాలకు సంబంధిత ఉన్నతాధికారులు విడుదల చేశారు. విజయవాడ నగరంలోని జోనల్ రైల్వే విద్యుత్ విభాగానికి చెందిన రైల్వే ఇటిటిసి కేంద్రంలో ఖాళీగా ఉన్న సీనియర్ ఇన్స్ట్రాక్టర్ల పోస్టులను భర్తీ చేసేందుకు జులై 02న రాత పరీక్షను నిర్వహించి, రాత పరీక్షలో 60 శాతం పై చిలుకు మార్కులు సాధించిన తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని ఉత్తీర్ణులు పరిగణలోకి తీసుకొని ఫలితాలను విడుదల చేశారు. విజయవాడ డివిజన్‌కు చెందిన వారు ఏడుగురు,సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన వారు ఐదుగురు, గుంతకల్లు డివిజన్ నుంచి మరో ముగ్గురు అభ్యర్థులు క లిపి మొత్తం 15 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు.
ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు : తోకల దుర్గారావు, కె.రాంబాబు, ఎ.ప్రభోద్‌కుమార్, కె.శ్రీనివాస్, వై.శంకర్‌రావు, జి.శ్రీనివాసరావు, జి.నాగరమేష్, ఎం.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసులు, జి.ఆనందు, సిహెచ్.శ్రీనివాసరావు, పి.ఆనందరావు, ఎజి.శ్రీపతి, టిఎస్ఎస్వి. జుపసాద్‌రావు, దాసం సతీష్‌లు ఉత్తీర్ణులు అయ్యారు. వీరికి సంబంధించిన మూడేళ్ల వార్షిక పనితీరు అంచనా నివేదిక (అపార్స్) వివరాలను ఆయా డివిజన్‌ల సంబంధిత ఉన్నతాధికారులు నిర్ణీత కాల వ్యవధిలోగా జోనల్ ప్రధాన కేంద్రానికి పంపాలని, ఉత్తీర్ణత సాధించిన వారికి త్వరలో తరగతి గదుల బోధనా విధానాన్ని పరీక్షించేందుకు డెమో పరీక్షను నిర్వహించి ఉత్తమ ప్రతిభ సామర్థ్యాలు కనబరిచిన అభ్యర్థులను సీనియర్ ఇన్స్ట్రాక్టర్లుగా ఎంపిక చేస్తామన్నారు.

# సిఎం సొంత జిల్లాలో సమర్ధనాయకత్వం కరవు!

## - పార్టీ ప్రక్షాళన చేస్తే తప్ప బలోపేతం కాదంటున్న తెలుగుతమ్ముళ్లు

**తిరుపతి,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిపాలన దక్షత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో పార్టీ పరిస్థితి పట్టించుకోవాలని తెలుగుతమ్ముళ్ళు కోరుతున్నారు. తిరుపతి జిల్లాతో బాటు సిఎం ప్రాతినిథ్యం వహిస్తున్న చిత్తూరుజిల్లాలో పార్టీకి సమర్ధనాయకత్వం అవసరమని చెబుతున్నారు. గత ఐదేళ్ళలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి అధికార వైసిపిని ఎదుర్కోలేక కొందరు తెలుగుతమ్ముళ్ళు, నేతలు కోవర్టులుగా మారారని ఏకంగా కార్యకర్తలు చంద్రబాబు, యువనేత లోకేశ్‌కు మొరపెట్టుకున్న విషయంవిదితమే. అలాంటి నేతల పేర్లను స్వయంగా బయటపెట్టి అధినేతలకు వివరించారు. అయినా అప్పటి పరిస్థితుల్లో రెండు జిల్లాల్లోని పార్టీలో కోవర్టులుగా మారిన, పనితీరు మారని నేతలపై అధిష్టానం వేటు వేయలేకపోయారనేది ఇప్పుడు కొందరు టిడిపి నేతలు, కార్యకర్తల్లో అసహనం,అగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అందరి సహకారంతో....కార్యకర్తల ధైర్యంతో ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో 14 అసెంబ్లీస్థానాలకు గాను తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మినహాయించి 13 మంది ఎమ్మెల్యేలు టిడిపి వారే. ఇప్పుడు పార్టీ కేడర్‌ను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు బహిరంగంగానే వినిపిస్తున్న వ్యాఖ్యలు. తిరుపతిలో పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, అసెంబ్లీ ఇన్‌ఛార్జి సుగుణమ్మ తమ వర్గాన్ని తప్ప పార్టీని ,కార్యకర్తలను పట్టించుకోవడంలో విఫలం చెందారని పార్టీ అధిష్టానంకు ఫిర్యాదులు అందాయి. అంతేగాక తిరుపతి ఎమ్మెల్యే జనసేన పార్టీ ఆరణి శ్రీనివాసులు టిడిపి నేతలను, కేడర్‌ను పక్కన పెట్టి, తన వారిని అందలం ఎక్కిస్తున్నారనే విధంగా వ్యవహరిస్తున్నారనేది కార్యకర్తల వాదన. చంద్రబాబునాయుడు శరిష్మాతో పూర్తిగా అధికారంలోకి వచ్చిన టిడిపి ఇప్పుడు చిత్తూరు జిల్లాలో పార్టీని ప్రక్షాళన చేస్తే తప్ప పనిచేయని వారిని, కోవర్టులను పక్కన పెట్టలేరని కార్యకర్తలు బహిరంగంగా చెబుతున్నారు. దీనిపర్యవసానమే చిత్తూరు ఎంపిగా టిడిపి దగ్గుమళ్ళ ప్రసాదరావు గెలవగా, తిరుపతి రాజంపేట పార్లమెంట్ స్థానాల్లో వైసిపి ఎంపిలు గెలిచారనేది ఇందుకు నిదర్శనమంటున్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచినా ఎంపి అభ్యర్ధిని కోల్పోవాల్సి వచ్చిందని తెలుగుతమ్ముళ్ళ వ్యాఖ్యలు. ఇక రాజంపేట ఎంపి అభ్యర్థిని పార్టీలో నేతలు సమన్వయంతో లేకపోవడంతోనే ఓడిపోయారనేది అంచనా. జడ్పీ ఛైర్మన్, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు అన్నీ వైసిపి చేతిలో ఉన్నాయి. పైగా పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డిలను ఎదుర్కోవడానికి ఇప్పుడున్న పార్లమంట్ అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలు వైసిపినేతలను ఎదుర్కోవడం కష్టమని ప్రజలు ,టిడిపి కార్యకర్తలు ఘంటాపథంగా చెబుతున్నారు. పెద్దిరెడ్డి ప్రభావంతోనే తిరుపతి ,రాజంపేట ఎంపిలు గెలిచారనేది ఎన్‌డిఎ కూటమికి తెలిసిన విషయం. ఆయన వ్యవహారంపై రెండు జిల్లాల్లో టిడిపి నేతలు ఎవరూ కూడా విమర్శించే స్థాయిలో లేరనేది కార్యకర్తల్లో ఆవేదన. చిత్తూరు పార్లమెంట్ ఇన్‌ఛార్జి సిఆర్ రాజన్ వైసిపిని ఎదుర్కోనే స్థితిలో లేరంటున్నారు. తిరుపతి పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్ పై పలు ఆరోపణలు అదిష్టానం వద్దకెళ్ళాయి. పార్టీ నాయకత్వంలో లోపం కొట్టోచ్చినట్లు కనిపించినా జగన్‌పై వ్యతిరేకత మెజార్టీతో టిడిపి గెలిచిందని జనం విశ్వాసం. ఇప్పుడు బాబు సొంత జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయాలంటే కొత్త నాయకత్వం అవసరమని తమ్ముళ్ల అభిప్రాయం.

# తెలుగు సాహిత్య పరిమళం కవయిత్రి మొల్ల సాహిత్యం : మంత్రి కొల్లు రవీంద్ర

## తొలి తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహం విజయవాడలో ఆవిష్కరణ



కవయిత్రి మొల్ల విగ్రహ ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర ఇన్‌సెట్ మొల్ల విగ్రహవిష్కరణ

**విజయవాడ సెప్టెంబరు 14 ప్రభాతవార్త ప్రతినిధి:** తొలి తెలుగు కవయిత్రి మొల్ల. తెలుగుజాతి గర్వించే కవ యిత్రి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భ శాస్త్ర శాఖామాత్యులు కొల్లు రవీంద్రఅన్నారు.ఆమెను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలి. నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి. తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం . అచ్చ తెలుగు పదాలతో రామాయణం రచించిన మొదటి కవియిత్రి మొల్ల,. ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలి. కొల్లు రవీంద్ర రాష్ట్ర ఎక్సైజ్ గనులు, భూగర్భశాస్త్ర శాఖామాత్యేలు మహా కవయిత్రి ఆతుకూరి మొల్ల మాండలికంలో రచనలు చేసిన తొలి తెలుగు కవయిత్రి అన్నారు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అభినందనమయమని కొనియాడారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడియార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్‌కు కుమ్మరిశాలివాహన సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్యఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రేత్యక స్థానం ఉందన్నారు. రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవియిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులుచదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగు భాష గొప్పదని అటువంటి తెలుగును భావితరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలనేఇ మంత్రొ కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాద్యమవుతుందన్నారు ప్రపంచదేశాల్లో ఇప్పటికి మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణ ఒక్కటే అని అన్నారు. మహా కవియిత్రి మొల్ల అని తెలుగు రచయిత కావడంమన అదృష్టమన్నారు.ఎంఎల్సీలు దువ్వారపు రామారువు కె.ఎస్.లక్ష్మణరావు ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్ గద్దే రామ్మోహన్ యార్లగడ్డ వెంకట్రావ్ కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. మంత్రి అతిధులను ఘనంగా సత్కరించారు.

## మాజీ సిఎం జగన్ విదేశ పర్యటనపై అస్పష్టత

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ జగన్ విదేశీ పర్యటనపై అస్పష్టత నెలకుంది.ఆయన విదేశాలకు వెళ్ళేందు సీఐబీ కోర్టు అనుమతిని పొందారు.ఈ క్రమంలో ఆయన పాస్‌పోర్టు సమస్య పరిష్కారం అయింది.అయితే ఆయన విదేశీ పర్యటనపై ఎటువంటి ప్రకటన వెలువడలేదుఈ నేపథ్యం జగన్ మరోసారి బెంగుళూరు వెళ్ళారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన బెంగుళూరుకు వెళ్ళడం జగన్‌కు ఇది తొమ్మిదోసారి కావడం గమనార్హం.జగన్ లండన్ పర్యటపపై ఇంకా క్లారిటీ రాలేదు.నిజానికి జగన్ 3 నుండి 25 మధ్య లండన్ వెళ్తానంటూ అభ్యర్ధనకు హైదరాబాద్ సిబిఐ కోర్టు ఆనుమతి తెలిపింది.

# తిరుమల సమాచారం

## శుభలేఖ పంపితే శ్రీవారి ఆశీర్వచనం కానుక అందుకోవచ్చు

### - నెలరోజుల ముందే టిటిడికి పంపాలి



**తిరుమల,సెప్టెంబర్14 ప్రభాత వార్తప్రతినిధి:** నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతూ ప్రతిరోజూ కల్యాణోత్సవం జరిపించుకుంటున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీర్వచనం కోసం భక్తులు ఉవ్విళ్ళూరుతుంటారు. మరీ ముఖ్యంగా యువతీ యువకులు కాబోయే నూతన దంపతులు తమ పెళ్ళిరోజుకు నెలరోజుల ముందు శుభలేఖతో కూడిన చిరునామాను టిటిడికి పంపితే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీర్వదించిన వివాహకానుకను పూర్తి ఉచితంగా చేరవేస్తారు. ఇందుకోసం వివాహంనిశ్చయమైన నెలరోజులు ముందు మొదటి శుభలేఖను స్వామివారికి పోస్టులో పంపాల్సి ఉంటుంది. టిటిడికి అందిన వెంటనే ఆ చిరునామాకు వధూవరులు చేతికి కట్టడానికి కంకణాలు, అక్షతలు,వివాహ విశిష్టత తెలిపే పుస్తకం, కుంకుమప్రసాదం, పద్మావతిశ్రీనివాసుల ఆశీర్వచనం బహుమతి పంపుతారు. శుభలేఖలను భక్తులు ఇఒ, టిటిడి పరిపాలన భవనం, కెటిరోడ్డు, తిరుపతి -517501 చిరునామాకు పంపాల్సి ఉంటుంది.

## 17న అనంతపద్మనాభవ్రతం - శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 17వతేదీ మంగళవారం ఉదయం అనంత పద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో స్నపనతిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

## 18న తిరుమలలో గరుడసేవ



**తిరుమల,సెప్టెంబర్14 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలో శ్రీనివాసుడికి అత్యంత కమనీయమైన,ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ 18వతేదీ బుధవారం జరగనుంది. పౌర్ణమి సందర్భంగా ఆరోజు రాత్రి 7గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ జరుగుతుంది. ఈనెల 18వతేదీ పౌర్ణమిన గరుడసేవ నిర్వహిస్తున్నారు.

## భక్తులతో తిరుమల కిటకిట - వెంకన్న సర్వదర్శనానికి 16గంటలు



**తిరుమల,సెప్టెంబర్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు....వారాంతం కావడంతో గోవిందుని దర్శనం కోసం తిరుమలకు భక్తులు పోటెత్తారు. రెండవశనివారం, ఆదివారం, సోమవారం మిలాద్ ఉన్ నబీ కారణంగా సెలవు రావడంతో ఇష్టదైవం దర్శనం చేసుకోవడానికి లక్షమందికిపైగా భక్తులు దేశం నలుమూలల నుండి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయానికి తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు కంపార్టుమెంట్లు భక్తులతో నిండాయి. సర్వదర్శనం కోసం 16గంటలు సమయం పడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులు మహాలఘు దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ మూడురోజులు కొనసాగుతుందని భావిస్తున్నారు.

# శ్రీకాళహస్తి యాగశాలలో 'పవిత్రోత్సవాల' పూజలు



యాగశాలకు పట్టు వస్త్రాలను తీసుకెళుతున్న డిప్యూటీ ఇఒ కృష్ణారెడ్డి,డాక్టర్ స్వామినాధన్, సురేష్ గురుకుల్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం యాగశాలను ఏర్పాటు చేసారు. ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ సారథ్యంలో యాగశాలను ఏర్పాటు చేసారు. ఆలయంలో నిర్వహిస్తున్న సేవలు,అభిషేకాల్లో తెలిసి తెలియక జరిగే అపచారాల నివృత్తికి ప్రయాశ్చిత్తంగా పవిత్రోత్సవాలను నిర్వ హించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో యాగశాల ఏర్పాటు చేసారు. ఇక్కడ పూజలకు ఆలయంలోని ఈశాన్య మూల ఏర్పాటు చేయబడిన యాగశాలలో హోమాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో ఇక్కడ హోమాలతోపాటు కలశస్థాపన జరిపారు. ప్రతి రోజూ ఇక్కడ హోమాలు నిర్వహిస్తారు.చివరి రోజు ఇక్కడ పూర్ణాహుతి జరిపి ఆలయాధికారులు,ధర్మకర్తల మండలి సిబ్బందికి పవిత్రాలు అందిస్తారు. పూజా కార్యక్రమాల్ని ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ సూచనలతో పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షించారు. ఆలయ ఇఓ ఎస్వి యస్ఎన్ మూర్తి, ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు ఉన్నారు.అలంకార మండపం నుంచి పవిత్రాలను యాగశాల వద్దకు చేర్చారు.అక్కడ ప్రత్యేకంగా కలశాలను ఏర్పాటు చేసారు. పూజలు, హోమాలు నిర్వహించారు.

**పవిత్రాల ఊరేగింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల సందర్భంగా శనివారం ఆలయంలోని నాలుగు ప్రకారాల్లో పవిత్రాలను ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సారథ్యంలో ఊరేగింపు జరిపారు.ఆలయంలో సంప్రదాయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపధ్యంలో యాగశాల వద్ద శనివారం ఉదయం అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పూజలు నిర్వహించగా సుగంధ ద్రవ్యాలను తట్టల్లో నాలుగు ప్రకారాల్లో ఊరేగింపు జరిపారు. ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్(అచ్చితా గురుకుల్) ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్సెపెక్టర్లు సుదర్శనం నాయుడు, హరియాదవ్, నాగభూషణం యాదవ్ వెంటరాగా ఊరేగింపు జరిపి యాగశాలలో శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు.

## తిరుపతిలోని సినిమాథియేటర్‌లో ప్రియురాలు కోసం ఇద్దరు విద్యార్థులు ఘర్షణ

### -ఎంబియూ విద్యార్థులుగా గుర్తించిన పోలీసులు

**తిరుపతి,సెప్టెంబర్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి సమీపంలోని ఎంబియులో వైద్యకోర్సును అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు ప్రియురాలైన తోటి విద్యార్థిని కోసం ఘర్షణ పడ్డారు. తిరుపతినగరంలోని ఓ సినిమాథియేటర్‌లో శనివారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది. థియేటర్‌లోనే యువతి సమక్షంలో మరో స్నేహితుడిపై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరచడంతో సంచలనంగా మారింది. తిరుపతి ఈస్టు పోలీసుల వివరాల మేరకు.....ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన లోకేశ్ (18)చంద్రగిరి సమీపంలోని ఎంబియూలో పారామెడికల్ కోర్సు చదువుతున్నాడు. అదే తరగతిలో చదువుకుంటున్న తిరుపతిజిల్లా సూళ్ళూరుపేటకు చెందిన (18)యువతి, కార్తీక్(18)ఇద్దరూ కూడా అదే యూనివర్సిటీలో పారిమెడికల్ కోర్సు చదువుతున్నారు. కార్తీక్,యువతి కలసి శనివారం మధ్యాహ్నం తిరుపతిలోని సినిమాథియేటర్‌కు వచ్చారు. అదే థియేటర్‌కు లోకేష్ కూడా రావడంతో వారిద్దరూ వెనుక సీట్లో కూర్చున్నారు. సినిమా చూస్తుండగానే కార్తీక్ పథకం ప్రకారం తెచ్చుకున్న కత్తితో లోకేశ్‌పై దాడిచేసి పొట్టభాగంలో పొడిచాడు. దీంతో అక్కడ కొంత ఘర్షణ జరిగింది. కత్తితో పొడిచిన వెంటనే కార్తీక్, యువతి పరారయ్యారు. రక్తంతో ఉన్న విద్యార్థిని థియేటర్ సిబ్బంది వెంటనే రుయా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తిరుపతి ఈస్టు పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన లోకేశ్‌ను తరలించారు.

## 16న గుజరాత్ పర్యటనకు సిఎం చంద్రబాబు

**విజయవాడ.సెప్టెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఈ నెల 16నగుజరాత్ పర్యటనకు వెళ్ళనున్నారు.కేంద్ర నూతన,పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో గాంధీనగర్‌లో జరిగే 4వ గ్లోబల్ రెన్యువల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్,ఎక్స్‌పో (ఆర్‌ఈ-ఇన్వెస్ట్ 2024)లో ఆయన పాల్గొంటారు. మూడు రోజుల పాటు జరిగే సదస్సుకు 16న ప్రధాన మోడీ ప్రారంభించనున్నారు. ఉపరాష్ట్రపతి జగన్‌దీప్ ధన్‌ఖడ్ ప్రారంభోన్యాసం చేయనున్నారు.
ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్,గుజరాత్,మధ్యప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, కర్నాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు భాగస్వాములుగా ఉన్నాయి.

## భవిష్యత్తులో వరద ప్రవాహానికి అడ్డులేకుండా కల్వర్టులు నిర్మిస్తాం :మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో వరద నీరు దాదాపు తగ్గిపోయిందని ఏపి పూరపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. రేపటికల్లా మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. వరద నీటితో ఇళ్ళల్లో చాలా బురద పేరుకుపోయిందని, అన్ని వీధుల్లో ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నామన్నారు.విజయవాడ నగరం లోని కండ్రిక,బోస్‌నగర్,జరనలిస్టు కాలనీల్లో నారాయణ పర్యటించారు. వరద నీరు ఉన్న ప్రాంతాలతో పాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న చిన్న రోడ్లపై ఆయనే స్వయంగా బైక్ నడుపుకుంటూ వెళ్ళారు. వరద నీరు ఉన్నప్రాంతాల్లో వందలాది మంది పారిశుధ్య కార్మికులతో క్లీనింగ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. జర్నలిస్టు కాలనీలో వరద నీటిని భారీ మోటార్లతో యబటికి పంపింగ్ చేస్తున్న పనులును పరిశీలించారు. వరద నీరు ఉన్న ప్రాంతాల్ల ఎన్యుమరేషన్ కొన్ని చోట్ల జరగలేదని భాధితులు చెబుతున్నారన్న మంత్రి అలాంటి చోట్ల మరోసారి చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు.

# ఫీజుల భారం ఎప్పటికి తీరేను?

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంజనీరింగ్‌తోపాటు, ఇతర ప్రొఫెషనల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేదు. దీంతో డిగ్రీనుండి ఆపై స్థాయివరకు ఉన్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌ను చెల్లించలేదు. గత ఏడాదిలో ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సి) నిర్ణయం తీసుకుంది. దీంతో గత ఏడాదితోపాటు ఈ ఏడాది. వచ్చే ఏడాది కూడా గత ఏడాదిలో పెంచిన ఫీజులను వసూలు చేస్తారు. ఇక ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఫీజులను గత ఏడాది నిర్ణయించింది.డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.3650కోట్లు ఉంటుందని ప్రైవేటు



కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. వాటిలో రూ. 600 నుంచి రూ.650 కోట్ల వరకు కేవలం డిగ్రీ, పీజీ విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. ప్రస్తుతం డిగ్రీ పూర్తయిన వారు అటు పీజీలోకి అలాగే ఇతర ఉన్నత విద్యలోకి వెళ్లాలనుకునేవారికి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. ఈ నేపథ్యంలో తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అయినా చెల్లించండి లేదంటే విద్యార్థుల నుంచి ఫీజులను అయినా వసూలు చేసుకోనివ్వండని యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. రీయింబర్స్‌మెంట్ బకాయిలతో గత మూడేళ్ల నుంచి ఉన్నందున తాము విద్యార్థులు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్‌ను ఇస్తామని కాలేజీల యాజమాన్యాలు స్పష్టం చేశాయి.

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. పాఠశాలల నుంచి జూనియర్, డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు కూడా విద్యాసంవత్సరాన్ని ప్రారంభించాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యా సంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేస్తున్నాయి. ఇంజనీరింగ్ కాలేజీలు, పీజీ కాలేజీల్లో ఫీజురీయింబర్స్ ప్రభుత్వం నుంచి చెల్లించకపోవడంతో విద్యార్థులనే చెల్లించాలని లేకపోతే ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వబోమని స్పష్టం చేస్తున్నాయి. అయితే విద్యార్థులు అయినా ఫీజు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినా చేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. తమకు ఫీజుల రూపంలో డబ్బులు రాకపోతే వారికి ఇవ్వవలసిన ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను ఇవ్వబోమని యాజమాన్యాలు స్పష్టం చేశాయి. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజులు భరించలేనంతగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న 11వేల ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో 40వేల ప్రభుత్వ స్కూల్స్‌లోని విద్యార్థుల కంటే ఎక్కువ మంది చేరుతున్నారు. ప్రభుత్వ స్కూల్స్‌లో 28 లక్షల మంది చేరితే ప్రైవేటు స్కూల్స్‌లో 32 లక్షల మంది చేరుతున్నారు. దీంతో ప్రైవేటు స్కూల్స్ ఫీజులను తమకు ఇష్టానుసారంగా పెంచేస్తున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల వసూలుకి సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తర్వులు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు బాగా ఇబ్బందిపడేది పాఠశాల స్థాయి లోనే. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతారు. ఒకరికి ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలుంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు దేశంలో ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతమైంది. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర



ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే 2019లో తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితేకమిటీ ప్రతిపాదనలు ప్రైవేటుస్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు.స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే తక్కువగా అయితే యాజమాన్యాలు తమ ఇష్టంప్రకారం పెంచుకోవచ్చునేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాల పరిమితిని ప్రభుత్వం రెండు, మూడుసార్లు పొడిగిస్తూ వచ్చింది. రెండు మూడు సార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతి ఏడాది కనీసం 10 శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్‌ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఫీజులను ప్రైవేటు స్కూల్స్ తమఇష్టానుసారం వసూలు చేస్తున్నప్పటికీ వాటిలో కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకునప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీచేసి ఫీజునియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజునియంత్రణ కోసం చట్టంతీసుకు రావాలనే యోచనలో ఉన్నట్టుతెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం విద్యాశాఖపై ఇద్దరు మంత్రులతో సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.సబ్ కమిటీ కొద్దిరోజుల క్రితం విద్యాశాఖ అధకారులతో సమావేశమైంది. ఫీజుల నియంత్రణ కోసం తగిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పంపించాలని ప్రైవేటు యాజమాన్యాలకి అనుకూలంగా లేకుండా మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంతవసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీ లేవు. కానీ ట్యూషన్‌ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ.1940 ద్వితీయ సంవత్సరంవారికి రూ.1980 వసూలు చేయాలని. ప్రతిఏడాది ఈ ఫీజును 10శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును అమలు చేయలేదు. పెంపును అమలు చేయాలని తెలంగాణ ప్రైవేటుజూనియర్ కాలేజీల యాజమాన్యాలసంఘం ప్రభుత్వాన్ని గత 10 సం॥గా కోరుతూనేఉంది.అయితే ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 10,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అయితే కార్పొరేట్ కాలేజీలు ప్రతి ఏడాది రెసిడెన్షియల్ పేరుతో రూ.లక్ష నుంచి రూ.4లక్షల వరకు వసూలు చేస్తున్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల్లో అయితే ఫీజులను నిర్ణయించినప్పటికీ వాటికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం ఇస్తోంది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. ఇప్పటివరకు 2020, 2021 బకాయిలతోపాటు 2022 బకాయిలు అలాగే 2023 బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు కాలేజీల యాజమా న్యాలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత వాటిని విద్యార్థులే తీసుకోవచ్చని చెబుతున్నాయి. ●

# 'మణి' మంటలు..

మణిపూర్

మళ్లీ మంటలు చెలరేగు తున్నాయి. అయినా చల్లారిందెప్పుడు? నాలుగైదు నెలల క్రితం ఎన్నికల సమయంలో కొంత విరామం ఇచ్చినా, తరువాత నుంచి అదే కథ సీరియల్‌గా సాగుతోంది. మణిపూర్‌లో జాతుల ఘర్షణ హఠాత్తుగా మొదలయింది కాకపోయినా,పదహారు నెలలుగా మాత్రం రావణ కాష్టంలా రగులుతోంది. అటు మైతీలు, ఇటు కుకీలు ఇద్దరూ తమపట్టును విడవకుండా బరిలోకి దిగుతున్నారు.వాళ్లకు మద్దతునిచ్చేవిద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు యధాశక్తి ఆందోళనలు చేపడుతున్నాయి.ఆందోళనలు ఆయుధాలను, డ్రోన్‌లను ఉపయోగించే స్థాయికి చేరుతూండడంతో 'మణిపూర్ దృశ్యం' దేశంలోచాలా ఆసక్తికరంగా మారుతోంది. ఈ పరిస్థితిని స్థానిక ఉగ్రవాదులు తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడంతో కేంద్రం అదనపు బలగాలను పంపించి రాష్ట్రంలో అలజడులను ఆదుపుచేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే అది తాత్కాలికమే అవుతోంది. మైతీలు,కుకీల ఘర్షణలను అదుపుచేయడం ఒక ఎత్తయితే విద్యార్థుల ఆందోళనలను అదుపు చేయడం భద్రతా బలగాలకు పెద్దతలనొప్పిగా మారుతోంది. గతవారం రోజులుగా విద్యార్థుల ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో మరో రెండువేల మంది సిఆర్‌పి సిబ్బందిని కేంద్రం మణిపూర్‌కు పంపించింది. వారం రోజులుగా పన్నెండు మందిమరణించగా, కొన్ని వేలమంది గాయపడ్డారు. పలుచోట్ల డ్రోన్, రాకెట్ దాడులు జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి. పౌర ఆవాసప్రాంతాల్లో డ్రోన్లు రాకెట్ల శకలాలను స్వాధీనం చేసుకొన్నట్లు డిజిపి జయంత్ సింగ్ ప్రకటించడాన్ని బట్టి పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా ఉన్నదో అర్థమవుతుంది.గతవారం తాబల్ ప్రాం తంలో జరిగిన ఆందోళనల్లో నిరసనకారుల నుంచి దూసుకొచ్చిన తూటాలకు కొందరు పోలీసులు కూడా గాయపడినట్లు సమాచారం.దానితో లోయలోని ఐదు సమస్యాత్మక జిల్లాలో ఇంటర్నెట్‌ను నిలిపి వేయడంతోపాటు ఇంఫాల్, పరిసర ప్రాంతాల్లో కర్ఫ్యూ కూడా విధించారు.కొన్ని చోట్ల స్కూళ్లు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమైన డిజిపి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, మహిళలు గత

**ఎ.వి.వి ప్రసాద్**

మంగళవారం రాజ్‌భవన్ ముట్టడికి ప్రయత్నించడంతో సంక్షుభిత వాతావరణం మరింత వేడెక్కింది. రాష్ట్ర భద్రతా సలహాదారును తొలగించాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు.వారు మైతీల డిమాండ్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలియడంతో విద్యార్థుల ఆందోళనలు అధికమయ్యాయి.ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుండి తమకు స్పష్టమైన హామీ లభించేదాకా ఆందోళనలు ఆగబోవని కూడా వారు అంటున్నారు. గత 16 నెలలుగా జరుగుతున్న



బీరేన్ సింగ్

ఆందోళనల్లోదాదాపు 230 మంది మరణానికి కారణమైన మైతీలు,కుకీల విషయంలో కేంద్రంఒక స్పష్టమైన విధానం అనుసరించక పోవడంకూడా ఈ అంతర్యుద్ధానికి మరో కారణమనిపిస్తుంది.రాష్ట్ర జనాభాలో దాదాపు53 శాతం గాఉన్న మైతీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని చాలాకాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. అయితే దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న కుకీలు కేంద్రం తమకుఅన్యాయం చేస్తే ఎంతటి పోరాటానికైనా తాము వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు. మైతీలకు ఆర్థికబలం, రాజకీయబలం ఎక్కువకావడంతో తమకు అన్యాయం జరుగుతుందనే కుకీలు భావిస్తున్నారు. దానితో ఇరువర్గాలు హింసాత్మక ఘర్షణలకు పాల్పడడంతో పరిస్థితిపూర్తిగా అదుపు తప్పినట్లు కనిపిస్తోంది. కేంద్ర హోంశాఖ సారథ్యంలోని యూనిఫైడ్ కమాండ్ రాష్ట్రప్రభుత్వ ఆధీ నంలో ఉంచాలని విద్యార్థి సంఘాలు గవర్నర్‌ను కూడా కలిసి డిమాండ్ చేశాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ విద్యార్థి నేతలనుచర్చలకు కూడా ఆహ్వానించినా వారు శాంతియుతంగా సిఎంను కలవడంలో విఫలమయ్యారు. నిఘావ్యవస్థ వైఫల్యం కూడా ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. జాతుల మధ్య వైరం, జాతులు ప్రభుత్వం నడుమ అంతులేని అగాథం సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. సిఎం బీరేన్ సింగ్ కుకీలపై దాడులను ప్రోత్సహించినట్టు తెలిపే ఆడియోలు బహిర్గతం కావడంతో ఈఅంశం కూడా సంక్షోభాన్ని మరింతగా రగుల్చుతోంది. రెండువారాలక్రితం ఓ గ్రామంపై డ్రోన్లతో జరిగిన బాంబుదాడుల వెనుక సిఎం మద్దతుదారులున్నారని కూడా వినిపించింది. డ్రోన్‌దాడులు మిలిటెంట్ గ్రూపులు జరిపాయా,లేకప్రభుత్వ మద్దతుదారులదే ఆ పాపమని రుజువైతే చివరికి సిఎంకూడా రాజీనామా చేయవలసిరావచ్చు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువమంది కుకీలే అయినట్లుఇటీవల ఒకసర్వే తేల్చడంతో అదికూడా ప్రభుత్వంపై బురద చల్లుతోంది.గవర్నర్ లక్ష్మణ్‌ప్రసాద్ ఆచార్య గతవారం రెండుసార్లు ప్రత్యేకంగా సిఎంను పిలిపించుకొని తాజాపరిస్థితిపై చర్చలుజరిపారు. కేంద్రంలోను, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమేఉంది గనుకసమస్య తేలికగా పరిష్కారమవుతుందని చాలా మంది భావించారు గానీ అటువంటి సూచనలేవీ కనిపించకపోవడం, గవర్నరే ప్రత్యేకంగా పిలిపించి సిఎంతో మాట్లాడడంతో రాష్ట్రంలోనాయకత్వ మార్పునకు అవకాశం ఉన్నట్లు కూడా పరిశీలకులు భావిస్తున్నారు.కుకీతెగలకు చెందిన తడౌ కమ్యూనిటీతో త్వరలో చర్చలు జరుపుతామని బీరేన్ సింగ్ ప్రకటించినట్లు చెబుతున్నారు.వెంటనే చర్చలు జరపకుండా, ఇంకాఇలాంటి ప్రకటనలతోనే ప్రభుత్వం కాలయాపన చేస్తే లోయలో పరిస్థితి పూర్తిగా చేతులు దాటిపోతుంది. తామునివసించే కొండప్రాంతాన్ని 'కూకీలాండ్'గా గుర్తించి నోటిఫై చేయాలనే డిమాండ్ కూడా ఇటీవల అధికంగా వినిపిస్తోంది. అందుకే కేంద్రం, రాష్ట్రప్రభుత్వం, ఆందోళన జరుపుతున్నవర్గాలతో త్వరగా చర్చలు జరిపితే ఏదైనా పరిష్కారం లభిస్తుంది. తొలుత ఆపని చేయాలి. అదిలేకుండా బలగాలను పెంచుకుంటూ వెళ్లినంత మాత్రాన శాంతియుత పరిస్థితులు ఎలాఏర్పడతాయి! ప్రభుత్వ వర్గాలు ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచించాలి. ఆందోళనకారులు ఆయుధాలను వదలిచర్చల టేబుల్‌వద్దకు వస్తేనే రాష్ట్రంలో సూర్యోదయమవుతుంది. ●

# కమల వాగ్ధాటికి కంగుతిన్న ట్రంప్!

అమెరికా

ప్రపంచదేశాలన్నీ ఎంతో ఆసక్తిగా చూసిన అమెరికా అధ్యక్ష అభ్యర్థుల డిబేట్ నవంబరులో జరిగే పోలింగ్‌పై ప్రభావంచూపిస్తున్నది.అధ్యక్ష అభ్యర్థులుగా రిపబ్లికన్ల వైపునుంచి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమొక్రాట్లనుంచి ప్రస్తుత ఉపాధ్యక్షురాలుకమలా హ్యారిస్‌ల మధ్యనడిచిన ఉత్కంఠ భరితమైన చర్చ ప్రపంచదేశాలన్నీ ఎంతోఆసక్తిగా చూసాయి. అధ్యక్ష అభ్యర్థులు ఇరువురి మధ్య జరిగిన చర్చనుబట్టిచూస్తే పోటీ ముఖాముఖిగా ఉంటుందన్న అంచనాలు పెరిగాయి.చర్చాకార్యక్రమంలో బైడెన్‌ను తడబాటుకు గురిచేసిన ట్రంప్ ఈసారి జరిగిన చర్చలోతానే తడబాటుకు గురికావడంహ్యారిస్ పైచేయి సాధించడం వంటి సంఘటనలు వీక్షకులను కట్టిపడేశాయి. 90 నిమిషాలపాటు జరిగిన సుదీర్ఘ చర్చలోట్రంప్‌ను ప్రతి అంశంలోను కమలా హ్యారిస్ ఇరుకునపెట్టగలిగారు. అలాగే హ్యారిస్ బలహీనతలను బయటపెట్టినా వాటిని తనకు సానుకూలంగా మలుచుకోవడంలో ట్రంప్ విఫలం అయ్యారు. డిబేట్‌లో తానే నెగ్గానని ట్రంప్ సమర్థించుకున్నప్పటికి మీడియా నిజనిర్ధారణ పరంగా చూస్తే హ్యారిస్ పైచేయి సాధించారనే చెప్పాలి. చర్చకు సారథ్యం వహించిన మోడరేటర్లకు కూడా ట్రంప్ అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఒక నిమిషంలో ఆర్థికవ్యవస్థపైనా వెనువెంటనే ఇమిగ్రేషన్ విధానం, ఆ తర్వాత హెల్త్‌కేర్ ఇలా పలుఅంశాలను ఏక కాలంలో ప్రస్తావించే ప్రయత్నంచేసి తనకుతానుగా విఫలం అయ్యారనిపిస్తోంది. హైతీ వలసదారులపై చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలం అయ్యాయి. ట్రంప్‌ను మరోసారి ఎన్నుకుంటే ప్రపంచం మనల్ని చూసి నవ్వేపరిస్థితి వస్తుందని కమలా హ్యారిస్ తనదైనశైలిలో వ్యాఖ్యలుచేసి ట్రంప్‌ను మరింతగా రెచ్చగొట్టారు. ఫిలడెల్ఫియాలోని నేషనల్ కాన్‌స్టిట్యూషన్ సెంటర్‌వేదికగా జరిగిన ఈ చర్చాకార్యక్రమాన్ని ప్రపంచం మొత్తం ఎంతో ఉత్కంఠతో వీక్షించింది. గృహనిర్మాణ వ్యయం భరించి యువతకు మరింత చేయూతనిస్తామని, అవకాశాలను బట్టి ఆర్థికవ్యవస్థ పునర్‌నిర్మాణానికి కృషి జరుగుతుందని, తనలా కాకుండా ట్రంప్ మాత్రం ధనవంతులకు, కార్పొరేట్లకు పన్నులు తగ్గించాలన్న యోచనలో ఉన్నారంటూ ఆది నుంచే సుతిమెత్తని విమర్శలతో ట్రంప్‌ను

**గన్ని మోహన్**

ఇరుకున పెట్టగలిగారు. రిపబ్లికన్లు ప్రత్యేకించి ట్రంప్ అధికారంలోకి వస్తే అమెరికా ప్రజలు నిత్యావసరాలపై ట్రంప్ ట్యాక్స్ చెల్లించుకోవాల్సి ందేనంటూ ఎద్దేవా చేసారు. ట్రంప్ తన హయాంలో ఇతరదేశాలపై విధించిన సుంకాల వల్ల అమెరికాకు రాబడులుపెరిగాయని చైనాపై తాను విధించిన సుంకాలు ఇప్పటికీ వసూలవుతున్నాయంటూ చెప్పుకొచ్చారు. ట్రంప్ విధానాలను మరోసారి తిప్పి



కమలా హ్యారిస్


కొట్టిన హ్యారిస్ ప్రపంచంలోని ప్రముఖ ఆర్థికవేత్తలు 16 మంది ట్రంప్ విధానాలు అమలుచేస్తే వచ్చే ఏడాదిలోనే మళ్లీ మాంద్యంలోకి అమెరికా వెళుతుందని విశ్వసిస్తున్నారని ఛలోక్తులు వేస్తూ ట్రంప్‌లో అసహనం పెంచేసారు. దేశ ఆర్థిక వృద్ధి, ప్రజల సంక్షేమానికి డొనాల్డ్‌ట్రంప్‌వద్ద ఎలాంటి ప్రణాళికలేదని, మీకోసం పనిచేయడం కంటే తననుతాను రక్షించుకోడానికే ట్రంప్ ఎక్కువ పాటుపడతారంటూ విమర్శనాత్మక చర్చకు తావిచ్చి హ్యారిస్ పైచేయిగా నిలిచారు.ప్రత్యేకించి ట్రంప్‌కు ఎంతమాత్రం ఇష్టంలేనిప్రాజెక్టు2025, కొవిడ్ మహమ్మారి అంశాలను లేవనెత్తి రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిని మరింత ఇరకాటంలోకినెట్టారు. చర్చలో కేంద్ర బిందువుగా మారిన అబార్షన్ హక్కులపై వాడివేడి చర్చ జరిగినా కమలా హ్యారిస్ చాకచక్యంగా అధిగమించారు. తొమ్మిదోనెలలో కూడా గర్భస్రావం అనుమతించాలని డెమొక్రాట్లు కోరుకుంటున్నారని ట్రంప్ ప్రస్తావనకు తెచ్చారు.ఇందుకు కారణం డెమొక్రాట్ల వైస్‌అభ్యర్థి టిమ్ వాల్జ్ తొమ్మిదోనెలలో గర్భస్రావంకోసం వాదించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సమస్యపై నిర్ణయం తాను రాష్ట్రాల పరిధిలో ఉండేందుకే ఇష్టపడతానని, అత్యాచారం అక్రమసంబంధాలకేసుల్లో మినహాయింపులను తాను నమ్ముతానంటూ ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలుచేసి మరింతగా చిక్కులు కొనితెచ్చుకున్నారు.ఈ కీలక అంశంతోపాటు క్యాపిటల్ హిల్స్ అల్లర్లపై ట్రంప్‌కు ఎలాంటి పశ్చాత్తాపం లేదంటూ మరోసారి ఆ అంశాన్ని లేవనెత్తి ట్రంప్‌ను మాట్లాడనీయకుండా చేయడంలో కమలా కృతకృత్యురాలైంది. క్యాపిటల్‌హిల్స్ దాడిలో ట్రంప్‌తీరు, మాజీ అధికారులు ట్రంప్‌పైచేసిన విమర్శలను పదేపదే ప్రస్తావించి ట్రంప్‌ను ఇంచుమించు అగాథంలోకినెట్టివేసారు. చర్చ కొనసాగుతున్న కొద్దీ హ్యారిస్ ట్రంప్‌ను మరింత డిఫెన్స్‌లోకి నెట్టివేయగలిగారు. విదేశీ నేతలు ఆయన్నుచూసి నవ్వుకుంటున్నారని ఆయన ర్యాలీలకు వచ్చే ప్రజలు ముందుగానే వెళ్లిపోతున్నారంటూ వ్యంగ్యోక్తులు విసిరి ట్రంప్‌లో అసహనం పెంచడంతోపాటు ఆయన వాదించుకోలేనిపరిస్థితిని తెచ్చిపెట్టారు. ద్రవ్యోల్బణం కట్టడి,వలసలు నియంత్రణ, అఫ్ఘాన్ నుంచి సేనల ఉపసంహారణ వంటి అంశాల్లో బలమైన వాదనలు లేని కమలాహ్యారిస్‌ను ట్రంప్ ఎంత మాత్రం ఇరుకున పెట్టలేకపోయారు. ప్రచారంలో కూడా ట్రంప్ వ్యక్తిగతంవైపు వెళ్లారు. హ్యారిస్ కంటే తానే అందంగా ఉంటానని ఒకసారి, ఆమె ఒక నల్లజాతీయురాలని మరోసారి, మార్క్సిస్టు అని దేశానికి ప్రమాదం అని రకరకాలుగా చెప్పుకుంటూ ప్రచారంచేసినా తీరాడిబేట్‌కు వచ్చేసరికి ట్రంప్ తనను తాను రక్షించుకోలేక హ్యారిస్‌కే ఓటుబ్యాంకును పెంచినవారయ్యారు. అంతేకాకుండా మరోసారి డిబేట్‌లో పాల్గొనడానికి తనకు ఆసక్తిలేదని ప్రకటించి తానే గెలిచానని తనకు తాను గొప్పలుచెప్పుకోవడం ట్రంప్ తన బలహీనతలు తానే స్పష్టంచేసుకున్నట్లయింది. కమలా హ్యారిస్ బలహీనతలు తెలిసినా వాటిపైదాడిచేసే అవకాశం కూడా ట్రంప్‌వదులుకుని నిస్సహాయులయ్యారని ఈ డిబేట్ స్పష్టంచేసింది. తొలిచర్చలోనే తన అనర్గళమైన వాగ్ధాటితో హ్యారిస్ రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌ను అడుగడుగునా ఇరుకునపెట్టి అమెరికా అధ్యక్షపీఠంపై తొలి మహిళ తప్పదన్న సంకేతాలు ఇచ్చారు. ●

# ఇంజినీరింగ్‌లో 'భారతరత్న' మన మోక్షగుండం



సుంకవల్లి సత్తిరాజు

మానవ పరిజ్ఞానాన్ని అర్థవంతంగా, నిర్మాణాత్మకమైన పద్ధతిలో ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే శాస్త్ర, సాంకేతిక ప్రక్రియను 'ఇంజినీరింగ్' అని నిర్వచించవచ్చు. చెరువులు తవ్వడం, బావులు తవ్వడం, మోటతో నీటిని పంటలకు మళ్లించడం, రాతి కట్టడాలు నిర్మించడం మట్టితో కుండలు తయారు చేయడం, కలపతో, లోహలతో యంత్ర సామాగ్రిని తయారు చేసి వినియోగించడం వంటి పనులతో మన పూర్వీకులు ఏనాడో తమఇంజినీరింగ్ ప్రతిభను నిరూపించుకున్నారు.అయితే అప్పట్లో ఇంజినీరింగ్ అనే పదానికి ఇంత ప్రాముఖ్యత లేదు. కాలక్రమంలో అనేక మార్పులు సంభవించి, అనేక ఆధునిక పద్ధతులు అమల్లోకి వచ్చాయి. ప్రతి విషయంలోను ఇంజినీరింగ్ ప్రక్రియ విస్తృతంగా వినియోగించబడుతున్నది. ఆనకట్టలు కట్టడం, వరద గేట్లు ఏర్పాటు చేయడం, భవనాల నిర్మాణం వంటి విషయాలకే ఒకప్పుడు ఇంజినీరింగ్ ప్రక్రియ వినియోగించబడేది. మారిన పరిస్థితుల్లో ఇంజినీరింగ్ రంగం అనేక రూపాలు సంతరించుకుంది. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందింది. ఇంజినీరింగ్ రంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని, తన పరిధిని మరింత విస్తృతపరచుకుంది.సృజనాత్మకత, శాస్త్రీయత, సాంకేతికత, రూపకల్పన అనే అంశాలు ఇంజినీరింగ్ రంగాన్ని శిఖరాగ్రంలో నిలబెట్టాయి. సాంకేతిక పరిజ్ఞానం తోడవడం ఇంజినీరింగ్ రంగం ముఖచిత్రాన్ని సమూలంగా మార్చేసింది. సైన్స్‌ను గణితాన్ని రంగరించి, శాస్త్రీయ సూత్రాలను ఆచరణలో పెట్టి, వివిధ యంత్రాలకు రూపకల్పన చేయడం, వాటిని వివిధ వ్యవస్థలకు అన్వయించి వేగంగా పనిచేయించడంలో ఇంజినీరింగ్ విభాగం ప్రాధాన్యత సంతరించుకుంది. యంత్రపరికరాల రూపకల్పన, రహదారుల నిర్మాణం, నౌకాయానం,నీటి ప్రాజెక్టులు, భవన నిర్మాణాల వంటి పలుఅంశాల్లో ఇంజినీరింగ్ రంగం వర్తమాన సాంకేతిక పరిజ్ఞానంతో కలిసిపయనిస్తున్నది. ఆధునిక యుగంలో ఇంజినీరింగ్ రంగం శాఖోపశాఖలుగా విస్తరించింది. ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. భువన, గగనాలను శాసించే స్థాయికి మానవ విజ్ఞానం పెరిగింది. ఇంత అభివృద్ధి సాధించిన మానవుడు ప్రకృతిని జయించలేక చతికిలపడుతున్నాడు. ప్రకృతి సృష్టిస్తున్న విధ్వంసాలకు అనేక మంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తమైపోతున్నాయి. ఎంతో మంది నిరాశ్రయులై అలమటిస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోను, తెలంగాణలోను సంభవించిన వరద ముంపునకు లక్షలాది మంది ప్రజలు నరకయాతన పడ్డారు. ప్రజలు రోజుల తరబడి వరద ముంపులో బిక్కుబిక్కుమని బతుకీడ్చారు.ఇటీవల కేరళలోని వయనాడ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి పలు రాష్ట్రాలు భారీ వర్షాలతో వరద ముంపునకు గురయ్యాయి. దేశంలోని అనేక నదులు, వాటి ఉపనదులు పొంగిపొర్లాయి. ప్రకృతి విలయ తాండవానికి పలు దేశాలు కకావికలమైపోతున్నాయి. ఇటీవల చైనాలో సంభవించిన యాగీతుఫాను సృష్టించిన విలయానికి సంబంధించిన దృశ్యాలుఅత్యంత భయానకంగా ఉన్నాయి. వాతావరణ శాఖ హెచ్చరికలు పంపించినా, ముందు జాగ్రత్త చర్యలతో ప్రాణనష్టాన్ని కొంతవరకు నివారించవచ్చు.కాని ప్రకృతి ప్రళయాన్ని ఆపడం సాధ్యంకాదు.వాయుమనో వేగంతో దూసుకొస్తున్న నీటి ప్రవాహాన్ని అప్పటికప్పుడు నిరోధించడం దుర్లభం. అయితే నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో వరద ముంపు నుండి ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడవచ్చు. వరద నీరు జనావాసాలను ముంచెత్తకుండా పటిష్టమైన ఇంజినీరింగ్ ప్రణాళికలతో వరదలను నివారించి, అపారమైన జలరాశులను పరిరక్షించి, సాగునీటికి, తాగునీటికి, విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవచ్చు. చిత్తశుద్ధితో నీటిపారుదల ప్రాజెక్టులను నిర్మించి, నీటి ఎద్దడి రాకుండా కాపాడవచ్చు.అందుకోసం ప్రతిభవంతులైన ఇంజినీర్ల సహాయం అవసరం. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రాణనష్టం జరగకుండా నీటి ప్రవాహాన్ని నిలువరించడం ప్రస్తుతం మనముందున్న తక్షణ సమస్య. ఈ సంవత్సరం




జరుపుకుంటున్న జాతీయ ఇంజినీర్ల దినోత్సవం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పేర్కొనవచ్చు. దేశంలోనిపలు ప్రాంతాల ప్రజలు వరద ముంపునకు గురికావడం, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడడం, ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరు, తెలంగాణలో మున్నేరు పొంగిపొర్లి మునుపెన్నడూ లేని విధంగా ప్రజలను వరద ముంపునకుగురిచేయడం, విజయవాడలో బుడమేరు నీటి ఉధృతికి లక్షలాది మంది ప్రజలు సుమారు వారంరోజులపాటు వరద ముంపులో నానాఇబ్బందులు పడడం, భవంతులన్నీ నీట మునిగిపోయి,ప్రజలంతా ఆహారం కోసం ఎదురుచూడడం వంటి దృశ్యాలను చూసి దేశ ప్రజలందరి కళ్లుచెమర్చాయి.బుడమేరు బెజవాడ 'దుఃఖదాయిని'గా మరో మారు నిరూపించుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో కూడా వాగులు, వంకలు,పొర్లి ప్రజలు అతలాకుతలమైపోయారు. భారీ వర్షాలు కురవడం కొత్తేమీకాదు. గతంలో ఇంతకంటే ఎక్కువ వర్షాలు కురిసిన సందర్భాలున్నాయి. అయితే ప్రస్తుత వరదల్లో కనీవినీ ఎరుగని రీతిలో ప్రజల నివాసాలన్నీ ముంపునకు గురికావడం, రోజుల తరబడి ప్రజలు వరదల్లో అగచాట్లు పడడం చూశాం. ఇందుకు గల కారణాలను అన్వేషించాలి.పరిష్కారమార్గాలు కనుగొని, ఈ వరదసమస్యకు ముగింపునివ్వకపోతే భవిష్యత్తులో నగరాలన్నీ నీటమునగక తప్పదనే సంకేతాలు వెలువడుతున్నాయి. అర్బన్ ప్రాంతాలతోపాటు రూరల్ ప్రాంతప్రజలు కూడా వరదముంపునకు గురికాకతప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల వలన సంభవించిన వరదలు ప్రభుత్వాలకు అనేక పాఠాలు నేర్పాయి. భవిష్యత్తులో నిర్మించే నీటిప్రాజెక్టుల నిర్మాణ విషయంలోను, గేట్ల విషయంలోను, నదులు,సరస్సుల విషయంలోను, నూతన కట్టడాల నిర్మాణంలోను అత్యంత ప్రతిభావంతులైన ఇంజినీర్ల సేవలను వినియోగించుకోవలసిన అవశ్యకతను ప్రస్తుత పరిస్థితులు చాటిచెబుతున్నాయి. చెరువులను పునరుద్ధరించడం,చెరువుగట్లను పటిష్టపరచడం, అక్రమ కట్టడాలను నిర్మించకుండా కట్టుదిట్టమైన చర్యలను చేపట్ట డం, బ్యారేజీల నిర్మాణంలోను, నాణ్యత విషయంలోను, వరద ప్రవాహాన్ని అదుపులో ఉంచడానికి, గేట్ల ఏర్పాటు విషయంలోను, అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంతరించుకున్న ఇంజినీరింగ్ నిపుణులు వినియోగించాలి.వాగులు వంకలు పొంగిపొర్లకుండా, నీటిసామర్థ్యాన్ని తట్టుకునే విధంగా పటిష్టమైన ఇంజినీరింగ్ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. నగరాల్లో కురిసేవర్షాలకు ఇళ్లు మునిగిపోకుండా కట్టుదిట్టమైన డ్రైనేజీవ్యవస్థలను రాబోయే అవసరాలకు తగ్గట్టుగా నిర్మించాలి. సాగునీటి ప్రాజెక్టులకుమోక్షం కలుగునా? అనే సందేహంకలుగుతున్నది. ఆలసయ్యమయ్యే కొద్దీప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరిగిపోతున్నది. ప్రాజెక్టుల విషయంలో అలసత్వం అంతిమంగా ప్రజా జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నది. టెక్నాలజీ అంతగా అభివృద్ధిచెందని రోజుల్లోనే మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్‌కాటన్ వంటి ప్రతిభావంతులైన ఇంజినీర్లు భారతదేశంలోని పలు ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టుల కోసం విశేషమైన కృషిచేసి, లక్షలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేయడమేకాకుండా వరదముంపును నివారించగలిగారు.ఎంతోమంది భారతీయ ఇంజినీర్లు తమ ప్రతిభతో ప్రపంచప్రఖ్యాతిగాంచారు.మనదేశానికి చెందిన సుప్రసిద్ధ ఇంజినీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య తన అపారమైన మేథాశక్తితో, ఇంజినీరింగ్ నైపుణ్యంతో నీటిప్రాజెక్టులను నిర్మించి ప్రజల హృదయాల్లో 'ఎం.వి'గా చిరస్థాయిగా మిగిలిపోయారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య అపారమైన ఇంజినీరింగ్ సామర్థ్యానికి మైసూర్‌లోని కావేరీ నదిపై నిర్మించబడ్డ కృష్ణరాజ సాగర్ ఆనకట్ట ప్రత్యక్ష నిదర్శనం. ఇంజినీరింగ్ రంగంలో విశ్వేశ్వరయ్య చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా నాటిభారత ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న నిచ్చిసత్కరించింది. ఇంజినీరింగ్ రంగానికే వన్నెతెచ్చి 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఇంజినీరింగ్'గా పిలవ బడ్డ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్నిజాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా పాటించడం జరుగుతున్నది. ప్రతిభకు ఎల్లలు లేవని, ప్రతిభ ఉంటే ఏ రంగంలోనైనా విశేషంగా రాణించవచ్చని నిరూపించిన మోక్షగుండం విశ్వేశ్వర్య ఖ్యాతి అజరామరం. ఆచంద్ర తారార్కం. ●

# మీ సోదరిగా వచ్చా..ఇదే నా చివరిప్రయత్నం



## వైద్యుల నిరసన శిబిరంలో సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా, సెప్టెంబరు 14:** కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారంకేసులో డిమాండ్ల సాధనకోసం వైద్యులుచేస్తున్న నిరవధిక ఆందోళనలో అనూహ్యపరిణామం చోటుచేసుకుంది. అందరి అంచనాలను తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దీక్షా శిబిరానికి వెళ్లి వైద్యులనుద్దేశించి ప్రసంగించారు. నేను ముఖ్యమంత్రిగా మీవద్దకు రాలేదని, మీ పెద్దసోదరిగా మాత్రమే వచ్చానని అన్నారు. స్వాస్థ్యభవన్‌ఎదుట జూనియర్ వైద్యులు గత నెలరోజులుగా ఆందోళన సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మధ్యాహ్నం నిరసన శిబిరానికి సిఎం మమతా బెనర్జీ హాజరయ్యారు. ఆమెను చూడగానే న్యాయం కావాలి అంటూ జూనియర్ డాక్టర్లు నినాదాలుచేసారు. మీ సమస్యను పరిష్కరించడానికి ఇదే నా చివరి ప్రయత్నం అని అన్నారు. గతంలో తాను కూడా విద్యార్థి నాయకురాలిగా ఉద్యమాల్లో పాల్గొన్నా. ఆందోళన చేయడం మీ హక్కు కానీ సమస్యను పరిష్కరించేందుకు మీతో చర్చలకోసం చాలారోజులనుంచి ఎదురుచూస్తున్నా భద్రతా సిబ్బంది వద్దని చెప్పినప్పటికీ మీ ఆందోళనలకు సెల్యూట్‌చేసేందుకు ఇక్కడకు వచ్చాయి. ముఖ్యమంత్రిగా కాదు మీ దీదీ అంటే సోదరిగా వచ్చా నాకు సిఎం పదవి ముఖ్యం కాదు నేనొక్కదాన్నే ప్రభుత్వాన్ని నడిపించడంలేదు. బాధితురాలికి న్యాయం జరగాలనే తాను కోరుకుంటున్నట్లు మమతా బెనర్జీ అన్నారు. ఎండా,వానాల్లోను మీరు రోడ్లపై ఆందోళనచేస్తుంటే నాకు ఎన్నో నిద్రలేని రాత్రులు ఎదురయ్యాయని, మీ డిమాండ్లను కచ్చితంగా అధ్యయనంచేస్తాం. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం. ఆర్జీకర్ ఆసుపత్రిలో రోగుల సంరక్షణ కమిటీని రద్దుచేస్తున్నా. దర్యాప్తును వేగవంతం చేయాలని సిబిఐని కోరుతున్నా. నామీద విశ్వాసం ఉంటే చర్చలకు రండి. మీరు వెంటనే విధుల్లోచేరండి. మీపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని బెనర్జీ అన్నారు. తమ డిమాండ్లపై చర్చ జరిగేవరకూ రాజీకొచ్చే ప్రసక్తేలేదని వైద్యులు తేల్చిచెప్పడంతో సిఎం అక్కడినుంచి వెళ్లిపోయారు. మీనిరవధిక ఆందోళన వల్ల అటు మీ కుటుంబాలు కూడా ఆందోళన చెందుతున్నాయని, అనేకమంది రోగులు వైద్యం అందక చనిపోయారని అన్నారు. తానేమి ఉత్తరప్రదేశ్ తరహా కార్యాచరణ అమలుచేయనని మీరు ఎంతోశ్రమిస్తున్నారని, మీరెంత ముఖ్యమో నాకు తెలుసునని ఆమె అన్నారు. ఇదే నాచివరి ప్రయత్నం అని మీకు నాపై నమ్మకం ఉంటే మీ ఫిర్యాదులన్నింటినీ పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ ఉందని, పదవ తేదీవరకు మాత్రమే గడువు ఇచ్చిందని గుర్తుచేసారు. మీరు ఇబ్బందిపడటం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదని, మీసోదరిగా మిమ్మల్ని విజ్ఞప్తిచేసేందుకే ఇక్కడికి వచ్చానని ఆమె చెప్పారు. తానుసైతం 26 రోజులపాటు సింగూర్‌లో ఆందోళన చేసానని ఆనాడు తనవద్దకు ప్రభుత్వపరంగా ఎవ్వరూ రాలేదని ఆమె అన్నారు. ఆమె దీక్షాశిబిరానికి రావడంపై వైద్యులు స్వాగతించారు. పారదర్శకమైన సమావేశం జరగాలని, ఐదు డిమాండ్లపై చర్చలుజరగాలని వారు చెప్పారు. ట్రైనీ డాక్టర్ హత్యోదంతంలో బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకోవాలని, వారిలో కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌పైనా కఠిన చర్యలుండాలని డిమాండ్‌చేసారు. అలాగే కోల్‌కత్తా నగర పోలీస్ కమిషనర్ వినీత్‌గోయల్ రాజీనామా చేయాలని, ఆరోగ్యశాఖ కార్యదర్శి నారాయణ్ స్వరూప్‌నిగమ్ కూడా రాజీనామా చేయాలన్నారు. హెల్త్‌కేర్ వర్కర్లు పనిచేసే చోట సరైనభద్రత కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బెదిరింపుల ధోరణులు నిర్మూలించాలని వారు కోరుతున్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఏచూరి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి జెపి నడ్డా, కేరళ సిఎం పినరయ్ విజయన్ తదితరులు

# 15-17 తేదీల్లో ప్రధాని మూడు రాష్ట్రాల పర్యటన

## వేలకోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు శంకుస్థాపన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:**ఓవైపు హర్యానా, జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూనే ప్రధానిమోడీ ఆదివారం నుంచి మంగళవారం వరకూ మూడు రాష్ట్రాల్లో పర్యటనకు వెళుతున్నారు. జార్ఖండ్‌లోని టాటానగర్‌లో 660కోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు భూమిపూజ, మరికొన్నింటిని జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే జార్ఖండ్ నుంచే ఆరు వందేభారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. గుజరాత్ పర్యటనలోభాగంగా ఎనిమిది వేల కోట్ల విలువైన అభివృద్ధిప్రాజెక్టులకు శంకుస్థాపనలుచేస్తారు. అలాగే ప్రపంచ స్థాయి పునరుత్పత్తి ఇంధన ఇన్వెస్టర్ల సదస్సును ఆయన ప్రారంభిస్తారు. ఈసందర్భంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కూడా ప్రారంభిస్తారు. మహిళా సంక్షేమానికి ఒడిశా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తున్నారు. అలాగే భువనేశ్వర్‌నుంచే ప్రధానమంత్రి 26 లక్షలమంది ప్రధానిమంత్రి ఆవాస్‌యోజన లబ్దిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదనపు కుటుంబాల ఎంపికకోసం ఈసందర్భంగా గృహనిర్మాణ శాఖ రూపొందించిన ఆవాస్‌ప్లస్2024 యాప్‌ను కూడా ప్రారంభిస్తారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన లబ్దిదారులతో ముచ్చటిస్తారు. అహ్మదాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రారంభించి గిఫ్ట్‌సిటీవరకూ మెట్రోలో ప్రయాణిస్తారు. ఒక్క గుజరాత్‌లోనే ఎనిమిది వేలకోట్ల విలువైన ప్రాజెక్టులుప్రారంభిస్తారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ జిల్లా హజారిబాగ్ పట్టణంలో కోచింగ్ డిపోకు శకుంస్థానచేయడంతోపాటు మాధుపూర్ బైపాస్ లైన్‌కు శంకుస్థాపనచేస్తారు. గిరిధ్ జైసిధ్ హజారిబాగ్ పట్టణాలమధ్య దూరాన్నిఈ బైపాస్‌లైన్ తగ్గిస్తుంది. గుజరాత్‌లో భుజ్‌నుంచి అహ్మదాబాద్‌కు వందే మెట్రో రైలును ప్రారంభిస్తారు. మొట్టమొదటిసారిగా 20 కోచ్‌ల వందేభారత్‌ను వారణాసినుంచి ఢిల్లీకి ప్రవేశపెడుతున్నారు. ఒడిశాలో కోటిమంది మహిళలకు లబ్దిచేకూరేందుకు వీలుగా మొట్టమొదటిసారి సుభద్ర పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ స్కీం కింద 21ఏళ్ల నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు ఐదేళ్లపాటు 50వేల రూపాయలు అందుకుంటారు. రెండు సమాన వాయిదాల్లో పదివేల వంతున ఆతర్వాత అందిస్తారు. అలాగే భువనేశ్వర్‌లోనే 2800 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు భూమి పూజనిర్వహిస్తారు. జాతీయ రహదారులప్రాజెక్టులకు సంబంధించి వెయ్యికోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. 14 రాష్ట్రాలపరిధిలో సుమారు పది లక్షలమంది లబ్దిదారుల పిఎం ఆవాస్‌యోజన పక్కాగృహాల లబ్దిదారుల గృహప్రవేశం వర్చు వల్‌గా ప్రారంభిస్తారు.



## అంతరిక్షం నుంచే ఓటు వేయనున్న సునీతా విలియమ్స్!

**వాషింగ్టన్, సెప్టెంబర్ 14:** బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యల కారణంగా అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ తాజాగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికాలో త్వరలోనే జరగబోయే ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఆ ఎన్నికల్లో తాము అంతరిక్షం నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సునీత, విల్‌మోర్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఐఎస్‌ఎస్ నుంచే ఓటు వేయాలనుకుంటున్నట్లు వీరిద్దరు తెలిపారు. బ్యాలెట్ కోసం మా అభ్యర్థనను కిందకు పంపించాం. అమెరికా పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం మా కీలక కర్తవ్యం. మా విధిని నెరవేర్చు కునేందుకు నాసా సహకరిస్తుంది అని విల్‌మోర్ వెల్లడించారు. అనంతరం సునీత మాట్లాడుతూ ఓటు మాబాధ్యత. అంతరిక్షం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎదురుచూస్తున్నా అని ఆనందం వ్యక్తం చేశారు.

## టపాసులతో కేజ్రీవాల్‌కు స్వాగతం

### అభిమానులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** మద్యం విధానానికి సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిన్న రాత్రి తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సిఎంకు టపాసులతో స్వాగతం పలికారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాణసంచా వినియోగంపై ఢిల్లీలో నిషేధం ఉండటమే ఇందుకు కారణం. తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఢిల్లీ సివిల్ లైన్స్‌లో సిఎం నివాసం వెలుపల ఆప్ కార్యకర్తలు టపాసులు పేల్చారు. దీంతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. దీంతో భారతీయ న్యాయ సంహిత చట్టం కింద గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు.

## ఏమో.. నా మనసు మారొచ్చేమో!

### కమలాహారిస్‌తో మరో డిబేట్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 14:** అమెరికాలో నవంబర్‌లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన మొదటి డిబేట్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ హోరాహోరీగా తలపడ్డారు. ఈ క్రమంలో తాను కమలా హారిస్‌తో మరో డిబేట్‌కు సిద్ధంగా లేనని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇంతలోనే ఆయన తన మాట మార్చేశారు. తన మూడ్‌బాగుంటే చర్చలో పాల్గొంటానని వ్యాఖ్యానించారు. కాలిఫోర్నియాలో విలేకరుల సమావేశంలో ఆయన కమలాహారిస్‌తో మరో చర్చకు సిద్ధమేనా అని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

# మోడీ పర్యటనవేళ జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ల మోత!



**శ్రీనగర్, సెప్టెంబరు 14:** కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో మరో నాలుగురోజుల్లో అసెంబ్లీ ఎన్నికలుప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో వరుసగా ఉగ్రదాడులు ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలోనే మూడుచోట్ల జరిగిన కాల్పుల ఘటనల్లో ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. మరోవైపు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌లో ఇద్దరు జవాన్లు అమరులయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ముకాశ్మీర్ పర్యటనకు ముందు ఈపరిణామాలు చోటుచేసుకోవడంగమనార్హం. బారాముల్లా జిల్లాలోని పట్టాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘావర్గాలనుంచి పక్కాసమాచారం వచ్చింది. దీంతో ఆర్మీ, జమ్ముకాశ్మీర్ పోలీసులు అర్ధరాత్రి దాటిన తర్వాత సంయుక్త ఆపరేషన్‌చేపట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుఝామున భద్రతా సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు దిగారు. దీనితో బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు ఆర్మీ నార్తర్న్ కమాండ్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోంది. అంతకుముందు కతువా జిల్లాలో రైజింగ్‌స్టార్ కార్ప్స్ జమ్ముకాశ్మీర్ పోలీసులు ఉగ్రవ్యతిరేక ఆపరేషన్‌ను చేపట్టాయి. సుదీర్ఘంగా కొనసాగిన ఈఎన్‌కౌంటర్‌లో ముందు రోజు రాత్రి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనాస్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు కిష్త్వార్ జిల్లాలో ఉగ్రవాదులతోజరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. వారిలో ఒకరు జూనియర్‌కమిషన్డ్ అధికారి కావడం గమనార్హం. ఉగ్రవాదుల కదలికలపై అందిన సమాచారంతో యాంటి టెర్రిస్ట్ ఆపరేషన్ చేపట్టగాఈఘటన చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధానిమోడీ శనివారం జమ్ముకాశ్మీర్‌లో పర్యటించారు. దోడా జిల్లాలో జరిగే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే వరస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. కిష్త్వార్, ఉధంపూర్; పూంఛ్; రాజౌరి జిల్లాల్లో యాంటి టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లుభద్రతా బలగాలు వెల్లడించాయి.

ఈ ప్రాంతాల్లోవరుసగా రెండోరోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారతప్రధాని ఈజిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి. జమ్ముకాశ్మీర్‌లో ఈనెల 18న తొలివిడతపోలింగ్ జరుగుతుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్ రాంబన్, దోడాతోపాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24స్థానాలకు పోలింగ్‌జరగనుంది.

# అమెరికాలో మన జర్నలిస్టును అవమానించిన కాంగ్రెస్



## ప్రధాని నరేంద్ర మోడీ

**జమ్మూకశ్మీర్, సెప్టెంబరు 14:** అమెరికాలో మన జర్నలిస్టును కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాక్‌స్వాతంత్ర్యానికి సారథులుగా ప్రకటించుకునేవారు ఈ పరిస్థితికి కారణమయ్యారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం జమ్మూకశ్మీర్ పర్యటనలో జర్నలిస్టుపై దాడి గురించి ప్రస్తావిస్తూ హస్తం పార్టీపై ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపి రాహుల్‌గాంధీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఒక జర్నలిస్టుపై దాడి జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. రాహుల్‌గాంధీ బృందం ఆ ఘటనకు పాల్పడినట్లు వాటి సారాంశం. వారు ప్రేమ దుకాణాలు నడుపుతున్నామని ప్రచారం చేసుకుంటుంటారు. కానీ అమెరికాలో మన జర్నలిస్టును అవమానించారు. ఈ ఘటన విదేశీ గడ్డపై మన గౌరవాన్ని తగ్గించింది. రాజ్యాంగం అనే పదం కాంగ్రెస్‌కు సరిపోదు' అని ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. వారు కేంద్రంలో అధికారంలోకి రావాలనుకునేది ప్రజలను జైలుకు పంపడానికా? లేక ప్రజల కోసం పనిచేయడానికా? అని ప్రశ్నించారు. తాము ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు వెల్లడించారు. ఎలాంటి ఎజెండా లేనప్పుడు ప్రజలను జైలుకు పంపాలని అనుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఖర్గే 400 అంటూ ప్రచారం చేసిన వారు ఎక్కడికి వెళ్లారు? వారి సీట్లు 240కి పడిపోయాయి. మాకు మరో 20 సీట్లు వచ్చి ఉంటే వారంతా జైలుకు వెళ్లేవారు. వారు జైలుకెళ్లడానికి అర్హులు అని బిజెపిపై విమర్శలు చేశారు. నాలుగు రోజుల్లో తొలివిడత ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో ఈరోజు ప్రధాని మోడీ దోడా జిల్లాలో పర్యటించారు.

వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి అని దుయ్యబట్టారు. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

# వైద్యులపై దాడికి కుట్ర..

## టిఎంసి సంచలన ఆరోపణలు




**కోల్‌కతా, సెప్టెంబర్ 14:** నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడి చేసేందుకు కుట్ర జరుగుతోందని తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. మమతాబెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీసిందుకు కొన్ని విపక్ష శక్తులు యత్నిస్తున్నాయని విమర్శించింది. ఈ ఆరోపణలకు ఒక వీడియో క్లిప్‌ను రుజువుగా చూపించింది. ఈనేపథ్యంలో ఆరోగ్యవిభాగం ప్రాంగణం సమీపంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కుట్రతో ప్రమేయం ఉందని అనుమానిస్తోన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ ఆరోపణలకు సంబంధించి టిఎంసి ఓ ఆడియో క్లిప్‌ను విడుదల చేసింది. అందులో ఇద్దరు వ్యక్తుల సంభాషణ వినిపించింది. స్వస్థ్ భవన్ వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులపై దాడికి ప్లాన్ చేసినట్లు అందులో వినిపించింది. దీనిని సుమోటోగా తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్లిప్‌తో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో ఓ సిపిఎం నేత కూడా ఉన్నారు. ఇదిలా ఉంటే స్వస్థ్ భవన్ వద్ద మంగళవారం నుంచి వైద్యులు నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బెంగాల్ హత్యాచార ఘటన నేపథ్యంలో మెడికల్ సెక్టార్‌లో జరుగుతోన్న అవకతవకల గురించి వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి ఆరోగ్య విభాగంలోని ఉన్నతస్థాయి అధికారులపై వేటు వేయాలని వారు పట్టుబడుతున్నారు. అలాగే బాధితురాలి కుటుంబానికి న్యాయం దక్కాలంటూ వారు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారితో చర్చలు జరిపేందుకు మమతా బెనర్జీ ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే చర్చల విషయంలో ప్రభుత్వం, వైద్యుల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. దీనికి ముగింపు పలికేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని జూనియర్ వైద్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. పశ్చిమబెంగాల్ జూనియ్ డాక్టర్స్ ఫ్రంట్ తరఫున రాసిన నాలుగు పేజీల లేఖను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డాకు సైతం పంపారు.

## ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్‌కుంభకోణంపై సిట్ ఛార్జిషీట్



**బెంగళూరు, సెప్టెంబరు 14:** జనతాదళ్ సెక్యులర్ ఎంపిప్రజ్వల్ రేవణ్ణపై సెక్స్ కుంభకోణానికి సంబంధించి దర్యాప్తుచేస్తున్న ప్రత్యేక దర్యాప్తు టీమ్ (సిట్) 1690 పేజీలతో మూడో ఛార్జిషీట్ దాఖలుచేసింది. ఎంపి, ఎమ్మెల్యేల కేసుల విచారణ కోర్టుకు ఛార్జిషీట్‌ను నివేదించిన సిట్ కొన్ని అనూహ్యమైన వివరాలను కూడా పొందుపరిచింది. ఈ నివేదికలో బాధితుల వివరాలను కూడా వెల్లడించింది. లైంగికంగా విపరీతంగా వేధించేవాడని అకృత్యాల సమయంలో మహిళలు నవ్వాలని బెదిరిస్తుండేవాడని, అనేక సార్లు తుపాకిని చూపించి మాపై అత్యాచారాలుచేసినట్లు బాధిత మహిళలు వాంగ్మూలం ఇచ్చినట్లు ఛార్జిషీట్‌లో వివరించింది. 2020 నుంచి 2023 మధ్యకాలంలో రేవణ్ణ ఈ లైంగిక దాడులన్నింటినీ విడియోలు తీసి వాటిపై ఎవరికి చెప్పినా వాటిని సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించేవాడన్నారు. ప్రజ్వల్‌కు ఉన్న హోలేనరిసిపుర నివాసంలోని మూడో అంతస్తు గదిలో ఈ అకృత్యాలు జరిగేవని ప్రతి మహిళపై జరిగే అత్యాచారాన్ని ముందు జాగ్రత్తగా విడియోలు తీసేవాడని మహిళలు తెలిపినట్లు ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఈ ఛార్జిషీటులో ఒక ఎమ్మెల్యే సాక్ష్యం కూడా పొందుపరిచారు. ప్రజ్వల్ ఒక బాధితురాలితోజరిగిన వాగ్వాదాన్ని స్వయంగాచూసానని, ఇద్దరూ హాజరయిన ఒక కార్యక్రమంలో ఆమహిళను గెస్టుహౌస్‌కు రావాలని బెదిరించారని, ఆ తర్వాత ఆమెను బెదిరించి లైంగికంగా లోబరుచుకున్నారని ఎమ్మెల్యే వెల్లడించినట్లు ఛార్జిషీట్‌లో సిట్ వెల్లడించింది. తమ దర్యాప్తులో సుమారు 120 సాక్షులను ప్రశ్నించామని, సుదీర్ఘ వాంగ్మూలాలు సేకరించినట్లు వెల్లడించింది.

పదేపదే అత్యాచారంకింద సెక్షన్ 376(2)ఎన్, బెదిరింపులు 506, ఆమోదనీయం కాని లైంగిక వైఖరి 354(ఎ)(1), నేరపూరితంగా ఒత్తిడి లొంగుబాటు 354(బి), 354(సి), ఐటి చట్టం పరిధిలోని పలు సెక్షన్ల కింద కేసులునమోదు చేసినట్లు ఛార్జిషీటులో పొందుపరిచారు. ఇదిలా ఉంటే ప్రజ్వల్‌రేవణ్ణ బెయిల్ పిటిషన్‌పై ఈనెల 19న కర్ణాటక హైకోర్టు విచారణచేయనున్నది.

## ఆధార్ అప్‌డేషన్‌కు మరో మూడునెలలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్‌చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగుస్తున్నవేళ మరోమారు ఈ గడువును పొడిగించారు. ఆధార్ జారీ సంస్థ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ) ఒక ప్రకటనచేస్తూ 2024 డిసెంబరు 14వరకూ పెంచుతున్నట్లు తెలిపింది. దీనితో ఆధార్ కార్డులో చిరునామాల మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకోవచ్చు. ప్రతి పదేళ్లకో సారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్‌చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువుపత్రాలు అందించాలి. ఉచిత సేవలు మై ఆధార్ పోర్టల్‌ద్వారా మాత్రమే లభిస్తాయి. పేరు, పుట్టినతేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిసాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో 50 రూపాయలు చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు. ముందు ఆధార్ వెబ్‌సైట్‌లో ఆధార్‌నెంబరుతో లాగిన్ అయిన తర్వాత రిజిస్టరు అయిన మొబైల్ నంబరుకు ఒటిపివస్తుంది. ఆ తర్వాత క్లిక్‌చేస్తే వివరాలన్నీ స్క్రీన్‌పైకి వస్తాయి. వివరాల్లో సవరణ ఉంటే చేసుకుని ఉన్న వివరాలను మరోసారి పరిశీలించుకుని నెక్స్ట్‌పై క్లిక్‌చేయాలి. తర్వాత డ్రాప్‌డౌన్ లిస్ట్‌లో డాక్యుమెంట్లు ఎంచుకోవాలి. డాక్యుమెంట్ల స్కాన్డ్ కాపీలను అప్‌లోడ్‌చేసి సబ్మిట్‌పై క్లిక్‌చేయాలి. 14 అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నంబరు వస్తుంది. దీనిద్వారా అప్‌డేట్ స్టేటస్ ఎక్కడివరకూ వచ్చిందో ఎప్పటికప్పుడు చెక్‌చేసుకోవచ్చు.

## అణ్వాయుధాల తయారీ పెంపునకు కిమ్ ఆదేశం

**ప్యాంగాంగ్(ఉ.కొరియా), సెప్టెంబరు 14:** నిత్యం క్షిపణులు శక్తివంతమైన బాంబుల పరీక్షలతో కవ్వించే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ మరోసారి వార్తల్లోకి వచ్చారు. అణ్వాయుధాల తయారీలో కీలకమైన యురేనియం శుద్ధికేంద్రాన్ని సందర్శించి శత్రుదేశాలపై మరింత ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసారు. ఆ కేంద్రానికి కిమ్ వెళ్లిన చిత్రాలను శాస్త్రవేత్తలతో ఆయన మాట్లాడుతున్న దృశ్యాలను ఉత్తరకొరియా అధికారిక మీడియా వెల్లడించింది. అణ్వాయుధాల ఉత్పత్తి కార్యకలాపాలగురించి కిమ్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయుధాల సంఖ్యను భారీగా పెంచడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యురేనియం శుద్ధి కేంద్రం సాంకేతికసామర్థ్యం పట్ల కిమ్ సంతృప్తి వ్యక్తంచేసారని మీడియా సంస్థ వివరించింది. ఈ కేంద్రానికి సంబంధించి చాలా ఏళ్లుగా గోప్యత పాటించిన ఉత్తరకొరియా కొత్తగా ఆచిత్రాలు బయటపడటంపై సర్వత్రా ఆసక్తి పెరిగింది. శుద్ధికేంద్రం సందర్శించిన తర్వాత ఒక రాకెట్ లాంచర్‌ప్రయోగాన్ని కిమ్ వీక్షించారు. అనంతరం ప్రత్యేకదళాలు శిక్షణపొందుతున్న ప్రాంతానికి వెళ్లి వారితోగ్రూప్ ఫోటో దిగారు. ఈ క్రమంలోనే గన్‌చేతపట్టి కాల్పులు జరిపారు. యురేనియం శుద్ధికేంద్రం ఎక్కడ ఉంది. దానివద్దకు కిమ్ ఎప్పుడు వెళ్లారన్న వివరాలు సంస్థ వెల్లడించలేదు.

2010లో యోంగ్‌బ్యోన్‌లోని యురేనియం శుద్ధి కేంద్రాన్ని ఉత్తరకొరియా తొలిసారి బాహ్య ప్రపంచానికి చూపించింది. అప్పట్లో దానిని అమెరికా ప్రతినిధుల బృందం సందర్శించింది. ఇటీవలి కాలంలో యోంగ్‌బ్యోన్ న్యూక్లియర్ కాంప్లెక్స్‌లో శుద్ధీకరణ సౌకర్యాలను మరింత విస్తరించుకున్నట్లు ఉపగ్రహ చిత్రాల ఆధారంగా తెలుస్తోంది.

# నగరంలో గ్యాస్ లీకేజీ కలకలం!



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** పైపులైను నుంచి గ్యాస్ లీకేజ్ కుదురు మండలంలోని నగరం గ్రామంలో బైపాస్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కలకలం రేపింది. అపారమైన చమురు, సహజ వాయువులు నిక్షేపాలు వెలికి తీసి రవాణా వ్యవస్థలో తరచుగా జిల్లా లో పైపులు నుంచి గ్యాస్ లీకేజ్ సంభవించడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో ఈ మామిడి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా వంతెన నిర్మిస్తున్నారు. ఈ వంతెన సమీపంలోని కాలువ నీటిలో శనివారం బుడగలు రావడాన్ని గమనించిన స్థానికులు గ్యాస్ లీకేజీ అవుతుందన్న పుకార్లు వ్యాపించాయి.

దీంతో ఓఎన్‌జీసి అధికారులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని వారు తీసుకుని వచ్చిన పరికరంతో పరీక్షలు నిర్వహించి అది గ్యాస్ లీకేజీ కాదని తేల్చారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో గ్యాస్ లీకేజీ సమాచారం వైరల్ కావడంతో స్థానికంగా కలకలం రేపింది.

# ప్రతమ్ సింగ్, తిలక్‌వర్మ సూపర్ సెంచరీలు

**- పటిష్ట స్థితిలో ఇండియా ఏ - రెండో ఇన్నింగ్స్‌లో 380/3 డిక్లేర్డ్**
**- ఇండియా డీ లక్ష్యం 488 - అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీ...ఇండీయా బీ 309/7 - బౌలింగ్‌లో రాణించిన ఇండీయా సీ బౌలర్ అన్షుల్**

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీలో భాగంగా అనంతపురంలోని ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో జరుగుతున్న ఇండీయా డీ జట్టు క్రీడాకారులు ప్రతమ్ సింగ్,తిలక్ వర్మ సూపర్ సెంచరీలు చేశారు.దీంతో ఇండీయా ఏ జట్టు పటిష్ట స్థితిలో ఉంది.ఇండీయా సీ,బీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండీయా బీ జట్టు క్రీడాకారుడు



అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీతో కదంతొక్కాడు.ఇండీయా బీ జట్టు ఎదురీదుతోంది.ఇండీయా సీ బౌలర్ అన్షుల్ 5 వికెట్లు తీసుకున్నాడు.

**ఇండీయా డీ లక్ష్యం 380/3:** శనివారం మూడో రోజు ఓవర్‌నైట్ స్కోర్ 115/1తో ప్రారంభించిన ఇండీయా ఏ జట్టు 98 ఓవర్లలో రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 380 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది.జట్టులో ప్రతమ్ సింగ్,తిలక్ వర్మ సెంచరీలతో అదరగొట్టారు.ప్రతమ్ సింగ్ 189 బంతుల్లో 12 ఫోర్లు ఒకసిక్సర్ సహాయంతో 122,తిలక వర్మ(నాటౌట్) 193 బంతుల్లో 9 ఫోర్ల సహాయాంతో 111 పరుగులు చేశారు.మరో బ్యాట్స్‌మెన్ శశ్వత్ రావత్ 88 బంతుల్లో 64(7ఫోర్లు) అర్థ సెంచరీతో అకట్టుకున్నాడు.ఇండీయా డీ జట్టు బౌలర్లలో సౌరబ్ కుమార 2,శ్రేయస అయ్యార్ ఒక వికెట్ తీసుకున్నారు.మొదటి ఇన్నింగ్స్ అధిక్యం కలుపుకోని ఇండీయా ఏ జట్టు,ఇండీయా డీ జట్టుకు 488 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.కాగా ఆట ముగిసే సమయానికి ఇండీయా డీ జట్టు 19 ఓవర్లలో వికెట్ నష్టానికి 62 పరుగులు చేసింది.జట్టులో యస్ దుబే 15,రికీ బుయా 44 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు.ఇండీయా బౌలర్ ఖలీల్ అహ్మద్ ఒక వికెట్ తీసుకున్నాడు.

**అభిమన్యూ మెరుపు సెంచరీ:** ఇండీయా సీ తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండీయా బీ కెప్టెన్ అభిమన్యూ ఈశ్వరన్ సెంచరీతో అదరగొట్టాడు.ఓపెనర్‌గా బరిలో దిగిన ఈశ్వరన్ చేడచక్కని షాట్లతో అలరించాడు.262 బంతుల్లో 12 ఫోర్లు సిక్సర్ సహాయంతో 143 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో ఉన్నాడు.మరో ఓపెనర్ నారాయణ్ జగదీషన్ 70 పరుగులు చేశాడు.వీరిద్దరు మినహా మిగతా బ్యాట్స్‌మెన్‌లు పెద్దగా రాణించలేదు.ఇండీయా సీ బౌలర్ అన్షుల్ కాంబోజ్ 5 వికెట్లు తీసుకోని,ఇండీయా బీ జట్టును కట్టడి చేశాడు.ఆట ముగిసే సమయానికి ఇండీయా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 101 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 309 పరుగులు

# శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి భక్తుల కళ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది. రెండు వారాలుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆలయానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది.సుమారు పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నారు. అలాగే నాలుగువేలకు పైగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. వరుస సెలవులు ప్రారంభం కావటంతో ఆలయాలకు రద్దీ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలోని స్వామి అమ్మవార్లతో పాటు ఇక్కడ వెలసిన అభయ వెంకటేశ్వరునికి అభయమిచ్చి ఆదుకో స్వామి అని కష్టాలు,కన్నీళ్ళురాకుండా కాపాడమని శనీశ్వరుని భక్తులు వేడుకున్నారు. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీ తో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని



ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు. తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హర హర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి.ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. శనివారం శివయ్య సన్నిధి భక్తులతో కిట కిట లాడింది. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శనం కష్టంగా మారుతుంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలో లా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు

సూచిస్తున్నారు. .వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పని చేశారు.వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు.

# పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 శాతానికి సుంకం పెంపు

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని పెంచడంతో తెలంగాణ రైతులకు భారీ ఊరట లభించిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. కేంద్రానికి తాము చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుందని, అందుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలిపినట్లు శనివారం ఒక ప్రకటనలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 నుండి 27.5 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వల్ల దాన్ని సాగు చేసే రైతులు నిరాశపడ్డారని, ఫలితంగా ఈ సాగుపై ప్రతికూల ప్రభావం పడిందని వివరించారు. రాష్ట్రంలో పామాయిల్ సాగును లాభాసాటిగా మార్చి రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దిగుమతి సుంకాన్ని విధించాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసి కోరినట్లు వెల్లడించారు. దీంతో తన విన్నపం మేరకు స్పందించిన కేంద్రం 27.5 శాతానికి పెంచిందని పేర్కొన్నారు. ఫలితంగా ప్రస్తుతం టన్నుకు 14,392 రూపాయలుగా ఉన్న పామాయిల్ గెలల రేటు సుంకం పెంపు వల్ల కనీసం 1,500 నుండి 1,700 రూపాయల వరకూ పెరిగి, 16,500 రూపాయలు దాటే అవకాశం ఉందన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 9,366 మంది రైతులు లబ్ధిపొందు తారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం 44,400 ఎకరాల మర పామాయిల్ తోటలు ఉండగా, తద్వారా 2.80 లక్షల టన్నుల గెలలు దిగుబడి అవుతున్నాయని తెలియచేశారు.

# ఎమ్మెల్యేలు రోడ్డెక్కి తన్నుకుంటే చర్యలు తప్పవు: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హెచ్చరిక

**కరీంనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బాధ్యత గల ఎమ్మెల్యేలు బజారు నపడి తన్నుకోవడం బాధ కలిగించిందని వ్యాఖ్యానించారు. శనివారం ఉమ్మడి, కరీం నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవ హారంపై ఆయన స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కోట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందని బీఆర్ఎస్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును కూడా గుంజుకు న్నారని మండిపడ్డారు. ఆసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని తాము కోరుకుం టున్నామని, అందుకే తాము కేసీఆర్ సభకు రావాలని కోరుతున్నామన్నారు.

## తెలంగాణలో నేటి నుంచి మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు షురూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం ఉదయం గాంధీభవన్‌లో లాంఛనంగా ప్రారంభిస్తామని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునితారావ్ తెలిపారు. తెలంగాణలో అత్యధిక మంది మహిళలు కాంగ్రెస్‌లో చేరి రాజకీయంగా ఎదుగాలనికోరారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తే మరిన్ని సంక్షేమపథకాలు కొత్త రంగాల్లో అభివృద్ధికి బాటలువేస్తుందని ఆమె తెలిపారు. గాంధీభవన్‌లో శనివారం మెంబర్‌షిప్‌లాంఛ్ ప్రోగాంలోగోను ఆమె విలేఖరుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భగాఆమె మాట్లాడుతు తెలంగాణలో మహిళకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కలిగించిందని అదే విధంగా రూ.500 గ్యాస్ , రూ.200 యూనిట్లు ఫ్రీగా కరెంటు ఇస్తున్నదని దీనివల్ల కేంద్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల పెరిగిన ద్రవ్యోల్భణంతో పెరిగిన ధరలనుంచి కొంత ఉపశమనం లభించిందన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర వస్తువులు

**- విజయవాడలో కుప్పం టిడిపి తరపున ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, నేతలచే పంపిణీ**



విజయవాడలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల, ఎమ్మెల్యే బోండా ఉమా తదితరులు

**కుప్పం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** :సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున సహాయక కార్యక్రమాలను శనివారం ప్రారంభించారు. విజయవాడ నగరం 30వ డివిజన్‌లో రెండు వేల మంది వరద బాధితులకు 1500రూ.ల విలువ చేసే నిత్యావసర వస్తువులను ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీ కాంత్, ఎ మ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం తదితరులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు సిఎం చంద్రబాబునాయుడు తరహాలో కుప్పం ప్రజలు ముందుకు వచ్చి అండగా నిలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరపున వరద బాధితులను ఆదుకునేందుకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ముందుకు రావడం జరిగిందన్నారు.

కాగా కుప్పం తెదేపా తరపున వరద బాధితులకు దుప్పట్లు, టవళ్ళు, ప్లేట్లు, గ్లాసులు, సోపులు, బకెట్లు, ఇతర అవసరమైన సామగ్రిని కిట్ల రూపంలో పంపిణీ చేశారు.

కార్యక్రమాల్లో రాష్ట్ర నేత గోపీనాథ్, కుప్పం మండల తెదేపా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో ముఖ్యమంత్రి కార్యదర్శి



ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్నకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 14, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం ఏపి ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి దర్శనా నంతరం ఇఒ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేద పండితులు వేదాశీర్వచరనాలు పలికారు.

**- ఆలయాభివృద్ధికి లక్ష విరాళం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయాభివృద్ధికి ఆలయ ప్రధానార్చకులు ఎల్‌విఎస్ బద్రీనాథ్‌బాబు కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళాన్ని శనివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలనందించారు. వేదపండితులు వేదాశీర్వచరనాలు పలికారు.

**- ఆకట్టుకున్న హరికథాగానం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం హరికథాభాగవతార్ నెమ్మలూరు చంద్రశేఖర్ ప్రదర్శించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు భక్తితన్మయాలతో హరికథాగానాన్ని ఆద్యంతం వీక్షించి హర్షాతిరేకాలను వెల్లడించారు. ఇటువంటి కళా ప్రదర్శనలను అందించడానికి ఇఒ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ఈఒ చంద్రశేఖర్‌ను సన్మానించి దుర్గమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం మాట్లాడుతూ కళాకారులను కళలను భక్తులకు చేరువ చేయడానికి శ్రీ అమ్మవారి కళావేదికపై ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ హరికథాగానానికి తబలా తో లక్ష్మినారాయణ , హార్మోనియంతో వై అప్పారావులు సహకరించారు.

# వరద బాధితుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించిన తెలుగు జవాన్



**విజయవాడ క్రైం,సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఇండియా-చైనా సరిహద్దుల్లో గస్తీ కాస్తూ దేశ సేవలో ఉన్న జవాన్‌లు వరద భాధితుల గురించి తెలుసుకొని సహాయం చేయడానికి ముందుకు వచ్చిన విన్నూత్న విషయమిది. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడతో పాటు పట్టణంలో వరదలో అనేక ఇళ్ళులు నీట మునిగి చాలా నష్టం జరిగిందనే విషయం తెలుసుకున్న ఐటిబిపిఎఫ్(ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్‌లు చలించిపోయారు. వరద భాధితులకు సాయపడాలనే ఉద్దేశ్యంతో,సమాజం పట్ట తమకున్న సేవా భావాన్ని తెలియచేయడం కోసం తమ వంతు సహాయంతో రూ.30వేలను విరాళాలుగా సేకరించి భాధిత కుటుంబాలకు ఐటిబిపిఎఫ్ ఏఎస్ఐ హలవత్ నాగేశ్వరరావు(కూసుమంచి,ఖమ్మం జిల్లా)ద్వారా ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖర్‌బాబుకు వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు రూపేణా అందించారు. ఈ సందర్భంగా సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ వరద భాధితుల సహాయార్థం గొప్ప మనసుతో సమాజానికి తమ వంతుగా మేలు చేయాలనే ఉద్దేశ్యంతో విరాళం ఇచ్చిన ఐటిబిపిఎఫ్ తెలుగు జవాన్లకు హవలత్ నాగేశ్వరరావు ద్వారా అభినందనలు తెలిపారు.

## విద్యుత్ కేంద్రాలకే కొరత లేకుండా బొగ్గు

### సింగరేణి సిఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం తెలిపారు. ఇందుకు అనుగుణంగా రోజుకు 2 లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గును ఉత్పత్తి, రవాణా చేయల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ బొగ్గు తీసేందుకు వీలుగా భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇంకా నిల్వ ఉన్న నీటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు పంపులను వినియో గించాలని సూచించారు. ప్రధానంగా రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడం లో సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును అందించాల్సి న బాధ్యత ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు, ఉద్యోగులు లక్ష్యాలకు అనుగుణంగా బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. అదే సమ యంలో వర్షాల వల్ల గత మూడు నెలలో కోల్పోయిన ఉత్పత్తి నష్టాలను భర్తీ చేయాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అలాగే కొత్తగూడెంలోని వికెఒసికి తొలి దశ అటవీ అనుమతులు లభిం చినందున రానున్న రెడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో టైరు బరస్ట్ జరిగిన ఘటన**

**బంగారుపాళ్యం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో కొత్తపల్లికి సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ఐదు మందికి గాయాలయ్యాయి. కర్నాటక రాష్ట్రం దొడ్డబళ్ళాపురం నుండి తమిళనాడు రాష్ట్రంలోని కంచీపురంలో దైవ దర్శనానికి ఒక కుటుంబం ఇన్నోవా వాహనంలో బయలుదేరింది. ఈ ఇన్నోవా వాహనం బంగారుపాళ్యం మండలం కొత్తపల్లి వద్దకు వచ్చే సరికి ఇన్నోవా ముందు టైరు ఒక్కసారిగా పగలడంతో స్పీడుగా వెళ్తున్న ఇన్నోవా అదుపు తప్పింది. అదుపు తప్పిన ఇన్నోవా రహదారిపై వున్న డివైడర్‌ను స్పీడుగా వెళ్ళి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దొడ్డ బళ్ళాపురంకు చెందిన కెజి గంగరా జయ(56), కెఎన్ లక్ష్మీ(35)లు మృతి చెందారు. ఈ ప్రమాదంలో కె.జి.శ్రీనివాసమూర్తి(51), కెఎన్.తనూజ(36), కె.జి.సుచిత్ర(48'), ఎన్.ఉషా (32', కెజి ధరణి(22)లు గాయపడ్డారు. వీరిని ప్రథమ చికిత్స నిమిత్తం బంగారు పాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అక్కడి నుండి గాయపడిన వారిని కోలార్, బెంగళూరు ఆసుపత్రులకు తర లించారు. మృతి చెందిన ఇద్దరి మృతదేహా లను శవ పరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టాలివుడ్ నటి సమంతకు ఉమన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 17:** దక్షిణాది చలనచిత్రనటి సమంతా రూత్‌ప్రభుకు ప్రతిష్టాత్మక ఐఐఎఫ్ఎ అవార్డు లభించింది. సమంతను వుమన్ ఆఫ్‌ది ఇయర్ ఆవార్డుతో సత్కరించనున్నట్లు ఇండియన్ ఫిలిమ్ అకాడమీ ఉత్సవం అవార్డుల కమిటీ ప్రకటించింది. అబూ దాబిలోని యాస్ ఐలాండ్‌లో ఈనెల 27వ తేదీ జరిగే అవార్డులప్రధానోత్సవంలో సమంతకు ఈ పురస్కారం ప్రధానంచేస్తారని నిర్వాహకులు తెలిపారు. చలనచిత్ర రంగంలో సమంత సాధించిన అనితర సాధ్యమైన లక్ష్యాలకు గుర్తుగా ఈ అవార్డును బహూకరిస్తున్నట్లు ఐఐఫ్ కమిటీ ప్రకటించింది. దక్షిణాది చలనచిత్ర రంగాన్ని మొత్తం విశ్వవ్యాప్తంచేయడంలో ఐఐఫ్ఎ కీలకంగా పనిచేస్తోందని, తనను ఈ అవార్డుకు ఎంపికచేయడం ఎంతో ఆనందంగా ఉందని తాను ఎంతో థ్రిల్ ఫీలవుతున్నట్లు ఆమె చెప్పారు. అయితే తనహద్దులు బాధ్యతలను కూడా ఈ అవార్డు గుర్తు చేస్తుందని, మరింతగా బాధ్యతాయుతంగా వ్యవహ రిస్తూ చలనచిత్ర రంగంలో మరింత ముందుకు వెళ్లాలన్నదే తన లక్ష్యమని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆమె నటించిన సిటాడెల్, హనీబన్నీ, బంగారం రెడీ అవుతున్నాయి.

# వడ్ల టెండర్లలో రూ.750కోట్ల కుంభకోణం

**నిధులను స్వాహా చేసే ప్రయత్నం**
**ఇప్పటికే భారీ నష్టాల్లో సివిల్ సప్లై కార్పొరేషన్**
**సిబిఐ విచారణ చేయాలని బిజెపి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని బిజెపి ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిలిచిన దాదాపు 35లక్షల టన్నుల వడ్ల టెండర్‌లలో పారదర్శకత లోపించిందని, ఇందులో దాదాపు రూ.750కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని ఆరోపించారు. టెండర్ల ప్రక్రియ నిర్వహించిన విధానమే ఈ అనుమానాలకు కారణమన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొన్నవారికి వేల కోట్ల రూపాయల సామర్థం ఉండాలని నిబంధనలు విధించి, తమ అనుయాయలకు మాత్రమే అవకాశం దక్కేలా చేశారన్నారు. ఎక్కువ మంది బిడ్డింగ్‌లో పాల్గొంటే వాళ్ల అక్రమాలకు అవకాశ ముండదని, నిబంధనలు విధించి చాలామంది మిల్లర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా చేశరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సి న వడ్ల కొనుగోలు టెండర్లను తక్కువ ధరకే బిడ్డర్లకు అప్పగించి, వేల కోట్ల రూపాయలను అక్రమాలకు, అవకతవకలకు కారణమైందన్నారు.

90 రోజుల్లో 35లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను రూ.7250కోట్ల ప్రభుత్వం ఖజానాకు చెల్లించి, మిల్లర్ల దగ్గర నుంచి తీసుకెళ్తామన్న బిడ్డర్లపై శనివారం నాటికి గడువు దాటిపోయిందని, గడువు దాటిపోయినా ప్రభుత్వం బిడ్డర్లకు కనీసం పెనాల్టీలు ఎందుకు వేయలేకపో యిందని ప్రశ్నించారు. అదేవిధంగా కట్టినటువంటి డిపాజిట్‌ను ప్రభుత్వం ఎందుకు జప్తు చేయడం లేదన్నారు. మిల్లర్లంతా ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టి వడ్లు కొనుగోలు చేసిందో అంత వాళ్ల దగ్గరున్న స్టాక్‌కు డబ్బు చెల్లిస్తామన్న కూడా ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదన్నారు. 35లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు టెండర్‌పెడితే బిడ్డర్లు 90 రోజుల్లో రూ.7245 కోట్ల బిడ్డర్లకు ప్రభుత్వంకు చెల్లించి వడ్లను తీసుకెళ్లాల్సి ఉండగా, కానీ అలా జరగకుండా మిల్లర్ల దగ్గర నుంచి బిడ్డర్లు నేరుగా రూ.2230 కోట్లు చెల్లించి బిడ్డర్లు మిల్లర్లపై ఒత్తిచేసి కొందరు మిల్లర్ల దగ్గర ఇప్పటికే డబ్బులు వసూలు చేశారంటూ మండి పడ్డారు. అంటే క్వింటాలుకు రూ.227 చొప్పున టన్నుకు రూ.2270 బిడ్డర్‌లు మిల్లర్ల దగ్గర నుంచి అదనంగా వసూలుచేశారన్నారు. ఈ అదనంగా వసూలు చేసిన డబ్బు ఎక్కడి వెళ్లిందన్నారు. 2024-25 ఖరీఫ్‌లో దాదాపు 75లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అందకే గోదాంలను ఖాళీ చేసేందుకు టెండర్ల ద్వారా వడ్లు అమ్మినట్లు చెబుతున్న ప్రభుత్వ మాటాల్లో చిత్తశుద్ధి లేదన్నారు. బిడ్డర్లు దక్కించుకున్న వ్యక్తులు ఇప్పటి వరకు కనీసం 10లక్షల టన్నుల ధాన్యం కూడా లిప్ట చేయలేదన్నారు.

2023-24 ఖరీఫ్‌లో కొన్నటువంటి 30లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ 2023-24 రబీలో కొన్నటువంటి 40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో గోదాంలు నిండుగా ఉన్నాయన్నారు. మరి త్వరలో 75లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారన్నారు. ఒకవేళ బిడ్డర్లు వెంటనే మిల్లర్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రాబోయే పంట మళ్లీ రోడ్డు పాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు.

అంతేకాకుండా క్వింటాలుకు 2007 రూపాయలు చొప్పున కొన్న బిడ్డరు, ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్‌తో కలిపి ధర పెరగనుండడంతో ఈ వడ్లను ఈ సైక్లింగ్ చేసే అవకాశం ఉందన్నారు. ఒకవేళ అదే జరిగితే అది మరో పెద్ద కుంభకోణానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే వేల కోట్ల నష్టాలో ఉన్న సివిల్ సప్లై కార్పోరేషన్ దాదాపు 55 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని గుర్తుచేశారు. పారదర్శకత లేని ప్రభుత్వ నిర్ణయాలతో కార్పోరేషన్ పూర్తిగా అథ పాతాళానికి పోవడం ఖాయమన్నారు.

రాష్ట్రంలో వడ్ల కొనుగోలు టెండర్లలో జరిగినటువంటి అవకతవకలపై న్యాయ నిపుణులతో లోతుగా చర్చించి, పార్టీ అనుమతితతో గవర్నర్ దృష్టి తీసుకెళ్తామని, అదేవిధంగా సిబిఐ, ఈడికి ఫిర్యాదు చేయడానికి బిజెపి నిర్ణయం తీసుకుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నేతలు సంగప్ప, విఠల్, మురళీధర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
7 | 15 సెప్టెంబర్ 2024 | ఆదివారం



# సత్యదేవుని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**అన్నవరం శంఖవరం సెప్టెంబరు 14 ప్రభాతవార్త**

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన వీరికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు .దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వాదం అందజేయగా కార్య నిర్వహణ అధికారి రామచంద్ర మోహన్ స్వామి వారి చిత్రపటాన్ని స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణారావు, సూపరింటెంట్ కంచి మూర్తి, ఏపీఆర్ఓ గణపతి, ఆర్ ఐ భాస్కర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# నవరాత్రి పూజలు అందుకుంటున్న వరసిద్ధి వినాయకుడు

## ఆలయంలో నేడు అన్నదానం - సోమవారం స్వామివారి నిమజ్జనం



**శంఖవరం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

గణపతి నవరాత్రి మహోత్సవాలు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరుగుతుంది గ్రామాల్లోని నిత్య ఆలయాల వద్ద పలుకూడాల్లో తాత్కాలిక శిబిరాల్లో నెలకొల్పిన వినాయకుని ప్రతిమల వద్ద నిర్వాహకులు స్వామివారికి నిత్యం పూజలు నైవేద్యాలు సమర్పించడం జరుగుతుంది . మండలంలోని కత్తిపూడి లో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల వరసిద్ధి వినాయక ఆలయం వద్ద శనివారం సాయంత్రం గంగాధర్ మాట్లాడుతూ ఆలయంలో ఈ ఏడాది గణపతి నవరాత్రులను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని, మట్టి గణపతిని నెలకొల్పి తొమ్మిది రోజులు పాటు తొమ్మిది దంపతులచే పూజ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు తొమ్మిది రోజులు 9 భజన సమాజాలుచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఆలయంలో భక్తి పాటలు మాత్రమే వేయడం జరుగుతుందన్నార. శ్రీ బాల షణ్ముఖ యువ సైన్యం సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నేడు ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు .నిమర్జనం కూడా సాంప్రదాయబద్ధంగా కోలాటం భజన నిర్వహిస్తూ ఊరేగింపు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం పూజారి వేమకోటి త్రినాధ శర్మ చేతుల మీదుగా కేలంగి అను, గ్రీష్మ లచే పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వార్త దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందన సర్వవరంలో కదిలిన పంచాయతీ యంత్రాంగం...

## ఆదనపు సిబ్బందితో కార్యదర్శి పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్


పారిశుధ్యం.. పరమ చెత్త





**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 14(ప్రభాతవార్త):**

"పారిశుధ్యం పరమ చెత్త" అను శీర్షికన శనివారం వార్త జాతీయ దినపత్రికలో వచ్చిన కథనానికి విశేష స్పందన వచ్చింది. కాకినాడ రూరల్ మండల పరిధిలోని సర్పవరం గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్యం పై శనివారం అప్రమత్తమైంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి జి గోపాలకృష్ణ హుటా హుటీన అదనపు సిబ్బందితో గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎస్సీ పేటలో డ్రైన్లు లో సిల్ట్, పూడికతీత తీయించారు. మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ కొట్టించారు. దోమల నియంత్రణకు మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా సెక్రటరీ గోపాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు ప్లాస్టిక్, పాలిథిన్ కవర్లను ఎట్టి పరిస్థితు ల్లోనూ ఉపయోగించవద్దని కోరారు.

# రత్నగిరిపై స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగస్వామ్యం కండి

## ఈవో కే రామచంద్ర మోహన్




**అన్నవరం /శంఖవరం సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 17 నుండి వచ్చేనెల రెండు వరకు నిర్వహించే స్వచ్ఛత వక్షోత్సవాల్లో ప్రతి ఒక్క ఉద్యోగి భాగస్వామ్యం అవ్వాలని దేవస్థానం ఈవో కె రామచంద్ర మోహన్ పిలుపునిచ్చారు స్వచ్ఛభారత్ లో భాగంగా శనివారం ఈవో తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో దేవస్థానంలో 15 రోజులు పాటు బాబు స్వచ్ఛత శంకర్ స్వచ్ఛత విధానంలో నిర్వహించే అంశాలపై ఎప్పుడు ఎక్కడ విధంగా విధంగా చేయవలసిన ప్రణాళికలు తో కూడిన కార్యాచరణ అధికారులకు సూచించారు దేవస్థానంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే కొండకు విచ్చేసిన భక్తులకు ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందన్నారు అందుకు అనుగుణంగా ఈ 15 రోజులు రహదారులు బిల్డింగులు గార్డెన్లో జంగిల్ క్లియరెన్స్ వంటి స్వచ్ఛత పనులను ఒక్కొక ప్రదేశం రెండు రోజులు నిర్వహించి ఆఖరి రోజున గాంధీ జయంతి నాడు పెద్ద ఎత్తున మొక్కలు నాటి వనమహత్సవంగా ఉండే విధంగా బాధ్యతాయుతంగా మెలగాలని ఈ సందర్భంగా అధికారులను ఈవో కే రామచంద్ర మోహన్ ఆదేశించారు

# నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక ప్రారంభం

## చెక్కు అందించిన ఎమ్మెల్యే నెహ్రూ దంపతులు

### -ఫౌండేషన్ కు 5 లక్షల విరాళం ప్రకటించిన కోర్పు సాయి తేజ



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కాకి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేద ఆడబిడ్డకు పెళ్ళికానుక కార్యక్రమాన్ని జగ్గంపేట మండలం జే కొత్తూరు గ్రామంలో వీరవాణి, లోవరాజు వివాహ వేడుకలు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి దంపతుల చేతుల మీదుగా నూతన దంపతులకు 20 వేల రూపాయల చెక్కును అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో నేను గ్రామాల్లో తిరిగేటప్పుడు ప్రజలకు పెళ్ళికానుక ప్రకటించడం జరిగిందని సెప్టెంబర్ 14వ తేదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉండి జగ్గంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో ఏ గ్రామంలో అయినా ఆధార్ కార్డు కలిగి ఉన్న పేద ఇంటి ఆడబిడ్డలకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని దీనికి వధువుకు 18 సంవత్సరాలు పూర్తయి ఉండాలని వరుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఆడబిడ్డకు ఈ పథకం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ పెళ్లి వేడుక వేదిక పైనే జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 5 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు తెలుగుదేశం పార్టీ జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విజ్ఞానదాయకంగా ముగిసిన ఆదిత్య వేద 2కె 24




**గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో నిర్వహించిన జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ వేద – 2కె 24 లో భావి ఇంజినీర్లు సృజనకు పదును పెట్టి తయారు చేసిన పలు ఆవిష్కరణలు అబ్బురపరిచే విధంగా విజ్ఞానదాయకంగా ఉన్నాయి.ప్రపంచంలో ఏ చోట నుండైనా మీ ఇంటి లో గల ఫ్యాన్,బల్బ్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు ఆపరేట్ చేసే విధంగా విద్యార్థులు తయారుచేసిన ఆవిష్కరణ, రానున్న రోజుల్లో మానవ వనరుల స్థానంలో రోబోలను వినియోగించు ఆవశ్యకతను రోబోల ఆవిష్కరణతో వివరించడం విజ్ఞానం అనేది అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలి అనే దృక్పథంతో ఆటో బ్రెయిలీ ప్రింటర్ ఆవిష్కరణతో కేవలం 6 బటన్ లను వినియోగించి ఏ భాషలో నైనా ఈజీగా టైప్ చేసే మెషిన్ ఆవిష్కరణ తదితర నూతన అభివృద్ధి పరిచిన ప్రాజెక్ట్ లో ఆదిత్య వేద 2కె 24 ఎంతో విజ్ఞానదాయకంగా ముగిసింది.రాష్ట్ర నలుమూలల నుంచి 305 కళాశాలల నుంచి వచ్చిన 8073 మంది భావి ఇంజినీర్లు రూపొందించిన ఆవిష్కరణలు అబ్బురపరిచే విధంగా ఉన్నాయి.మొత్తం 10 బ్రాంచ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన పేపర్,ప్రాజెక్ట్,పోస్టర్ ప్రజెంటేషన్ లు ను పరిశీలించి వాటిలో అత్యుత్తమ వాటికి ప్రథమ ద్వితీయ,తృతీయ బహుమతులు గా నగదు బహుమతులు 2000/- 1500/-, 1000/- ప్రశంసా పత్రం,జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ట్రెజర్ హంట్ ,క్విజ్,తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వేద ఉత్సాహపూరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా,మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో. వైస్ ఛాన్సలర్ అకడమిక్ డా. ఎస్. రమాశ్రీ,రిజిస్ట్రార్ డా. జి. సురేష్,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. రమేష్ ఆదిరెడ్డి, వేద 2కె 24 కో.ఆర్డినేటర్ వి. సత్యనారాయణ, వివిధ విభాగాల డీన్ లు విభాగాధిపతులు పాల్గొన్నారు.

# అజాగ్రత్త వహిస్తే అనారోగ్యమే..

## మెడ్ యునైటెడ్ కార్డియాలజిస్ట్ గురుకిరణ్.. - అంబాజీపేటలో మెడ్ యునైటెడ్ ఉచిత వైద్య శిబిరం..



**అంబాజీపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త..**

సమయపాలన లేని ఆహారపు అలవాట్లు, నిద్రలేమి వలన హృద్రోగాల సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని అజాగ్రత్త వహించకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అమలాపురం మెడ్ యునైటెడ్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గురు కిరణ్ పేర్కొన్నారు. మండలంలోని అంబాజీపేట పెద్దవీధిలో ఉన్న అంజుమనే ఇందాదుల్ ముస్లిమీన్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో మసీదు సమీపంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో కార్డియాలజీ,గ్యాస్ట్రో ఎంట్రాలజీ, సాధారణ, ఎముకల, కంటి, న్యూరాలజీ, స్త్రీల, కంటి విభాగాలలో సుమారు 4 వందల మందికి వైద్య సేవలు అందించారు.కార్డియాలజీ విభాగంలో డాక్టర్ గురు కిరణ్,గ్యాస్ట్రో ఎంట్రాలజీ లో డాక్టర్ కె.పి.ఆర్.కిషోర్, సాధారణ విభాగంలో డాక్టర్ జాయ్ సన్, ఎముకల విభాగంలో డాక్టర్ కీర్తి,స్త్రీల విభాగంలో డాక్టర్ సింధూజ,కంటి విభాగంలో డాక్టర్ సిద్దిక్,న్యూరో ఫిజీషియన్ విభాగంలో డాక్టర్ రామ్ అభిషేక్,న్యూరో సర్జన్ డాక్టర్ రఘురాం లు పాల్గొని వైద్య సేవలు అందించారు.అవసరమైన వారికి ఈ.సి.జీ,ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డియాలజీ విభాగంలో ఒకరిని, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగంలో ఒకరిని,కంటి విభాగంలో 30 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మరో 30 మందికి మరిన్ని మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలని,అనంతరం వీరిలో ఎంతమందికి ఆపరేషన్ లు,బైపాస్ సర్జరీలు,స్టెంట్ లు అవసరమవుతాయో తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లి మీన్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ,సభ్యులు డాక్టర్ సూరజ్,యూనిస్,ఎండీ ఇస్మాయిల్,ఎండీ ఇబ్రహీం,కరీ ముల్లా,అహ్మద్,ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నా నీడ్ కోర్సులో వెటర్నరీలో ప్రథమ స్థానం సాధించిన తన్మయి



**యానం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం నా నీడ్ కోర్సులో వెటర్నరీలో ఇందుగుల తన్మయి ప్రథమ స్థానం సాధించింది. పుదుచ్చేరి రాష్ట్ర స్థాయిలో నా నీడ్ కోర్సులో రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వెటర్నరీ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ లో యానం విద్యార్థిని ఇందుగుల తన్మయి 98.447 మార్కులతో స్కోర్ చేసింది. రాష్ట్రస్థాయిలో తన్మయి మొదటి స్థానం సాధించడం పట్ల తల్లిదండ్రులు ఇందుగుల కృష్ణమోహన్ ఆనందం వ్యక్తం చేశారు.

## వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి..



**అయినవిల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త :**
ప్రసిద్ధి చెందిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సతీ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. గణపతి నవరాత్రుల నేపథ్యంలో అయినవిల్లి గణనాథుని కేంద్ర సహాయమంత్రి ప్రత్యేక చండీయాగం, అభిషేకం మరియు పూజలు నిర్వహించారు. అయినవిల్లి వినాయకుడి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మకు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, వేద పండితులు మేళ తాళాలు వాయిద్యాల నడుమ కేంద్ర మంత్రికి ఘనస్వాగతం పలికారు. సాంప్రదాయ వస్త్రధారణతో మంత్రి స్వామిని దర్శించుకుని యాగం నిర్వహించారు. ఆలయ పండితులు వేద ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటాన్ని కేంద్ర మంత్రివర్యులకు అందించారు ప్రత్యేక పూజలు, యాగంలో పాల్గొన్నందుకు విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రికి అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు..

## కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస్ వర్మ ని కలిసిన రైల్వే సాధన సమితి...



**అయినవిల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**
వినాయకుని దర్శనార్థం అయినవిల్లి గ్రామం విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ సహాయ మంత్రి ని రైల్వే సాధన సమితి సభ్యులు కలిశారు. కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పనులను గురించి వివరించి అనంతరం ఆయనకు వినతి పత్రాన్ని కోనసీమ రైల్వే సాధన సమితి ప్రతినిధులు అందజేశారు. కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ వీలైనంత తొందరగా కార్యరూపం దాల్చే విధంగా ప్రయత్నించాలని మంత్రిని సాధన సమితి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కోనసీమ రైల్వే సాధన సమితి ప్రతినిధులు కల్వకొలను తాతాజీ, ఆర్.వి నాయుడు, వై వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖను పునర్వ్యవస్థీకరణ చేయడంపై హర్షం..

### - చంద్రబాబు చిత్ర పటానికి పాలభిషేకం.




**కొత్తపేట టౌన్ సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త )**
గత ప్రభుత్వం హయాంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్) గా మార్చిన ఎక్సైజ్ శాఖను తిరిగి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చేయడంపై అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో శనివారం కొత్తపేట సెబ్ స్టేషన్ వద్ద పాత బోర్డు తొలగించి కొత్తగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ బోర్డు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సి.హెచ్.వెంకట కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నూతనంగా చేసిన మార్పు కనుగుణంగా కార్యాలయం వద్ద నేమ్ బోర్డు మార్చడం జరిగిందని,తమ కు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న సమారాధనలు, లడ్డు వేలం పాటలు, నిమజ్జనాలు..



**అంబాజీపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త..**
మండలంలో ఏ గ్రామం, ఏ వీధికి వెళ్ళిన గణపతి నామస్మరణతో వరసిద్ధి వినాయకుని దేవాలయాలు, మండపాలు మార్మోగుతున్నాయి. గణపతి నవరాత్రుల సందర్భంగా అంబాజీపేట మండలంలో ఆయా గ్రామాల్లో నెలకొల్పిన గణేష్ ఆలయాలు, మండపాల వద్ద శనివారం భారీ అన్నసమారాధనలు, లడ్డు వేలం పాటలు నిర్వహించారు.స్థానిక కొర్లపాటివారిపాలెంలో బాల గణపతి మండపం వద్ద భారీ అన్న సమారాధన చేపట్టారు. అనంతరం స్వామివారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమకూర్చిన లడ్డూను స్థానిక భక్తులు కలిగినీడి రఘు, చిన్నాలు రూ.16,100లకు వేలం పాటలో దక్కించుకున్నారు.

**గణేష్ నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి.. సిఐ భీమరాజు..**

గణపతి నవరాత్రులు తుది దశకు చేరుకున్న తరుణంలో చేపట్టే నిమజ్జనా కార్యక్రమంలో జాగ్రత్తలు పాటించాలని పి.గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. భీమరాజు సూచించారు. కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ బాలగణపతి మండపం వద్ద శనివారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సీఐ భీమరాజు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సంప్రదాయబద్ధంగా గణేష్ నిమజ్జనా కార్యక్రమాల్ని నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. ఆయనతోపాటు అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవి, స్థానికులు రవణం రాము, కొర్లపాటి గోపి,మైపాల తాతాజీ,సుంకర పేరయ్య నాయుడు, కొర్లపాటి ఢిల్లీ, కొప్పినీడి ఈశ్వరరావు,వీరా సతీష్, వంగా సతీష్, కొర్లపాటి బాబి,రవణం విజయ్,అరిగెల శివ కళ్యాణ్ పళ్ళ భాను, పళ్ళ రాజు, నందెపు రాజు,వీరా వీరబాబు, నందెపు మంగరాజు, సుదాబత్తుల రమేష్, పళ్ళ కుమార్ సాయి మణికంఠ, ఇళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### సర్పంచ్ బేబీరాణి..



**అంబాజీపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త..**
ప్రస్తుత వాతావరణంలో టైఫాయిడ్,డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కోట బేబిరాణి అన్నారు. మండలంలోని చిరతపూడి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆమె శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బేబిరాణి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, నివాస ప్రాంతాల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్,వార్డు సభ్యులు పచ్చిపాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

### -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**
ఏలేరు వరదలతో అతలాకుతలమైన కిర్లంపూడి మండలం వేలంక, ముక్కోలు, వీరవారం గ్రామాల్లో వరద బాధితులకు 25 కేజీల బియ్యం, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పామాయిల్, పంచదార కిట్లను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కిర్లంపూడి తహశీల్దార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలేరు వరద బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాజుపాలెం రావడం వెంటనే బాధితులకు ఆపన్న హస్తం అందించడం జరిగిందని అందులో భాగంగా ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించడమే కాకుండా వరద ఉన్న నాలుగు రోజులు భోజనాలు కూడా పెట్టడం జరిగిందన్నారు. ప్రతి వ్యక్తికి జత బట్టలు నాలుగు రోజులుగా వరదలో ఉన్న ఇళ్లకు 10,000 వరదల్లో పంట నష్టపోయిన రైతులకు హెక్టారు్కు 25 వేల రూపాయలు అందించేందుకు చంద్రబాబు నాయుడు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, వీరం రెడ్డి కాశి బాబు, చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కంచుమర్తి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానదాయకంగా పోలీటెక్ ఫెస్ట్ - 2K24

**గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**
సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేద టెక్ ఫెస్ట్ నేటితో ముగిసింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ప్రిన్సిపాల్ ఎస్ టి వి ఎస్ కుమార్ మాట్లాడుతూ వివిధ విభాగాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. ఈ పోలిటెక్ ఫెస్ట్ కి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు వెయ్యి మంది విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు.




## భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు గణిత చదరంతో శుభాకాంక్షలు

### -తోటకూర సాయి వంశీ



| | | | |
|---|---|---|---|
| 47 | 33 | 44 | 39 |
| 43 | 40 | 46 | 34 |
| 37 | 42 | 35 | 49 |
| 36 | 48 | 38 | 41 |

**గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**
మోక్షగుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ు ఏప్రిల్ 12, 1962), భారతదేశం గర్వించదగ్గ ఇంజనీరు,పండితుడు, రాజనీతిజ్ఞుడు. మైసూరు సంస్థానానికి 1912 నుంచి 1918 దివానుగా పనిచేశాడు. 1955లో ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నలభించింది.అతను ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించాడు. భారతదేశంలో ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15 ను ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారు.మైసూరు లో గల ఆనకట్ట కృష్ణరాజ సాగర్ కు అతను చీఫ్ ఇంజనీర్ గా పనిచేశాడు.హైదరాబాద్ ను మూసీ నది వరదల నుండి రక్షించడానికి పథకాలు రూపొందించారు. ఆయన 163 వ జయంతి పురస్కరించుకుని సామర్లకోట పట్టణానికి చెందిన ప్రముఖ గణితావధాని, బెంగళూరు ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ కెప్ జెమిని ఉద్యోగి తోటకూర సాయి వంశీ గణిత చదరం తో శుభాకాంక్షలు తెలిపి తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ చదరం లో అడ్డు వరుసలు మొత్తం,నిలువ వరుసల మొత్తం కర్ణాల మొత్తం ఇలా పలు విధాలుగా ఎటు కూడిన 163 వచ్చే విధంగా చదరం రూపొందించడం అభినందనీయం.

## ఏలేరు వరద ముంపు గ్రామాల్లో వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

### -జిల్లా వైద్యాధికారి కలిసిన తుమ్మలపల్లి



**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**
ఏలేరు వరదల ప్రభావంతో ముంపుకు గురైన కిర్లంపూడి మండలం రాజుపాలెం, ముక్కొల్లు,వీరవరం,ఎస్.తిమ్మాపురం,రామచంద్రపురం, గోనేడ, పాలెం, శృంగారాయనిపాలెం, భూపాలపట్నం రామకృష్ణాపురం గ్రామాలలో అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంది కాబట్టి మండలంలో అన్ని గ్రామాలలో మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కోరారు.మండలంలో ఉన్న వైద్య ఆరోగ్య అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయా గ్రామాల లో ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వైద్య సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉండేలా చూడాలని ప్రతి గ్రామంలో శానిటేషన్ జరిగేటట్టు చూడాలని కోరారు. ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేస్తూ ఆయా గ్రామాలలో అంటువ్యాధులు ప్రభలకుండా ఉండేలా చూడాలని కోరారు..

## పల్లకడియంలో వృద్ధ దంపతులు మృతి

### -పొరపాటున క్రిమిసంహారక గుళికలు సేవించి మృతి



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):**
తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం పల్లకడియం గ్రామంలో వృద్ధ దంపతులు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.రాజానగరం ఎస్ఐ మనోహర్ తెలిపిన వివరాలు ప్రకారం. గ్రామానికి చెందిన వెలుచూరి గోవింద్(75) అప్పాయమ్మ (64) ఇంటి ఆవరణంలో ఒక కోతి పొలాలకు ఉపయోగించు క్రిమి సంహారక గుళికల మందు ప్యాకెట్ పడేసింది.సరిగా కళ్ళు కనిపించని అప్పాయమ్మ అది టీ పొడి ప్యాకెట్ అనుకుని శుక్రవారం ఉదయం పాలల్లో వేసి కాచి తన భర్త తో పాటు టీ అనుకుని పొరపాటున ఇద్దరు సేవించారు.కొద్దిసేపటికి గోవింద్, అప్పాయమ్మ నోటి నుండి నురగలు, వాంతులు కావడంతో స్థానికులు చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వృద్ధ దంపతులు మృతి చెందారు.రాజానగరం ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.వృద్ధ దంపతుల మృతితో పల్ల కడియంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి ఉత్సవాలు

### శాస్త్రోక్తంగా దూర్వ యగ్మ పూజ



**రావులపాలెం, సెప్టెంబరు 14 (ప్రభాతవార్త) :** రావులపాలెం కోనసీమ ముఖద్వారం అమలాపురం రోడ్డులో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ గణపతి మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 8వ రోజు శనివారం రాత్రి అర్చకులు గోదావరి నాగ సర్వ భద్ర శర్మ బ్రహ్మత్వంలో విశేషంగా 12 రకాల ప్రసాదాలతో దూర్వ యగ్మ పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గత 18 ఏళ్లుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు విక్టరీ భద్రీ, శీలం శ్రీనివాస్, పాలూరి వెంకటేశ్వరరావు (బుజ్జి) తెలిపారు. 19వ తేదీన నిమజ్జనోత్సవం, 25వ తేదీన అన్న సమారాధన కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

అపమృత్యు దోషాలకు వేద పఠనం అమృతం..

## ప్రముఖ వేదపండితులు విష్ణుభట్ల ఆంజనేయ చయనులు..





**అంబాజీపేట,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త..**
మారుతున్న కాల ప్రభావంతో ప్రజలు అపమృత్యు దోషాలతో కాలం చేస్తున్నారని వారికి వేద పఠనం అమృతంలా పనిచేస్తుందని తెనాలికి చెందిన ప్రముఖ వేదపండితులు విష్ణుభట్ల ఆంజనేయ చయనులు అన్నారు. మండలంలోని గంగలకుర్రులో జయంతి భాస్కరసుబ్రహ్మణ్యం తన తండ్రి నరసింహమూర్తి జ్ఞాపకార్థంగా ప్రతి ఏటా నిర్వహిస్తున్న 23వ వేదశాస్త్ర విద్వత్ సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ యజుర్వేదానికి చెందిన 150 మంది రుగ్వేద, అధ్వరణ వేద, సామవేదానికి చెందిన వేద పండితులు నిర్వహించిన వేద ఘోషతో గంగలకుర్రు గ్రామం దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమం చేస్తే ఎంత ఫలితం లభిస్తుందో వేద స్వస్తి విన్నట్లయితే సామాన్యులకు సైతం పూర్తి ఫలితం లభిస్తుందన్నారు. వేద రక్షణ గావిస్తున్న సుబ్రహ్మణ్యం కుటుంబానికి వేద పురుషుని ఆశీస్సులు ఎళ్లవేళలా లభిస్తాయన్నారు. ఈ వేద సభలో శ్రీపాద మాణిక్యావధాన ఘనాపాఠి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు పాల్గొన్నారు. తొలుత కర్రా దత్తు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వానాకాలం ఆనందంగా !



వానాకాలం.. వ్యాధుల కాలం కూడా. వర్షాకాలాన్ని ఆస్వాదించాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వైరస్‌లూ ఇతర రకాల సూక్ష్మక్రిములవల్ల ఇంట్లో చిన్న, పెద్ద అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇంటిల్లిపాది ఆరోగ్యాన్ని కాపాడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే.. వర్షాకాలం నీటి వనరులు కలుషితమవుతాయి. కాబట్టి నీటిద్వారా వచ్చే వ్యాధుల బారిన పడే ముప్పు ఎక్కువ. దీనివల్ల జ్వరంలాంటి సమస్యలూ వస్తాయి. నీటిని మరిగించి తాగడం మర్చిపోవద్దు. బయటకు వెళ్లినప్పుడు వెంట మంచినీటిని తీసుకువెళ్లి.

★ వాతావరణం చల్లగా ఉండటే.. వేడివేడిగా ఏదైనా తినాలనిపిస్తుంది. ఈ సమయంలో బయట ఆహారాన్ని అస్సలు తినొద్దు. బహిరంగంగా ఉంచే ఆహార పదార్థాలమీద చెడు బ్యాక్టీరియా పెద్ద మొత్తంలో చేరుతుంది. అవి తింటే అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.

★. దోమల సంతానోత్పత్తికి ఇది అనుకూల సమయం. ఇంట్లో మూలలు లేని నీటి నిల్వలు, ఇంటి చుట్టూ నీటి గుంతలు లేకుండా చేసుకోవాలి.

★ పండ్లు, కూరగాయలపై ఈ సీజన్లో వివిధ రకాల సూక్ష్మక్రీములు వృద్ధి చెందుతాయి. కాబట్టి ఇంటికి తెచ్చిన వాటిని మంచినీటితో లేదంటే గోరువెచ్చని నీటితో ఉప్పువేసి శుభ్రపరిచి తీసుకోండి.

★. ఫ్లూ, జలుబు నుంచి రక్షించుకోవాలంటే 7–8 గంటలు నిద్రపోవాలి.

★. వర్షం అనగానే వ్యాయామానికి బై చెప్పేస్తారు. కానీ వాకింగ్, స్కిప్పింగ్, యోగా, సైక్లింగ్.. మీకు ఏది వీలుటే అది చేయడం మర్చిపోవద్దు. వ్యాయామంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

★. బయట నుంచి వచ్చిన ప్రతిసారీ, భోజనానికి ముందు సబ్బుతో చేతులు తప్పనిసరిగా కడుక్కోవాలి.

★. బయటకు వెళ్లినప్పుడు రోజూ తడిచి అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. గొడుగు లేదా రెయిన్‌కోట్ వేసుకోవడం మర్చిపోవద్దు. □

# కేన్సర్‌పై అవగాహన కోసం నిధులు..




క్యాన్సర్ అనగానే వణికిపోతుంటారు చాలామంది. ఈ మహమ్మారితో ఇక బతకడం కొన్నాళ్లే అని తెలిస్తే.. రోజులు లెక్కపెడుతూ జీవితాన్ని నరకం చేసుకుంటారు. కానీ ప్రస్తుతం క్యాన్సర్‌తో పోరాడుతోన్న ఎమిలీ లాహే మాత్రం ప్రతి క్షణాన్నీ ఆస్వాదిస్తోంది. ఆమెకు సోకింది నయం కాని టర్మినల్ క్యాన్సర్. చికిత్సే లేని ఈ క్యాన్సర్‌తో గత ఐదేళ్లుగా పోరాడు తోన్న ఆమె.. తనచివరి రోజుల్ని నలుగురికీ ఉపయోగపడేలా చేయాలనుకుంది. ఈ క్రమంలోనే 'ఆస్ట్రేలియన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్' డిజైన్ చేసిన ఓ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషిస్తోందామె. దీని ద్వారా ఈ మహమ్మారిపై అవగాహన పెంచేందుకు నిధులు సమకూర్చుతోంది.

ప్రస్తుతం నా జీవితంలో ప్రతి క్షణం నాకు ఆ దేవుడిచ్చిన బహుమతే! అంటోన్న ఎమిలీ క్యాన్సర్ కథ ఎంతోమంది మనసుల్ని పిండేస్తోంది. అయితే గతం గురించి ఆలోచిస్తాం. లేదంటే భవిష్యత్తు ప్రణాళికలు వేసుకుంటాం.కానీ వర్తమానంలో జీవించే వాళ్లు చాలా తక్కువమంది ఉంటారు. ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లో నివసిస్తోన్న ఎమిలీ మూడో కోవకు చెందుతుంది. 2019కంటే ముందు వరకు ఆమె జీవితం అందర మ్మాయిల్లాగే హాయిగా సాగిపోయింది. ఆ సమయంలో ఆస్ట్రేలియా రక్షణ రంగంలో సభ్యురాలిగా ఉన్న ఆమె.. త్వరలోనే పెళ్లి చేసుకొని కొత్త కొత్త జీవితం ప్రారంభించాలను కుంది.కానీ అంతలోనే క్యాన్సర్‌తో తన జీవితం మలుపు తిరుగుతుందని ఊహించలేకపోయింది.

**క్యాన్సరా? అని ఆశ్చర్యపోయా !......** ఎమిలీకి నుంచే సైనసైటిస్ సమస్య ఉంది. దీనికి తోడు తీవ్రమైన తలనొప్పి కూడా వేధించేది. అయితే 2019లో ఈ రెండు సమస్యల కారణంగా ఎడమ కంటి చూపు కూడా కోల్పోయింది ఎమిలీ. దీంతో డాక్టర్‌ని సంప్రదించగా.. అసలు సమస్యేంటో తెలుసుకోవడానికి పలు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ క్రమంలోనే ఆమె సైనస్ పుర్రె ఎముకలో క్రికెట్ బంతి పరిమాణంలో ఉన్న కణితిని గుర్తించారు. అది క్యాన్సర్ కణితి. నట్ కార్సొనోమా/ టర్మినల్ క్యాన్సర్‌గా పిలిచే ఈ వ్యాధిని చికిత్స లేదు.. పైగా ఈ మహమ్మారి సోకిన వారు ఏడాదికి మించి బతకరు. తనకు ఇలాంటి ప్రాణాంతక వ్యాధి సోకిదని తెలుసుకున్నఎమిలీ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. ఇలాంటి ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలుసుకున్న ఎమిలీ ఒక్కసారిగా ఆశ్చర్యపోయింది. నాకు క్యాన్సర్ సోకిందని తెలిశాక ఆశ్చర్యపోయా.. ముందు నమ్మలేదు కూడా! ఎందుకంటే నేను పాటించిన జీవనశైలి అలాంటిది మరి! చిన్నతనం నుంచి ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలికి అధిక ప్రాధాన్యమిచ్చేదాన్ని రోజూ 5 నుంచి 10 కిలోమీటర్లు పరిగెత్తేదాన్ని. ఇంట్లో వండిన పోషకాహారమే తీసుకునేదాన్ని. కెరీర్‌లోనూ స్థిరపడ్డాను. ఇక పెళ్లి చేసుకొని కొత్త జీవితం ప్రారంభించడమే తరవాయి అనుకున్న తరుణంలో క్యాన్సర్ సోకిందన్న విషయం తెలిసింది. దీంతో నా కలలన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. అంటోంది ఎమిలీ.

**ఆ చికిత్సతో ఆయుష్షు పెరిగింది..** సాధారణంగా క్యాన్సర్ సోకిందంటే ఆయా దశల్ని బట్టి కీమోథెరపీ, రేడియోథెరపీ, శస్త్రచికిత్స వంటివి చేస్తారు వైద్యులు. కానీ ఎమిలీకి సోకిన టర్మినల్ క్యాన్సర్‌ను నయం చేసేందుకు ఎలాంటి చికిత్సలు లేవు. అయినా కీమో, రేడియో, ఇమ్యునో థెరపీలతో ఆమెకు చికిత్స అందించారు డాక్టర్లు. కానీ అవన్నీ విఫలమయ్యాయి. దాంతో ఆమెకు చికిత్స చేసే వైద్యులు అమెరికాలో అత్యాధునిక చికిత్సను అందించడానికి ప్రభుత్వ అనుమతి కోరారు. అయితే ఈ ప్రక్రియ కాస్త ఆలస్యమవడంతో ఎమిలీ ఆరోగ్యం మరింత క్షీణించింది. ఆపై అక్కడి ప్రభుత్వ సహకారంతోనే ఆమెకు చికిత్స అందిస్తున్నారు వైద్యులు. నిజానికి ఈ చికిత్సలతోనే తన ఆయుష్షు పెరిగిందంటోంది ఎమిలీ. 'ఈ క్యాన్సర్‌తో నాకు నెలల ఆయుష్షే మిలిగిందన్నారు డాక్టర్లు. కానీ ఆ తర్వాత వాళ్లిచ్చిన అత్యాధునిక చికిత్సల ఫలితంగానే నాకు ఐదేళ్ల ఆయుష్షు పెరిగింది. అసలు నేను ఇన్నేళ్లు బతుకుతానని అనుకోలేదు. అలాంటిది దేవుడిలా నన్ను కాపాడుతోన్న వైద్యులకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇప్పుడు నా జీవితంలో నేను అనుభవిస్తోన్న ప్రతి క్షణం నాకు దేవుడిచ్చిన బహుమతే! ఎందుకంటే క్యాన్సర్ సోకినప్పట్నుంచి నేటి దాకా..



నా జీవితం రేపో, మాపో, లేక ఓ వారమో అన్నట్లు అత్యంత బాధా కరంగా గడిపిన రోజులు చాలానే ఉన్నాయి. అందుకే సమయం గడిచే కొద్దీ.. ప్రతి రోజూ, ప్రతి క్షణం ఆమెకు బోనసే! అంటోంది క్యాన్సర్ వారియర్. రెండేళ్ల క్రితం తన ప్రియుడు జాసన్ గ్రెగ్‌సన్‌ను వివాహం చేసుకుంది ఎమిలీ. ఆపై మెల్‌బోర్న్‌లో ఓ ఇల్లు కూడా కొనుక్కోనిన తన సొంతింటి కలను నెరవేర్చుకుంది.

**వాళ్ల కోసం మూడు నిమిషాలు....** అయితే గత ఐదేళ్లుగా క్యాన్సర్‌తో పోరాటం చేస్తూ.. మరింత దృఢంగా మారిన ఎమిలీ.. ఈ ఆఖరి రోజుల్ని నలుగుతరికి ఉపయోగపడేలా చేయాలనుకుంది. ఇలా ఆమెలో ఉన్న ఈ ఆఖరి రోజుల్ని నలుగురికీ ఉపయోగపడేలా చేయాలనుకుంది. ఇలా ఆమెలో ఉన్న ఈ ఆత్మవిశ్వాసాన్ని, పాజిటివిటీని గుర్తించిన ఆస్ట్రేలియన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎసిఆర్ఎఫ్) అనే స్వచ్ఛంద సంస్థఎమిలీ కోసం టైమ్ టు లివ్ అనే ప్రత్యేక ప్రాజెక్ట్/ఎగ్జిబిషన్‌కు రూపకల్పన చేసింది. టర్మినల్ క్యాన్సర్‌పై సమాజంలో అవగాహన పెంచేందుకు, దీనిపై మరింత లోతుగా పరిశోధనలు చేసేందుకు నిధులు సమకూర్చే కార్యక్రమమిది. ఇందులో భాగంగా ఆసక్తి ఉన్న వారు ఎమిలీతో మూడు నిమిషాల సమయం గడపచ్చు. ఈ క్రమంలో ఎమిలీ జీవిత కథను, ఆమె క్యాన్సర్ అనుభవాల్ని ఒక తెరపై డాక్యుమెంటరీగా చూపిస్తారు. తాను కూడా తన అనుభవాల్ని పంచుకోవడం, ఆపై తనను కలవడానికి వచ్చిన విజిటర్స్‌కు క్యాన్సర్‌కు సంబంధించిన సందేహాలేమైనా ఉంటే తీర్చడం, తగిన సలహాల్విడం.. ఇలా ఈ మూడు నిమిషాల్లో క్యాన్సర్‌కు సంబంధించిన విలువైన సలహాలు, సూచనలు కూడా అందిస్తోంది ఎమిలీ. ఇలా ఈ మూడు నిమిషాల స్లాట్స్‌ని వేలం వేస్తూ నిధులు సమకూర్చుతోంది క్యాన్సర్ వారియర్. నన్ను కలవడానికి వచ్చిన వారితో నా అనుభవాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే ఈ మహమ్మారికి సంబంధించిన కనీస అవగాహనరర వాళ్లకు కల్పించడం, వాళ్లను ముందే అలర్ట్ చేయడం.. నాకు సంతృప్తినిస్తోంది. ఈ కార్యక్రమం విజయవంతమై క్యాన్సర్‌పై లోతైన పరిశోధనలకు కావాల్సిన డబ్బు సమకూరితే.. అంతకంటే నాకు కావాలినసందేముంటుంది? అంటూ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తోంది క్యాన్సర్ వారియర్. ఇలా ఓవైపు క్యాన్సర్ తనను కబళిస్తోన్నా.. నలుగురి కోసం ఎమిలీ పడే తాపత్రయం అందరినీ కంటతడి పెట్టిస్తోంది. ప్రస్తుతం ఆమె కథ సోషల్ మీడియాలో వైరలవుతోంది. చాలామంది ఆమె మరికొన్ని రోజులు బతకాలని కోరుకుంటూ ఎమోషనల్‌గా పోస్టులు పెడుతున్నారు. □

# మీది ఉంగాల జుట్టా !

ఉంగరాల జుట్టు నలుగురిలో మనల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. హడావుడిగా బయటకెళ్లేటప్పుడు చిన్న క్లిప్‌తోనే సహజసిద్ధమైన లుక్‌ని తెచ్చుకోవచ్చు. ఇలా ప్రయోజనాలెన్నో ఉన్నా చినుకుల్లో తడిచినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే పలు సమస్యలెదురై శిరోజాలు సహజ అందాన్ని కోల్పోతాయి. చినుకుల ప్రభావంతో శిరోజాలు తేమను కోల్పోతాయి. దీన్ని తిరిగి పొందాలంటే గోరువెచ్చని కొబ్బరి, ఆలివ్ నూనెల మిశ్రమంతో మసాజ్ చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేస్తే జుట్టుని మృదువుగా ఉంచుకో వచ్చు.



★. తలపై చేరిన దుమ్ముతో వర్షపునీరు కలిసి మాడుపై చుండ్రుగా మారుతుంది. దీంతో శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. క్లెన్సింగ్‌తో ఈ సమస్యను నివారించొచ్చు. దీన్నే హెయిర్ డిటాక్స్ అనొచ్చు. మూడొంతుల గోరువెచ్చని నీటికి ఒకవంతు బేకింగ్‌సోడా కలిపి మాడుకు రాసి మృదువుగా మసాజ్ చేసి, తలస్నానం చేస్తే చాలు. క్లెన్సింగ్ అవుతుంది. జుట్టూ పొడిబారదు.

★. తలస్నానం తర్వాత రెండు చెంచాల తేనె, నాలుగు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని తలకు పట్టించి, 20 నిమిషాల తర్వాత షాంపూతో తిరిగి తలను శుభ్రపరిస్తే చాలు. శిరోజాలకు పోషకాలు అందుతాయి. పొడిబారకుండా, మృదువుగా ఉంటాయి.

★. వేడి ఎక్కువగా ఉన్న నీటితో తలస్నానం చేస్తే శిరోజాల్లో తేమ దూరమై నిర్జీవంగా మారుతుంది. బదులుగా గోరువెచ్చని నీటి స్నానంన మంచిది. □

## దానిమ్మ జ్యూస్ కోసం..

ఎర్రటి దానిమ్మ గింజలు చూడ్డానికి భలే ఆకర్షణీయంగా ఉంటాయి కదా. తినడానికి రుచిగానూ ఉంటాయి. కానీ బలుచుకుని తినాలంటేనే ఎక్కడలేని నీరసం ముంచు కొస్తుంది. పోనీ మిక్సీలో వేసి జ్యూస్ తీసుకోవాలంటే జార్ సిద్ధం చేసుకోవాలి. సమయానికి కరెంటు లేకపోతే మరో ఇబ్బంది కానీ ఇలాంటి జ్యూసర్ ఒకటి ఉంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. గింజలనుదీంట్లో వేసి చేత్తో ఒత్తుతూ పైభాగాన్ని తిప్పితే చాలు



జ్యూస్ కింది పాత్రలోకి దిగుతుంది. తర్వాత దీన్ని సులువుగా శుభ్రం చేసుకోవచ్చు కూడా. □

# రుచుల పావ్ భాజీ

పావ్ అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌బాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే. వేడి వేడిగా పావ్‌భాజీ తింటుంటే ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా !

## జైన్ పావ్‌భాజీ..



**కావలసినవి:** కాశ్మీరీ మిర్చి–12, నూనె–టేబుల్ స్పూన్, వెన్న–మూడు చెంచాలు, జీలకర్ర–చెంచా, క్యాప్సికం ముక్కలు– అర కప్పు, టొమాటో ముక్కలు–రెండు కప్పులు, కారం–2 చెంచాలు, పావ్‌భాజీ మసాలా–ఒకటిన్నర చెంచా, ఉప్పు–తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు–ఒక కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు–అర కప్పు, బన్నులు–8, వేయించిన అప్పడాలు–8, నిమ్మరసం–చెంచా, **తయారీ:** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్లు,కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్ ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి. కడాయిలోరెండు చెంచాల వెన్న, పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసి రెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌భాజీ ...



**కావలసినవి :** నూనె–3 చెంచాలు, బంగాళదుంపలు–3, టొమాటోలు–5, క్యారెట్–1, బీన్స్–6, ఉల్లిపాయలు–2, పచ్చిమర్చి–3, క్యాప్సికం–1, కాశ్మీరీ చిల్లీ పొడర్–2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్–చెంచా చొప్పున, ఉప్పు– తగినంత, పసుపు–అర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా–ెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు–8, చీజ్–కప్పు, నెయ్యి–2 చెంచాలు,కొత్తిమీర తరుగు–అరకప్పు

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు,క్యారెట్ బీన్స్‌లను కడిగి ముక్కలు కోసి ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి, గరం మసాలా, పావ్‌భాజీ మసాలా,కొన్ని నీళ్లు వేసి కలియతిప్పి మగ్గనివ్వాలి. కొత్తిమీర, చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## ముంబై పావ్‌భాజీ..



**కావలసినవి :** బన్నులు–8, వెల్లుల్లి ముక్కలు–2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో,క్యాబేజ్, పచ్చి బఠాణీలు– ఒక కప్పు చొప్పున, క్యాప్సికం–అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్–2 కప్పులు, బంగాళదుంపలు–4, పావ్‌భాజీ మసాలా–3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద–చెంచా, నిమ్మరసం–చెంచా, వెన్న–2 చెంచాలు, కొత్తిమీర తరుగు–పావు కప్పు, ఉప్పు–తగినంత నూనె– అరకప్పు.

**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫవర్ , క్యాబేజ్, పచ్చి బఠాణీలు, బంగాళదుంప ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసికలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంగా తినే ముంబై రకం ఇది.

## పనీర్ పావ్‌భాజీ ..



**కావలసినవి :** బన్నులు–8, బంగాళదుపంలు–3, టొమాటోలు–4, ఉల్లిపాయలు–2, పనీర్–కప్పు, ఉప్పు–కొద్దిగా,అ ల్లం వెల్లుల్లి ముద్ద–చెంచా, కారం–చెంచా, పసుపు–అరచెంచా, నెయ్యి, కసూనతరి మెంతి,, పావ్‌భాజీ మసాలా–2 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు–అర కప్పు, నిమ్మరసం–చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్దిగా నెయ్యి వేసి అందులో టొమాటో ముక్కలు, పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అరకప్పు నీళ్లు పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా, కస్తూరి మెంతి వేసి కలియతిపానపలి. చరివర్లో పనీర్ నెయ్యి, ఉల్లి, కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌భాజీ



**కావలసినవి :** బన్నులు–6, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లి కాడల తరుగు, పచ్చి బఠాణీలు–అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు– 2 చెంచాలు, బంగాళ దుదంపలు–3, పచ్చిమిర్చి ముద్ద–చెంచా, ఉప్పు, పసుపు–చెంచా చొప్పున, వెన్న, నూనె–పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా–3 చెంచాలు,ఉల్లి ముక్కలు–కొద్దిగా, నిమ్మకాయ–ఒకటి.

**తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పచ్చి బఠాణీలనుకుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చలి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన కానయలీఫ్లవర్, క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు,కొన్ని నీళ్లు, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చలి పేస్టు, పావ్‌భాదజీ మసాలా వేసి నిమిషం పాటే సన్న సెగ మీద ఉంచి దించేస్తే సరిపోతుంది. ఉల్లి, నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. □

# మనమంతా ఒకే కుటుంబం

'యేసు–నా గొఱ్ఱెపిల్లలను మేపుమని అతని(పేతురు)తో చెప్పెను..'నా గొఱ్ఱెలను కాయుము...'నా గొఱ్ఱెలను మేపుము' (యోహాను 22:15–18). యేసుక్రీస్తు శిష్యులు 12మంది. వీరిలో ఇస్కరియోతు యూదా ఆత్మహత్యకు పాల్పడగా, మిగిలిన 11 మంది శిష్యుల మధ్యలో పేతురుతో అన్నమాటలు ఇవి. మూడుసందర్భాలలో ప్రభువు మూడువిధాలుగా చెప్పారు. మొదట గొఱ్ఱెపిల్లలను మేపుము అన్నాడు, తర్వాత నా గొఱ్ఱెలను కాయుము, అనంతరం నా గొఱ్ఱెలను మేపుము అన్నాడు. అంటే గొర్రెలకు కేవలం మేతమాత్రమే పెడితే సరిపోదు, గొర్రెలకు కానీ, వాటి పిల్లలకు కానీ కాపరి కాపుదల చాలా అవసరం. లేకపోతే క్రూరమృగాలు వచ్చి వాటిని హతమారుస్తాయి. తోడేళ్ల ముప్పుకూడా వాటికి తరచూ ఉంటాయి. అంటే సంఘంలోని విశ్వాసులకు ఆధ్యాత్మిక ఆహారం మాత్రమే కాదు, వారి ఆధ్యాత్మిక జీవనవిధానం ఏవిధంగా ఉందో కూడా గమనిస్తూ ఉండాలి. అంటే సంఘం లోని విశ్వాసులను సంఘకాపరి గమనిస్తూ ఉండాలి. మన ప్రవర్తన ఒకవిధంగాను, ఆధ్యాత్మిక జీవితం మరోలా ఉంటే మనం దేవుడిని సేవిస్తున్నట్లుగా కాదు. మన ఆధ్యాత్మిక జీవితంలోనే వ్యక్తిగత జీవితం ప్రతిబింబిస్తుంది. భక్తి వేరు, నడవడిక వేరు అంటే కుదరదు. భక్తి వ్యక్తి నడవడికను పూర్తి మార్చివేస్తుంది. ఆ శక్తి యేసుక్రీస్తు భక్తిలో మాత్రమే ఉంది. ఒకప్పుడు సంఘ కాపరి లేదా సేవకుడిని బట్టి విశ్వాసులు బలంగా జీవించేవారు.

సేవకుడికి, విశ్వాసులకు మధ్య ఆప్యాయత, అనురాగాలు ఉండేవి. కానీ నేడు కార్పొరేట్ సంఘాలు వచ్చాక, సేవకులకు, విశ్వాసులకు మధ్య దూరం పెరిగిపోతున్నది. సేవకులేమో తక్కువ సమయంలో పాపులర్ అయిపోతున్నారు. అంతేస్థాయిలో ధనం కూడా పెరుగుతున్నది. సేవలో ఏమాత్రం సమయం లేనంతగా బిజీగా అయిపోయారు. రాష్ట్రాలు, దేశాలను తిరుగుతూ బిజీబిజీగా ఉంటున్నారు. విశ్వాసులు కూడా తమ అనుదిన జీవితంలో ఉద్యోగం, సంపాదనతో క్షణం తీరికలేనివిధంగా ఉంటున్నారు. సేవకులు, విశ్వాసుల మధ్య దూరం పెరిగి పోతున్నది. తద్వారా చాలా మంది విశ్వాసులు ఆధ్యాత్మికంగా బలహీనంగా మారిపోతున్నారు. యూట్యూబ్ ద్వారా చాలామంది తమనుతాము భక్తిలో ముందుకు సాగిపోతున్నారు. సంఘాలలో వేలసంఖ్యలో విశ్వాసులు రావడం బట్టి, సేవకులకు కూడా వారితో ఆప్యాయత అనురాగాల ఎడబాటు పెరుగుతున్నది. అందుకే యేసుప్రభువు పేతురుకు నొక్కిమరీ చెప్పారు. గొర్రెలను మేపు, కాయుము అని. నిజమైన సేవ కూడా ఇదే కదా. భక్తులు దేవుడిలో ఎంత బలంగా ఉంటారో సంఘం కూడా అంతేబలంగా ఉంటుంది. కాబట్టి సేవకులకు, భక్తులకు మధ్య యూట్యూబ్ అను బంధాలు, ఆన్‌లైన్ ఆప్యాయతలు కాదు కావాల్సింది, భుజంపై చేయి వేసి, 'సహోదరుడా దేవుడిలో నమ్మకంగా జీవిస్తున్నావా?' అని అడిగి, ప్రోత్సహించేవారు కావాలి. విశ్వాసులు కూడా సేవకులపై అంతే అభిమానం, ప్రేమను చూపాలి. మెట్టుకు మనమంతా ఒకే కుటుంబం, క్రీస్తులో ఒక ఇంటి వారమనే సత్యాన్ని మరవకూడదు.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

## క్యారెట్‌తో ఫ్లూట్

వేణువు.. వహ్వా అనిపించే వాయిద్యం కదూ! దీనికి మురళి, పిల్లనగ్రోవి, ఫ్లూట్.. అంటూ చాలానే పేర్లున్నాయి. తియ్యటి రాగాలు పలికించే వేణువును వెదురు కర్రతో చేయడమే మనందరికీ తెలుసు.కానీ ఇప్పుడు ఎథాన్ టైలర్ స్మిత్ అనే డిజిటల్ క్రియేటర్ క్యారెట్‌తో ఫ్లూట్ తయారుచేశాడు. మునోరా అఫీశిషియల్ పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో వైరలై వీక్షకులను మురిపిస్తోంది. క్యారెట్‌కు రంధ్రాలు చేసి, క్షణాల్లో మన కళ్లముందే మురళిగా మార్చడం అబ్బురపరిచేలా ఉంది. పోస్టయిన



కొన్ని గంటలకే ఈ వీడియోకి 56 లక్షల వ్యూస్, దాదాను నాలుగు లక్షల లైక్స్ వచ్చాయి. మీరూ ఓ లుక్కేయండి. □

# హీరో కృష్ణ మానినేని రూ.10 లక్షల విరాళం




మొదటి సినిమా "జెట్టి" తోనే తన నటనతో హీరోగా మంచి పేరు సంపాదించుకున్న హీరో కృష్ణ మానినేని '100 డ్రీమ్స్' ఫౌండేషన్ పేరిట గత 8 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా విజయవాడలో సంభవించిన అకాల వర్షాలకు బుడమేరుకు గండ్లు పడి విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి వేలాది మంది ప్రజలు నిరాశ్రయులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 100 డ్రీమ్స్ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణ మానినేని టీం విజయవాడలోని వరద బాధిత ప్రాంతాలలోని ప్రజలను అనేక విధాలుగా ఆదుకోవడం జరిగింది. ఈ విషయం కాస్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి దృష్టికి రావడంతో ఆయన స్వయంగా 100 డ్రీమ్స్ ఫౌండర్ని ఆహ్వానించడం జరిగింది. వరద బాధితుల సహాయార్థం హీరో కృష్ణ మానినేని, ఏపీ సిఎం సహాయనిధికి రూ.10 లక్షల విరాళాన్ని చెక్ రూపంలో డిప్యూటీ సిఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అందజేశారు. ఆ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారిని కలిసిన హీరో కృష్ణ మానినేని మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారు ఎంతో ఆత్మీయంగా పలకరించిన తీరు చాలా సంతోషాన్ని కలిగించింది. '100 డ్రీమ్స్' ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన శ్రద్ధగా విని, మా ప్రయత్నాలను ప్రశంసించి భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలని ఆశీర్వదించారు. ఇంత బిజీ సమయంలో కూడా మమ్మల్ని పిలిచి అభినందించిన పవన్ కళ్యాణ్ గారికి జీవితాంతం రుణపడి ఉంటాం' అని తెలిపారు.

# 'లవ్, సితార' ట్రైలర్ విడుదల

లవ్, సితార కీలకపాత్రల్లో నటించి సో నాలి కులకర్ణి, జయశ్రీ, వర్జీనియా రోడ్రిగ్జ్, సంజయ్ భటియాని, తమరా డిసౌజా, రిజుల్ రాయ్ తదితరులు. భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జీ5. దీని నుంచి రాబోతున్న ఒరిజనల్ ఫిల్మ్ 'లవ్, సితార' సెప్టెంబర్ 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అనేక భావోద్వేగాల కలయికగా ఈ ఫ్యామిలీ డ్రామా తెరకెక్కింది. ఓ కుటుంబం లోని సభ్యుల మధ్య ఉండే వివిధ రకాలైన సమస్యలను, ఎమోషన్స్‌ను చక్కగా ఎలివేట్ చేసే సినిమా ఇదని ట్రైలర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. రోనీ స్క్రూవాలా ఆర్ఎస్‌విపి మూవీస్ నిర్మాణంలో వందనా కటారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ట్రైలర్‌ను గమనిస్తే.. ప్రకృతి అందాలతో ఆకట్టుకునే కేరళ పచ్చటి అందాల నడుమ తెరకెక్కిన లవ్ సితార. తార(శోభితా ధూళిపాళ) ఓ సత్వంత్ర్య భావాలున్న ఇంటీరియన్ డిజైనర్. అంతార్జాతీయంగా మంచి పేరున్న చెఫ్ అర్జున్(రాజీవ్ సిద్ధార్థ)తో ప్రేమలో పడుతుంది. వారిద్దరూ పెళ్లికి ముందు తార ఇంటికి వెళతారు. అక్కడ పెళ్లి జరగటానికి ముందు కుటుంబాల్లో విభేదాలు తెలియకుండా దాగిన నిజాలు బయటపడతాయి. చివరకు ఈ జంట ప్రయాణం ఎటువైపు సాగిందనేది సినిమా. సోనాలి కులకర్ణి, బి. జయశ్రీ, రోడిగ్స్ భూటియాని, తమరా డిసౌజా, రిజుల్ రే తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. లవ్, సితార సెప్టెంబర్ 27న జీ5లో ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది. ఈ సందర్భంగా.. శోభితా దూళిపాళ మాట్లాడుతూ, 'సితారలో నటించడం చక్కటి అనుభూతి నిచ్చింది. నేను పోషించిన పాత్రలో అనేక షెడ్స్ ఉన్నాయి. వైవిధ్యమైన పాత్ర. స్వతంత్ర భావాలున్న ఇంటీరియర్ డిజైనర్ పాత్రలో నటించాను. నిజాయితీగా ఉండే ఓ అమ్మాయి తన జీవితంలో ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎలా ఎదుర్కొందనేదే కథ. చక్కటి ఫ్యామిలీ ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి' అని అన్నారు. రాజీవ్ సిద్ధార్థ స్పందిస్తూ, 'లవ్, సితార' ట్రైలర్ అందరినీ ఆకట్టుకోవటం చాలా సంతోషంగా ఉంది. అందులో అర్జున్ అనే పాత్రలో నటించను. నేను ప్రేమించి అమ్మాయిని పెళ్లి చేసుకునే క్రమం లో ఎలాంటి మలుపు తీసుకుంది. నా చుట్టు ఉన్న పాత్రల్లో ఉన్న సంక్లిష్టత వాస్తవికతను ఎంత దగ్గరగా ఉంటాయనేది ఆసక్తిని రేపే విషయం. శోభితతో కలిసి నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్. జీ5 ప్రేక్షకులను ఈ ఒరిజినల్ ఫిల్మ్ మెప్పిస్తుందనే నమ్మకం ఉంది. 'లవ్, సితార' ప్రతి జీ5 వీక్షకుడికి నచ్చుతుందని నేను నమ్ముతున్నాను అని అన్నారు. సెప్టెంబరు 27న ఫ్యామిలీ అండ్ లవ్ ఎమోషనల్ జర్నీ'లవ్, సితార' ప్రీమియర్‌ల కోసం జీ5ను ట్యూన్ చేయండి.



# 'దళపతి 69' అనౌన్స్‌మెంట్ !

కోట్లాది మంది ఎదురు చూస్తోన్న క్షణాలు వచ్చేశాయి. చరిత్ర సృష్టించడానికి కె.వి.ఎన్.ప్రొడక్షన్ సిద్ధంగా ఉంది. ఫ్యాన్స్‌కు 5 నిమిషాలు 30సెకన్ల హృదయానికి హత్తుకునే వీడియోతో ఓ ఎమోషనల్ రోల్ కోస్టర్‌ను అందించారు. ఇందులో దళపతి విజయ్ తిరుగులేని లెగసీని సెలబ్రేట్ చేశారు. ఇదొక సాధారణమైన బహుమతి అయితే కాదు. ఇదొక ముగింపుకి ప్రారంభం. దళపతి 69. దళపతి విజయ్ చివరి సినిమాకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కె.వి.ఎన్‌ప్రొడక్షన్స్ ఇప్పటి వరకు చేసిన ప్రకటనల్లో ఇదెంతో ప్రత్యేకమైనది. ప్రేక్షకులు, అభిమానుల హృదయాలకు కెవిఎన్ దగ్గరకు వెళ్లింది. ఇదేదో ప్రత్యేకమైన రీల్ మాత్రం కాదు. ఇండియన్ సినిమాలో, అభిమానుల గుండెల్లో మరెవ్వరూ సంపాదించలేని గొప్ప స్థానాన్ని దక్కించుకున్న దళపతి విజయ్‌కి సంబంధించింది. అందరి గుండె లోతుల్లో అసమానమైన ఆయన స్థానానికి సంబంధించింది. వీధుల్లో, స్టేడియాల్లో అతని పేరుతో వచ్చే ప్రతిధ్వనికి ఈ వీడియో ఓ సజీవ సాక్ష్యంగా నిలిచింది. దళపతి విజయ్ సినిమాలనేవి కేవలం ఆస్వాదించటానికే కాదు. అవి జీవితాన్ని మార్చాయి. అభిమానుల భావోద్వేగాలతో వారి హృదయాలు అతని రూపంతో నిండిపోయాయి. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా దేశ వ్యాప్తంగా ఉన్న నగరాలన్నీ భావోద్వేగంతో కూడిన నిరీక్షణతో ఎదురు చూశాయి. సిల్వర్ స్క్రీన్‌ను మించి లార్జర్ దేన్ లైఫ్ అనేలా సినిమాలు చేసిన వ్యక్తిని వెండి తెరపై చివరిసారి వీక్షించటానికి, గౌరవించడానికి మేమంతా సంఘటితంగా ఉన్నామని అందరూఅంటున్నారు. స్టార్‌డమ్ సరికొత్తనిర్వచనాన్ని చెప్పిన దళపతి ప్రయత్నంలో చివరి అధ్యాయానికి సంబంధించిన ప్రకటన శనివారం భూమి బద్ధలయ్యేలా రానుంది. అందుకు వేదిక సిద్ధంగా ఉంది. అందులో భాగంగా దళపతి 69కు సంబంధించిన ప్రకటన రానుంది. దీంతో లెజెండ్ దళపతి విజయ్ శిఖరాగ్రానికి చేరుకుంటారు. ప్రతీ క్షణాన్ని మారుతుంది. హుర్రేఅనేలా దళపతి మ్యాజిక్‌ను థియేటర్స్‌లో ఎంజాయ్ చేయడానికి అభిమానులకు ఇది చివరి అవకాశం దీనిపై రూపొందించిన వీడియో అందరినీ హత్తుకుంటోంది. దళపతివిజయ్‌కు సంబంధించిన లెగసీని ఎంతో గొప్పగా, ప్రతిష్టాత్మకంగా ఇందులో చూపించారు.



# 'సత్యం సుందరం' టీజర్ రిలీజ్



హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోఊతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. టీజర్‌ని విడుదలచేసి మేకర్స్ ప్రమోషన్ ప్రారంభించారు. ఈ టీజర్ కార్తీ, అరవింద్‌స్వామి రెండు వరల్డ్స్‌ని ప్రజెంట్ చేసింది, వారి ఆన్ -స్క్రీన్ కెమిస్ట్రీ హైలెట్‌గా వుంది. వీరిద్దరు డిఫరెంట్ లైఫ్ స్టైయిల్‌లో ఆకట్టుకున్నారు. కార్తీ అమాయకత్వంతో కూడిన రస్టిక్ క్యారెక్టర్ చేస్తే, అరవింద్‌స్వామి రిజర్వ్‌డ్, అర్బన్ పర్సనాలిటీగా కనిపించారు. 96లో డ్రామా క్రియేట్ చేసారు. ఈ టీజర్ గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. ఈ సినిమాలో శ్రీదివ్య, స్వాతికొండే, దేవదర్శిని ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మహేంద్రన్ జయరాజు కెమెరా పనితనం అద్భుతంగా ఉంది, గోవింద్ వసంత బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎమోషన్‌ని ఎలివెట్ చేసింది. ఈ చిత్రానికి ఆర్ గోవింద్‌రాజ్ ఎడిటర్. సత్యం సుందరం హ్యూమరస్ అండ్ హార్ట్ వార్మింగ్ మూవీని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సత్యం సుందరం సెప్టెంబర్ 28న విడుదల కానుంది. తారాగణం: కార్తీ, అరవింద్‌స్వామి, శ్రీదివ్య, స్వాతికొండే, దేవదర్శిని. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సి ప్రేమ్‌కుమార్, నిర్మాతలు: సూర్య, కార్తీ, బ్యానర్: 2డి ఎంటర్‌టైన్‌టెంట్, తెలుగు రిలీజ్: ఏషియాన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: గోవింద్ వసంతం: డీవోపీ: మహేందరన్ జయరాజ్, ఎడిటర్: ఆర్. గోవింద్‌రాజ్ పీఆర్వో: వంశీ-శేఖర్.


ఆషికా రంగనాథ్ నయా లుక్

# ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై 'మనసున్న తల్లి'

ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే కుటుంబ కథలో 'తల్లి మనసు'.చిత్రాన్ని మలుస్తున్నారు. ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంతకిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగు పెట్టి నిర్మిస్తున్న చిత్రమిది. రచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన ప్రధాన పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వం శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(సిప్పి) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హైదరాబాద్‌లోని వివిధ లొకేషన్స్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం రెండు పాటులతో పాటు 80 శాతం పూర్తయింది. ఈ విషయాన్ని నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేస్తూ, ఇంకో పాటుతో పాటు మిగతా టాకీపార్ట్ చిత్రీకరించడంతో ఈ నెలాఖరుకు షూటింగ్ మొత్తం ముగుస్తుందని చెప్పారు. షూటింగ్ ఆరంభించిన నాటి నుంచి గ్యాప్ లేకుండా సింగిల్ షెడ్యూల్ జరుపుతున్నామని ఆయన వివరించారు. మా నాన్న చిత్రాల స్థాయికి తగ్గట్టుగా చక్కటికథ, కథనాలతో తీస్తున్న చిత్రమిదని ఆయన చెప్పారు. సోషల్ మీడియాలో ఇటువంటి కథాబలం ఉన్న మంచి చిత్రాన్ని తీస్తుండటం పట్ల విశేష స్పందన, అభినందనలు లభిస్తున్నాయని తెలిపారు. చిత్ర సమర్పకులు ముత్యాలసుబ్బయ్య మాట్లాడుతూ, ఓ మంచి చిత్రాన్ని అందించాలన్న తపనతో మా అబ్బాయి నిర్మాతగా చేస్తున్న చిత్రమిదని,



ఫామిలీ ప్రేక్షకులతో పాటు యూత్‌ను ఆకట్టుకునేలా ఈ చిత్రం ఉంటుందని అన్నారు.దర్శకుడు వి. శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, వాస్తవ జీవితానికి దగ్గరగా, ఓ మధ్య తరగతి తల్లిపడే తపన, సంఘర్షను ఇందులో ఆవిష్కరిస్తున్నామని చెప్పారు.

# 'తెలుసు కదా' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ తన అప్‌కమిం గ్ మూవీ 'తెలుసుకదా'లో కంప్లీట్ న్యూ అండ్ స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపించనున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరె క్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ



బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్‌లో పూర్తయింది. నెక్స్ట్ లెన్తీ షెడ్యూల్ కోసం సినిమా యూనిట్ సిద్ధమవుతోంది. ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 50% షూటింగ్ పూర్తయింది. అవుట్‌ఫుట్‌తో టీమ్ హ్యాపీగా వుంది. నెల రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో సిద్ధు జొన్నలగడ్డ రాశిఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షలపై కొన్ని కీలకసన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాలోని మొదటి పాటను సిద్ధు జొన్నలగడ్డ, రాశీఖన్నాలపై చిత్రీకరించారు. వర్కింగ్‌స్టిల్స్ సెట్స్‌లో ఫ్లజెంట్ ఎట్మాస్ఫియర్‌ని ప్రజెంట్ చేస్తున్నాయి.హై బడ్జెట్‌తో, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జ్ఞానశేఖర్ బాబా డీవోపీ కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ప్రొఫెషనల్ నవీన్ నూలి ఎడిటింగ్ హ్యాండిల్ చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ శర్మ కాస్ట్యూమ్ డిజైనర్.నటీనటులు: సిద్ధు జొన్నల గడ్డ, రాశిఖన్నా, శ్రీనిధిశెట్టి, వైవా హర్ష తదితరులు.రచన, దర్శకత్వం: నీరజకోన, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.

# నరుడి బ్రతుకు నటన' నుంచి 'చెప్పలేని అల్లరిదో' పాట

శివకుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతిజయన్, ఐశ్వర్యా అనిల్‌కుమార్, వైవా రాఘవ వంటి వారు ప్రముఖ పాత్రల్లో నటించిన ఈమూవీని రిషికేశ్వర్ యోగి తెరకెక్కిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బొరెడ్డి, డా.సింధు రెడ్డి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, పోస్టర్లు బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం విడుదలకు ముందే దాదాపు అరవైకి పైగా అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న సంగతి తెలిసిందే. కేరళలోని అందమైన ప్రాంతాల్లో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మూవీ నుంచి మంచి మెలోడీ పాటను రిలీజ్ చేశారు. చెప్పలేని అల్లరేదో అంటూ సాగే ఈ పాటను చిత్రన్ రచించగా అంనతు ఆలపించారు. లోపెన్ ఇచ్చిన మెలోడీయస్ ట్యూన్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఎంతో వినసొంపుగా ఉన్న ఈ పాట లిరికల్ వీడియో, అందులో చూపించిన విజువల్స్ మరింత హైలెట్ అవుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. తారాగణం: శివకుమార్ రామచంద్రవరపు, నితిన్‌ప్రసన్న, శృతిజయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వీవీఏ రాఘవ్, దయానంద్ రెడ్డి తదితరులు. సాంకేతికవర్గం: నిర్మాతలు: టిజి విశ్వప్రసాద్, సుకుమార్‌బోరెడ్డి, డా. సింధూరెడ్డి, సహ నిర్మాత: వివేక్‌కూచిబొట్ల, రచయిత, ఎడిటర్, దర్శకుడు: రిషికేశ్వర్ యోగి, కెమెరామెన్: ఫహద్ అబ్దుల్ మజీద్, సంగీతం దర్శకుడు: ఎన్‌వై ఎక్స్‌లో పేజ్, పీఆర్వో: సాయి సతీష్ తదితరులు.



# 'హిట్: ది థర్డ్ కేస్' రెగ్యులర్ షూటింగ్

నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ హిట్: ది థర్డ్ కేస్‌లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్‌పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. హిట్ ఆఫీసర్‌గా నాని క్యారెక్టర్‌ని పరిచయం చేసిన గ్రిప్పింగ్ గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ రోజు హైదరాబాద్‌లో ప్రారంభమైయింది. హీరో నాని మొదటి రోజే షూట్‌లో జాయిన్ అయ్యారు. ఈ మూవీలో హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు నాని. ఈ క్యారెక్టర్ కోసం నాని కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ డీవోపీ సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మిక్కీ జె మేయర్ మ్యూజిక్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. మే 1, 2025 వేసవిలో హిట్ 3 థియేటర్లలో విడుదల కానుంది. తారాగణం: నాని. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా.శైలేష కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధపు, చీఫ్ కో-డైరెక్టర్: వెంకట్ మద్దిరాల, కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా, విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం, డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలర్స్: ఎస్ రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.





### ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా

## 17 నుంచి అక్టోబరు 2వరకు సేవా కార్యక్రమాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా 15 రోజుల పాటు సేవా కార్యాక్రమాలు నిర్వహించాలని నిర్ణయించిందని పార్లమెంటు సభ్యులు డా.లక్ష్మణ్ తెలిపారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సేవా పక్వాడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. సెప్టెంబరు 17న ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదినం సందర్భంగా సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2వ తేది ఈ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం, ఫోటో ఎగ్జిబిషన్, స్వచ్ఛత అభియాన్, మెగామెంబర్ షిప్, మెగా హెల్త్ క్యాంపు తదితర కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు గంగిడి మనోహర్‌రెడ్డి, జయశ్రీ, అమర్నాథ్, గుండగోని భరత్‌లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్‌లో 2757 మందికి బదలీలు

### అడిషనల్ డైరక్టర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల బదలీలు కొనసాగుతున్నాయి. వాస్తవంగా జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా బదలీలకి అవకాశం కల్పించింది. అయితే వాటిలో కొన్ని శాఖల్లో బదలీలను చేయడానికి అవకాశం లేకపోవడంతో ఆ తరువాత కూడా ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని బదలీలను చేపడుతున్నారు. అందులో భాగంగానే పాఠశాల విద్యలో పనిచేసే మోడల్ స్కూల్స్‌లోనూ బదలీలను చేపట్టారు. బదలీల ప్రక్రియను ఈ నెల ప్రారంభంలో చేపట్టగా బదలీలకి దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం బదలీ ఆర్డర్లను ఇచ్చారు. మోడల్ స్కూల్స్‌లో మొత్తం 2757 మందికి బదలీలు చేసినట్టు మోడల్ స్కూల్స్‌లో అదనపు డైరక్టర్ శ్రీనివాసాచారి తెలిపారు. వారిలో 89 మంది ప్రిన్సిపాల్స్ ఉండగా పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్స్(పీజీటీ) 1923 మంది ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ) 745 మందికి బదలీలు చేసినట్టు తెలిపారు. మొత్తం 2757 మందికి బదలీలను చేపట్టినట్టు అడిషనల్ డైరక్టర్ తెలిపారు. బదలీ ఆర్డర్లు పొందిన వారు తగిన సమయంలో కొత్త ప్రాంతంలో చేరాల్సి ఉంది.

## విశేష సేవలందించిన మహావ్యక్తి బూర్గుల

### తొలి సిఎం వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్14:** స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త,రాజనీతిజ్ఞుడు,హైదరాబాద్ స్టేట్ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామ కృష్ణారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక సందేశర విడుదల చేశారు. నిస్వార్థ నాయ కుడిగా, తెలంగాణ గడ్డపై ప్రజలు ఎన్నుకున్న తొలి ముఖ్యమంత్రిగా విశేష సేవలు అందించిన మహా వ్యక్తి బూర్గుల అని, విలువలతో కూడిన వారి జీవితం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని సిఎం పేర్కొన్నారు. కాగా, బూర్గుల రామ కృష్ణా రావు మార్చి 13,1899 మహబూబ్‌నగర్ జిల్లాల్లో జన్మించారు. ఆయన బాహు భాషావేత్త, స్వాతంత్ర ఉద్యమ నాయకుడు,కవి. రచయిత, న్యాయవాది, హైదరాబాద్ రాష్ట్రానికి ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి, రెండు రాష్ట్రాలకు గవర్నర్‌గా కూగా పనిచేసాడు, సెప్టెంబర్ 14,1967లో తుది శ్వాస విడిచారు.

## జగిత్యాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్14:** జగిత్యాల అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి సిఎం రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌తో పాటు సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. జగిత్యాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని సిఎం హామీ ఇచ్చినట్లుగా తెలుస్తుంది.

ఆయన వెంట మాజీ బల్దియా చైర్మన్ గిరి నాగభూషణం,మెట్ట బట్టి ఉన్నారు.

## షబ్బీర్ ఇంటికి నూతన టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ శనివారం ప్రభుత్వసలహాదారు షబ్బీర్ అలీని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ తన నివాసంకు వచ్చిన మహేష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు.తనను కలిసిన మహేష్‌కుమార్‌ను షబ్బీర్ అలీ మనస్ఫూర్తిగా అభినందించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు తన సహాయ సహకరాలు అందిస్తానని ఆయనకు హామిచ్చారు. తెలంగాణ కేంద్రంగా రాహుల్‌ను ప్రధానిచేయడానికి మనం అంతా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ తెలిపారు.

## బిఆర్ఎస్ సర్కస్ ఫీట్లను ప్రజలు గమనిస్తున్నారు

### టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 ,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేస్తున్న సర్కస్‌ను ప్రజలు గమనిస్తున్నారని టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో సామమోహన్‌రెడ్డి,అధికార ప్రతినిధులు నిజాముద్దీన్ రవళిరెడ్డిలతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ హరీష్‌రావుకు పిఎసి చైర్మన్ పదవి దక్కలేదు అనే అక్కసుతో పాడికౌశిక్‌రెడ్డిని రెచ్చగొట్టి చిచ్చుపెట్టారని అన్నారు. కెసిఆర్‌కు చిత్తశుద్ధి వుంటే ముందు హరీష్‌రావును కౌశిక్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని రాంమోహన్‌రెడ్డి సవాల్ చేశారు. కెటిఆర్ అమెరికాలో విలాసాలు చేసి హైదరాబాద్ రాగానే ఆయన నిజంగా ప్రజాప్రతినిధి అయితే తుఫాన్ వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించేవారని ఆయన అన్నారు.కానీ ఆయన కౌశిక్ ఇంటికిపోయి రెచ్చగొట్టే మాటలు మాట్లాడినారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చూపించే విధంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. ఒక స్వార్థపు కుటుంబం తమ స్వలాభం కోసం విధ్వంసపు రాజకీయాలకు తెరలేపుతోందని ఆయన దుయ్యబట్టారు. మా నాయకుడి సహనాన్ని పరీక్షించొద్దని బిఆర్ఎస్ నేతలకు సలహా ఇచ్చారు. ఇద్దరు ఎమ్మెల్యేల గొడవను ప్రాంతీయ గొడవలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీలో ఉండే గొడవకు కాంగ్రెస్ కు అంటగట్టడానికి యత్నించడం తగదన్నారు.

## కంగనపై కేసు బుక్ చేయకపోతే ధర్నా చేస్తా: విహెచ్



**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** కంగనపై కేసు బుక్ చేయపోతే అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కంగనరనౌత్ రాహుల్‌గాంధీపై చేసిన ఆరోపణలపై అంబర్‌పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాను పోలీసులు ఇంకా స్పందించడంలేదని ఆవేదన చెందారు. పోలీసులు చర్యతీసుకోకపోతే పోలీస్‌స్టేషన్ వద్ద ధర్నా చేయడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించు కొంటామని ఆయన తెలిపారు.అమిత్‌షాపై ఆరోపణుల చేశారని గతంలో కేసులు పెట్టలేదా అమిత్‌షాకు ఒక రూల్ రాహుల్‌గాంధీకి ఒక రూల్ ఉందా అని ఆయన ప్రశ్నించారు. కంగనరనౌత్‌పై కేసుబుక్ చేయాలని చర్యలు తీసుకోవాలని అన్నారు. రేపు అమిత్‌షా ఏదో దేశాన్ని ఉద్ధరించినట్లు సభ పెడుతున్నారు. బిజె పికి ఏం సంబంధంలేకుండా సభ పెడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ విమోచనోద్య మంలో బిజెపి మాతృసంస్థ ఆర్ఎస్ఎస్, జన సంఘ పాత్రలేదని ఆయన అన్నారు. అప్పుడు మీ పార్టీ కూడా పుట్టలేదని ఆయన అన్నారు. ఇప్పుడు హంగామా చేస్తున్నదని ఆయన ఎకసె క్కాలు చేశారు.

## కౌశిక్‌రెడ్డితో సారీ చెప్పించే బాధ్యత కెటిఆర్‌దే: ఆది శ్రీనివాస్

**హైదరాబాద్,సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో క్షమాపణ చెప్పించాల్సిన బాధ్యత ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌దే అని కాంగ్రెస్ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మహిళలను కించబరిచిన కౌశిక్‌రెడ్డి ఇంటికి ఏ మొహంపెట్టుకొని వెళ్ళారని మండి పడ్డారు. వెంటనే కౌశిక్‌రెడ్డితో కెటిఆర్ క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. అసలు పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదని సీరియస్ అయ్యారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శిస్తే చూస్తు ఊర్కోవాలా అని ఆయన అడిగారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ నేతల అరాచరికాలు సాగనివ్వబోమని అన్నారు.

# వృత్తికి వన్నె తెచ్చేలా ఇంజినీర్లు పనిచేయాలి

## నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించండి

### పంచాయతీరాజ్ డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్ర చాలా గొప్పదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఆనకట్టలు, రహదారులు, వంతెనలు నిర్మించి దేశ ప్రగతిని పరుగులు పెట్టించారని తెలిపారు. తమ వృత్తికి వన్నె తెచ్చే విధంగా ఇంజనీర్లు పనిచేయాలన్నారు. ఇంజనీర్లకు వాహనసదుపాయం, పెండింగ్‌లో ఉన్న డిఎ, పిఆర్‌సి, పదోన్నతులు వంటి అంశాలను ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేటలో శనివారం జరిగిన పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి ఆమె హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేశ మొట్టమెదటి సీవిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా ఇంజనీర్లు అంతా పనిచేయాలన్నారు. ఎన్నో ఆనకట్టలకు కూలీలతో పాటు ఇంజనీర్లు కూడా రాళ్లేతారని, వారి కృషి ఫలితంగానే ఆహారం సంక్షోభం వంటి ఎన్నో సంక్షోభాలను ఈ దేశం అధిగమించగలిగిందన్నారు. మరీ ముఖ్యంగా సివిల్ ఇంజనీర్లు లేకపోతే మనదేశంలో ఈ స్థాయి అభివృద్ధి జరిగేది కాదన్నారు. నాణ్యతా ప్రమాణాలను పెంచేలా ఇంజనీర్లు పనిచేయాలన్నారు. ఒకప్పుడు 20 సంవత్సరాలు పాటు భద్రంగా ఉండే సిసి రోడ్లు, ఇప్పుడు చిన్నపాటి వర్షానికే దెబ్బతినడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో సివిల్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో కఠినంగా వ్యవహరించాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా వృత్తి ధర్మాన్ని నిర్వహించాలన్నారు. వర్షాలు వరదల నేపథ్యంలో దెబ్బతిన్న రహదారులను మెరుగుపరిచే విషయంలో ఇంజనీర్లంతా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రోడ్ల మరమత్తులు కోసం అవసరం అయితే అధిక సమయాన్ని కేటాయించేందుకు కూడా సిద్ధపడాలన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఎన్‌సి కనకరత్నంతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిసి కులగణనపై త్వరలో జిల్లాల పర్యటన

### బీసీ కమిషన్‌ను కలిసిన పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో.. రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టనున్నారు. బీసీ కులగణను చేపట్టాలని ఇప్పటికే తెలంగాణ బీసీ కమిషన్ నిర్ణయించిన నేపథ్యంలో శనివారం పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు బీసీ కమిషన్‌తో సమావేశమయ్యారు. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, డిప్యూటీ కమిషనర్ సుధాకర్ తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయానికి వెళ్లి కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కులగణనకు రాష్ట్రంలో చేపట్టాల్సిన విధివిధానాలపై సుమారు 2 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. త్వరలోనే కుల గణనకి సంబంధించిన కార్యాచరణను ప్రకటించాలని నిర్ణయించారు.

# 'ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి'

### ఫిరాయింపుల్లో మాస్టర్, డాక్టరేట్ బిఆర్ఎస్‌కే

### బిఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త :** హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే కుట్ర జరుగుతున్నదని, ఇటువంటి వాటికి ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని బిసి సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం వ్యవహరిస్తోందని ఆయన ఆవేదన చెందారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అధికార పక్షంవారైనా ప్రతిపక్షంవారైనా పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశామని పొన్నం వివరించారు. బిఆర్ఎస్ నేతలు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి సలహాఇచ్చారు. పాడి కౌశిక్‌రెడ్డి అరికెపూడి గాంధీని రెచ్చగొట్టారని, అయితే ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులు మంచి పద్దతి కాదన్నారు. హైదరాబాద్‌లో ఉన్నవారిపై తాము ఏనాడు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. కెసిఆర్ ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టారని గుర్తుచేశారు. "బిర్యానీ మాదీ పెండమీది" అని కేసిఆర్ అనలేదా అని ప్రశ్నించారు. ఆంధ్రోళ్లపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాట్లాడిన వీడియోను కెటిఆర్‌కు పంపుతానన్నారు. పదేళ్ళు పరిపాలించిన వారు పదినెలలు కూడా ఓపిక పట్టకపోతే దాన్ని అసహనం అంటారని పేర్కొన్నారు. తాము ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించలేదని, ఫిరాయింపుల్లో మాస్టర్ బిఆర్ఎస్సే నని ఆవిషయంలో డాక్టరేట్ సాధించిందని పొన్నం వ్యంగ్యోక్తి విసిరారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే టిడిపి,సిపిఐ, సిపిఎం,కాంగ్రెస్ పార్టీ సభ్యులను చేర్చుకున్నదని గుర్తుచేశారు. పార్టీకి రాజీనామా కూడా చేయని టిడిపి వ్యక్తికి బిఆర్ఎస్‌లో అనైతికంగా చేర్చుకొని మంత్రి పదవి ఇచ్చిన చరిత్ర ప్రజలు మరువలేదన్నారు. బిఆర్ఎస్,బిజెపి గొంతుకలిపి తమ ప్రభుత్వాన్ని కూలగొడ దామన్న మాట నిజంకాదా అని ప్రశ్నించారు పేదలకోసం పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యేలు పార్టీలోకి వస్తుంటే వారిపై బురద జల్లుతున్నారని ఆయన ఆవేదన చెందారు. బిఆర్ఎస్ వాళ్ళు చేస్తే రాజకీయం తాము చేస్తే తప్పా అని పొన్నం ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దళిత వ్యక్తిని సిఎల్‌పి లీడర్ చేస్తే ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీని బలహీనపరిచిందని చివరకు ప్రతిపక్షనాయకుడి హోదాను కూడా దళితనాయకుడికి తీసివేసి దుర్మార్గంగా ప్రవర్తించిన సంఘటనను ఆయన గుర్తుచేసుకోని బాధపడ్డారు. తాము ఏనాడు ప్రతిపక్షాల గొంతును నొక్కలేదని అసెంబ్లీలో వారి వాదన విన్నామని దర్నాచౌక్‌లో ధర్నాలు చేయడానికి అవకాశం ఇచ్చామని ఆయన తెలిపారు. ప్రభుత్వంను అస్థిరపరిస్తే,వ్యక్తిగత విమర్శలుచేస్తే జాగ్రత్త అని మంత్రి ప్రశ్నించారు.

## రేవంత్‌ను విమర్శిస్తే నాలుక కోస్తాం

### బిజెపి డైరెక్షన్‌లో కాంగ్రెస్‌పై కెసిఆర్ వెన్ను పోటు

### కెటిఆర్‌కు జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరిక

గాంధీ,కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ అంతర్గత పంచాయతీ అందులో కాంగ్రెస్‌ను ఎందుకు రెచ్చగొడు తున్నారు, మా నేత రేవంత్ జోలికివచ్చానా, విమర్శించినా నాలుక కోస్తా అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పదేళ్ళు అధికారం అనుభవించి లోకల్ -నాన్‌లోకల్ కామెంట్లపై మాట్లాడటం ఇప్పుడు ప్రాంతీయవాదం రెచ్చగొట్టడం విడ్డూరం అని ఆయన విమర్శించారు. పార్టీఫిరాయింపులను ప్రోత్సహించి కండువా కప్పే సాంప్రదాయాన్ని తీసుకొచ్చిందే కెసిఆర్ ఆయన అన్నారు. పార్టీ మారినవారికి మంత్రి పదవులు కూడా కట్టబెట్టారని గుర్తుచేసుకున్నారు.పోలీసులు పెండ్లాం పిల్లలను వదిలేసి మండపాల్లో ఉన్నారు.. వినాయక చవివి జరిగే సమయంలో బిఆర్ఎస్ నాయకులు కొట్టుకొంటు వుంటే పోలీసులు వినాయక చవితి ఉత్సవాలు చూడాలా బిఆర్ఎస్ నేతల పంచాయతీని చూసుకోవాలా? అని ఆయన ప్రశ్నించారు. పొలిటికల్ పవర్ పోవడంతో కెటిఆర్ బిఆర్ఎస్ నేతలు ఏమీ అర్థం కావడంలేదని అందుకే కెసిఆర్ ఫ్యామిలీ రోడ్లపైపడి దూకుతున్నదని అన్నారు. ఆంధ్ర ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకొన్నది మీరే చేపల పులుసు తిన్నది మీరే ఆంధ్రోళ్ళకు టికెట్లు ఇచ్చింది మీరే పవర్‌పోయాక కల్లుతాగిన కోతిలెక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. కెసిఆర్ సిఎం అయ్యాక రాజకీయాల్లో ఎథిక్స్ పోయాయి. కెసిఆర్ బిజెపి డైరెక్షన్‌లో కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచారు. కెసిఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారని అందుకే కెటిఆర్‌కు ఆంధ్రబాష వచ్చిందని ఆయన అన్నారు. హరీష్‌రావును ఎలుగుబంటి కరిచింది అందుకే బుర్రపనిచేయడంలేదు అని అన్నారు. కౌశిక్‌కు ఉత్తమ్‌కు ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. రేవంత్‌కు కౌశిక్‌పై క్లారిటీ తో ఉన్నారు అని ఆయన అన్నారు. రెండురోజులు టివిల్లో ఎంటర్టైన్మెంట్ ఇచ్చారు అని ఆయన అన్నారు.

## రాష్ట్రంలో కులగణన చేపట్టాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్) సెప్టెంబరు 14 ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా, హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తక్షణమే రాష్ట్రంలో కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర బ్యాప్తంగా బంద్ చేపడతామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలతోపాటు బిసిలు కూడా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సమగ్ర కులగణనపై షెడ్యూల్డ్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ 'అఖిల పక్షాల- సంఘాల సమావేశం' లో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పెంచిన రిజర్వేషన్ల రక్షణకై తమిళనాడు తరహాలో షెడ్యూలు (9)లో పొందుపరచడానికి అవసర మైన రాజకీయ కార్యాచరణను రూపొందిం చాలని ఆర్. కృష్ణయ్య కోరారు. రాజ్యసభ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా రాష్ట్రాల వారిగా కులగణన జరపా లని, కోర్టు తీర్పు ప్రకారం తక్షణమే కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అత్తింటి ఆస్తి కోసం బావమరిదిని హత్య చేసిన బావ

### ఆన్‌లైన్ కోడి పందాలకు బానిసగా మారి.. కోట్లు నష్టపోయిన బావ

### గచ్చిబౌలిలో ఆలస్యంగా వెలుగు చూసిన సంఘటన



మృతుడు యశ్వంత్(ఫైల్)



నిందితుడు శ్రీకాంత్

**గచ్చిబౌలి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో కోడి పందాలకు బానిసగా మా రిన ఓ వ్యక్తి కోట్లు పోగొట్టుకొని నష్టపోయాడు. తన నష్టాలను పూడ్చుకు నేందుకు అత్తింటి ఆస్థిపై కన్నేసి సొంత బావమరిదినే హత్య చేయించిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మాదాపూర్ ఏసిపి శ్రీకాంత్, గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ తెలిపిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా కావలిలోని జనతాపేటకు చెందిన మద్దసాని ప్రకాశం వ్యాపారవేత్త. కావలిలో బంగారు ఆభరణాల దుకాణం నిర్వహిస్తున్న ప్రకాశంకు ఓ కుమార్తె అమూల్య, కుమారుడు ముద్దసాని యశ్వంత్(25)లు ఉన్నారు. 2017లో కుమార్తె అమూల్య వివాహం నెల్లూరు జిల్లా ఆగ్రహారంకు చెందిన గోగుల శ్రీకాంత్‌కు ఇచ్చి జరిపించాడు. శ్రీకాంత్ హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి రాఘవేంద్రకాలనీలో నివాసం ఉంటూ గచ్చిబౌలి ప్రాంతంలో బాలాజీ వర్కింగ్ మెన్స్ హాస్టల్ నిర్వహి స్తున్నాడు. కాగా బిటెక్ పూర్తి చేసిన యశ్వంత్ సైతం ఉద్యోగం కోసం నగరానికి వచ్చి తన సోదరి, బావల వద్ద నివాసం ఉంటున్నాడు. శ్రీకాంత్ గత కొంత కాలంగా ఆన్‌లైన్‌లో కోళ్ల పందాలు ఆడడం ప్రారంభించాడు. రోజుకు 2నుంచి 3లక్షల పరిధిలో ఖర్చు చేస్తుండడం, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆన్‌లైన్ కోళ్ల పందాలతో భారిగా నష్టపోయాడు. దాదాపు 4కోట్ల రూపాయలు అప్పులు కావడం, అప్పు ఇచ్చిన వారు డబ్బుల కోసం శ్రీకాంత్ మీద ఒత్తిడి తీసుకువస్తున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన శ్రీకాంత్ చూపు అత్తింటి ఆస్థుల మీద పడింది. అదే సమయంలో శ్రీకాంత్ భార్య అమూల్య ప్రసవం, అనారోగ్య సమస్యలతో గత సంవత్సర కాలంగా కావలిలోని తల్లిదండ్రుల వద్దే ఉంటుండడంతో బావమరిది యశ్వంత్‌ను తీసుకు వచ్చి హాస్టల్‌లోని ఓ గదిలో ఉంచాడు. యశ్వంత్‌ను హత్య చేయాలని పథకం వేసిన శ్రీకాంత్ ఇందుకోసం హాస్టల్‌లో వంటమనిషిగా పనిచేస్తున్న కర్ణాటక రాష్ట్రం కరావర్ జిల్లాకు చెందిన పులిశ్రమానే ఆనంద్(35)కు విషయం చెప్పాడు. తన బావమరిదిని హత్య చేస్తే 10లక్షల సుపారి ఇస్తానని బేరం కుదుర్చుకున్నాడు. ఆనంద్ తన స్నేహితుడు అంబటి వెంకటేష్(23)ను కలుపుకొని హత్య చేయాలని నిర్ణయించు కున్నాడు. ముగ్గురు కలిసి యశ్వంత్‌ను హత్య చేసి ఆత్మ హత్యగా చిత్రీకరించాలని పథకం వేశారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 2వ తేదీన అర్థరాత్రి హాస్టల్ సిసి కెమెరాలను పని చేయకుండా చేసి రాత్రి 1.30గంటల ప్రాంతంలో నిద్రలో ఉన్న యశ్వంత్ మెడకు ఉరిబిగించి హత్య చేశారు. అనంతరం చున్నీతో ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మహత్యగా చిత్రీకరించారు. అనంతరం శ్రీకాంత్ తన అత్తింటి వారికి ఫోన్ చేసి యశ్వంత్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని నమ్మిం చాడు. కాగా యశ్వంత్ శరీరం మీద ఉన్న గాయాలు, ఆత్మహత్య చేసుకున్నట్లు లేకపోవడంతో బంధువులకు అనుమానం వచ్చింది. ఇదే విషయాన్ని మృతుడి తల్లిదండ్రు లకు చెప్పడంతో వారు 10వ తేదీన హైదరా బాద్‌కు వచ్చి హాస్టల్‌లో విచారించారు. హాస్టల్‌లో సిసి కెమెరాలు పనిచేయకపోవడంతో అనుమానం వచ్చి గచ్చిబౌలి పోలీసులకు పిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు హాస్టల్ దారిలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించి, శ్రీకాంత్ మీద అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారిం చగా, హత్య విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో శ్రీకాంత్ చేత సుపారి గ్యాంగ్ ఆనంద్, వెంకటేష్‌లకు ఫోన్ చేయించి వారిని సైతం అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో ముగ్గురు నేరస్థులు హత్య విషయాన్ని వెల్లడిం చడంతో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తర లించారు. నిందితుల వద్ద నుంచి యశ్వంత్ మృత దేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన కారును,90వేల నగదు, 4సెల్‌ఫోన్లు, హత్యకు ఉపయోగించిన చున్నీని స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## వక్ఫ్ సవరణ చట్టం ఎవరికి వ్యతిరేకం కాదు

### జెపిసి సభ్యురాలు, ఎంపి డికె అరుణ



డికె అరుణకు వినతి ప్రతం అందజేస్తున్న బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, తదితరులు

**బోడుప్పల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** వక్ఫ్ సవ రణ చట్టం ముస్లింలకు వ్యతిరేకమని చేసే ప్రచా రంలో ఎంతమాత్రం నిజం లేదని జాయింట్ పార్టీ మెంటరీ కమిటీ సభ్యురాలు, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ పేర్కొన్నారు. బోడుప్పల్‌లోని సుమారు ఆరువేల కుటుంబాల వక్ఫ్ బోర్డు బాధితుల గోడును వినడానికి శనివారం బోడుప్పల్‌కు స్థానిక ఎంపి ఈటెల రాజేందర్‌తో పాటు వచ్చారు. ఈ సందర్భంగా బోడుప్పల్ నగర బిజెపి అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనేక మంది బాధితులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. గత 2018వ సంవత్సరంలో హఠాత్తుగా వక్ఫ్ బోర్డు స్థలమని పేర్కొంటూ బోడుప్పల్‌లో సుమారు ఆరువేల ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుండి ఇల్లు ఉన్నా లేనివారిగానే మిగిలిపోయామని పేర్కొన్నారు. పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు, ఆరోగ్య సమస్యల కోసం ఈ ఆస్తిని ఉపయోగించుకోలేక క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. అనంతరం అరుణ మాట్లాడుతూ 1954వ సంవత్సరంలో వక్ఫ చట్టాన్ని తెచ్చారని, 1995లో ఆ చట్టానికి పలు సమరణలు చేశారని తెలిపారు. 2013లో వక్ఫ బోర్డుకు అసంబద్ధమైన అధికారాలను కట్టబెట్టారని తెలిపారు. అప్పటి నుండి వక్ఫ్ బోర్డు బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు.

## సమ్మిరెడ్డి మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్,మంత్రి పొన్నం, బల్మూరి వెంకట్



సమ్మిరెడ్డి(ఫైల్)

**హైదరాబాద్, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి మృతితో కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటు ఏర్పడింని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, బిసి సంక్షేమం,ట్రాన్స్‌పోర్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వేర్వేరు ప్రకటనలో సంతాపం వ్యక్తంచేశారు. మహేష్‌కుమార్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనారు. తుమ్మెటి సమ్మిరెడ్డి మూడు దశాబ్దాలుగా విద్యార్థి దశనుంచి ప్రజల సేవకోసం పనిచేశారని కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేయడానికి ఆయన తీవ్రంగా కృషిచేశారని తెలిపారు. సమ్మిరెడ్డి కొడుకుతో మహేష్‌కుమార్ మాట్లాడుతూ కుటుంబపెద్ద మరణంతో ఏర్పడిన తీర్చలేని నష్టాన్ని భరించేందుకు సర్వశక్తివంతుడైన దేవుడు మీకు మనోధైర్యం ఇవ్వాలని, ఆయన ఆత్మకూడా శాంతించాలని సంతాప సందేశంలో తెలిపారు. తుమ్మెటి సమ్మిరెడ్డి కమలాపూర్, హుజురాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ఎంతగానో కృషి చేశారని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పొన్నం ప్రభాకర్ అన్నారు. జమ్మికుంట మార్కెట్ కమిటీచైర్మన్‌గా మీడి యా కమటి చైర్మన్‌గా వివిధ పదవులు ఆయన నిర్వహించారు ఆయన ఆకస్మిక మరణం బాధిస్తున్నది ఆయన ఆత్మక శాంతి చేకూరాలని అన్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్ భావాజాలంతో రాజకీయాలు చేశారని ఇలాంటి గడ్డుపరిస్థితులను ఎదుర్కొ నేందుకు వారికి సర్వశక్తివంతుడైన దేవుడు సమ్మిరెడ్డి కుటుంబసభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఆస్ట్రేలియాకు షాక్

## వరల్డ్ ఛాంపియన్ ఫైనల్‌కు అడ్డు

### న్యూజిలాండ్‌కే ఎక్కువ అవకాశం



**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం కసరత్తులు ఇప్పటికే మొదలయ్యాయ. పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే పనిలో అన్ని జట్లూ బిజీగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియాలు పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానాలను ఆక్రమించాయి. ఈ వరల్డ్ చాంపియన్‌షప్ ఫైనల్ ఈ రెండు జట్లు మధ్య మరోసారి టైటిల్ పోరు కనిపించవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే పాయింట్ల పట్టికలో వేరే నంబర్ల గేమ్ జరుగుతోంది. ఆస్ట్రేలియా ముందు ఓ జట్టు అడ్డుగా నిలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కూడా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ సమీకరణాన్ని పంచుకుంది. పాయింట్ల పట్టికలో టీమిండియా అగ్రస్థానంలో ఉంది. ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో భారత్ జట్టు స్వదేశంలో 2 టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో పాయింట్ల పట్టికలో తన స్థానం రింత పటిష్టం చేసుకోవచ్చు. కానీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో భారత్‌కే అత్యధిక అవకాశాలు ఉన్నాయి. బాంగ్లాదేశ్ తర్వాత భారత్ కూడా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టుల్లో కనీసం 3 టెస్టుల్లో భారత్ గెలిస్తే ఫైనల్స్‌లో చోటు ఖాయం చేసుకోవచ్చు. టీమిండియా మొత్తం 10 టెస్టుల్లో గెలిస్తే ఆ జట్టు పాయింట్ల శాతం 85.09 అవుతుంది. ఆస్ట్రేలియా టూర్‌తో పాటు, సొంతగడ్డపై 5 టెస్టుల్లోనూ భారత్ గెలిస్తే పాయింట్ల శాతం 79.76కు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం టీమిండియాకు ఫైనల్ చేరే మార్గం సులభమైంది. ఇక ఆస్ట్రేలియా విషయానికి వస్తే గత 10 ఏళ్లుగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకోలేకపోయింది. ఈ సారి కూడా వచ్చే గవాస్కర్ ట్రోఫీ ఈ జట్టుకు పెద్ద సవాల్‌గా మారనుంది. ఆస్ట్రేలియా జట్టు భారత్‌పై 5 టెస్టులు, శ్రీలంకతో సవ్దేశంలో 2 టెస్టులు గెలిస్తే అది గరిష్టంగా 76.32 శాతం పాయింట్లను స్కోర్ చేస్తుంది. ఇది ఫైనల్‌కు మంచింది. అయితే ఆస్ట్రేలియా ముందు న్యూజిలాండ్ జట్టు అడ్డంకిగా మారుతోంది. ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్‌కే వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కివీస్ జట్టు భారత్‌తో 3 టెస్టులు, శ్రీలంకతో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో 3 టెస్టుల సిరీస్ కూడా జరగనుంది. ఈ జట్టుకు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం న్యూజిలాండ్ 50 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. అయితే అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే ఈ జట్టు 78.57 పాయింట్లు పొందే అవకాశం ఉంది.



## ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ ఘన విజయం

### లివింగ్‌స్టన్ విధ్వంసం

**ఢిల్లీ:** స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగున్న టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ తిరిగి పుంజుకుంది. కార్డిఫ్ వేదికగా జరిగిన రెండో టీ20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసిస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో యువ ఆటగాడు ఫ్రైజర్ మెక్‌గర్క్ 50 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, జోష్ ఇంగ్లిష్ 42 పరుగులు, హెడ్ 31 పరుగులు, మాథ్యూ షార్ట్ 28 పరుగులతో రాణించారు.

ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, లివింగ్ స్టోన్ 2 వికెట్లు పడగొట్టగా, సామ్ కుర్రాన్, రషీద్ చెరో వికెట్ సాధించారు. అనంతరం 194 పరుగుల లక్ష్యాన్ని 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఆల్ రౌండర్ లైమ్ లివింగ్‌స్టోన్ విధ్వంసం సృష్టించాడు. ఆసిస్ బౌలర్లను ఊతకోత కోశాడు. కేవలం 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 87 పరుగులు చేశాడు. అతడితో పాటు, జాకబ్ బితల్ 24 బంతుల్లో 44 పరుగులు చేయగా, కెప్టెన్ సాల్ట్ 23 బంతుల్లో 39 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అతడితో పాటు, అబాట్ రెండు వికెట్లు సాధించాడు.

స్ట్రేలియా బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్ మాథ్యూ షార్ట్ 5 వికెట్లు పడగొట్టి ఔరా అన్పించాడు. అలాగే అబాట్ రెండు వికెట్లు సాధించాడు. మిగితా బౌలర్లందరూ విఫలమయ్యారు. ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన లైమ్ లివింగ్ స్టోన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో టీ20 మాంచెస్టర్ వేదికగా ఈ నెల 15వ తేదీన జరగనుంది.



## చెన్నైలో బంగ్లా టెస్టుకు టీమిండియా ప్రిపరేషన్

**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో త్వరలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌కు రోహిత్ శర్మ కెప్టెన్సీలోని టీమిండియా ప్రిపరేషన్ మొదలుపెట్టింది. బాంగ్లాదేశ్‌తో జరిగే ఈ టెస్టు సిరీస్ కోసం భారత్ క్రికెటర్ల బృందం చెన్నై చేరుకుంది. తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి భారత్ బృదంలో కలిశారు. నెల రోజుల బ్రేక్ తర్వాత మళ్లీ టీమిండియా క్రికెటర్లు ప్రాక్టీస్ షురూ చేశారు. కొత్త కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో శిక్షణ జరుగుతోంది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ కూడా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంటున్నారు. ఈ క్రికెటర్లనశిక్షణకు సంబంధించిన ఫొటోలను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రసవత్తరమైన హోం సీజన్ కోసం టీమిండియా కౌంట్‌డౌన్ మొదలైనట్లు అందులో పేర్కొంది. కాగా బంగ్లాదేశ్‌తో రెండు టెస్టు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుండి చెన్నైలో తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. కోచ్ గంభీర్‌తో పాటు, అతని సపోర్టు స్టాఫ్‌కు ఇది తొలి టెస్టు సిరీస్ కానుంది.

# భారత్ చేతిలో పాక్ ఓటమి

### 2-1 తేడాతో సెమీస్‌కు



**ఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నమెంట్‌లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టోర్నీ ఆఖరి లీగ్ నామమాత్రపు మ్యాచ్‌లో దాయాదిని 2-1తో ఓడించింది. తద్వారా లీగ్ దశలో ఓటమన్నది లేకుండానే సెమీస్ వరకూ అజేయంగా నిలిచింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించిన భారత్ సెమీస్ చేరుకోగా, చైనా లోని మోకీ వేదికగా శనివారం పాక్‌తో నామమాత్రపు మ్యాచ్ ఆడింది. ఇందులో కూడా విజయం సాధించింది. కాగా ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ ఇప్పటికే సెమీ ఫైనల్ చేరుకున్నాయి. టీమిండియా 12 పాయింట్లతో పాక్ 8 పాయింట్లతో టాప్-4 బెర్తులను ఖరారు చేసుకున్నాయి. అయితే లీగ్ దశలో నామమాత్రపు పోరులో దాయాదులు పోటీ పడటం మరింత ఆసక్తిని పెంచింది. ఈ నేపథ్యంలో ఆది నుండి వరుస విజయాలతో జోరు మీదున్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన నామ మాత్రపు పోరులోనూ దుమ్ము లేపింది. తొలి గోల్ పాకిస్థాన్ కొట్టగా, ఆట 8వ నిముషంలో అహ్మద్ నదీం తమ జట్టుకు తొలి పాయింట్ అందించాడు. అయితే భారత్ జట్టు కెప్టెన్, ఉత్తమ డ్రాగ్‌ఫికర్లలో ఒకడైన హర్మన్‌ప్రీత్ దాయాదిని పై చేయి సాధించనివ్వకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ తొలి అర్ధ భాగంలోనే పెనాల్టీ కార్నర్ ద్వారా 2 గోల్స్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. మిగిలిన ఆటగాళ్లంతా సమిష్టిగా రాణించి మ్యాచ్ ముగిసే వరకూ పాక్‌కు మరో గోల్ చేసే అవకాశం ఇవ్వకుండా గెలుపు సాధించింది. ఇక ఈ టోర్నీలో భారత్ అంతకు ముందు చైనాను 3-0తోను, మలేషియాను 8-1, కొరియాను 3-1తో ఓడించింది. ఇక భారత్‌తో పాటు పాకిస్థాన్, దక్షిణ కొరియా సెమీ ఫైనల్ బెర్తులను ఇప్పటికే ఖరారు చేసుకున్నాయి. మలేషియా, చైనాలలో ఏదో ఒక జట్టు వీటితో పాటు సెమీస్‌లో నిలిచే అవకాశం ఉంది.



## ఏసియన్ ఛాంపియన్స్ విజేతగా భారత్

### 48 పతకాలను కొల్లగొట్టిన దేశ అథ్లెట్లు

**ఢిల్లీ:** సౌత్ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ ఖాతాలో పతకాల పంట పండింది. వీటితో పాటు, ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సైతం భారత్ కైవసం చేసుకుంది. చెన్నైలో జరిగిన ఈ ఏషియన్ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్‌లో భారత్ అథ్లెట్లు తమ సత్తా చూపించారు. ఫలితంగా ఈ టోర్నమెంట్‌లో భారత్ ఏకంగా 48 పతకాలను కొల్లగొట్టింది. అంతేకాకుండా ఓవరాల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ టోర్నమెంట్ చివరి రోజు ముగిసే సమయానికి భారత్ అథ్లెట్లు సాధించిన మొత్తం పతకాల్లో 21స్వర్ణాలు, 22రజతాలు, 5కాంస్య పతకాలుఉన్నాయి. ఇక రెండో స్థానంలో శ్రీలంక నిలిచింది. శ్రీలంక అథ్లెట్లు 35 పతకాలను దక్కించుకున్నారు. వీటిలో 9 స్వర్ణాలు, 9 రజతాలు, 5 కాంస్య పతకాలు ఉన్నాయి.

# వాణిజ్యం


## సెబి చీఫ్‌పై మరోసారి కాంగ్రెస్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** సెబి చీఫ్ మాధబి పురి బచ్‌ని కాంగ్రెస్ పార్టీ మరోసారి లక్ష్యంగా చేసుకుంది. గతంలో చేసిన ఆరోపణలకు ఆమె, ఆమె భర్త శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చిన వేళ, మరోసారి కొత్త ఆరోపణలతో ముందుకొచ్చింది. సెబి ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ ఆ పార్టీ నేత పవన్ ఖేర్ మరోసారి ఆరోపణలు గుప్పించారు. సెబీలో ఉంటూ 2017నుంచి 2023మధ్య లిస్టెడ్‌సెక్యూరిటీల్లో రూ.36.9 కోట్లు ట్రేడింగ్ చేశారంటూ ఆరోపించారు. 2018-19 పెద్ద మొత్తంలో ట్రేడింగ్ నిర్వహించారని పేర్కొన్నారు. విదేశీ ఫండ్స్‌లోనూ మదుపు చేశారని పవన్ ఖేరా ఆరోపించారు. ఇందులో చైనాకు చెందిన పెట్టుబడులూ ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం నాలుగు అంతర్జాతీయ ఫండ్స్‌లో ఆమె మదుపు చేయగా, అందులో చైనాకు చెందిన గ్లోబల్ ఎక్స్ ఎంసిఎస్‌సిఐ చైనా కన్జూమర్, ఇన్వెస్కోచైనా టెక్నాలజీ ఇటిఎఫ్‌లో ఆమె పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. ఈ పెట్టుబడుల గురించి ఆమె ఎప్పుడు ప్రకటించారు? ఈ విషయం ప్రభుత్వ ఏజెన్సీలకు తెలుసా? అని నిలదీశారు. అలాగే సెబీ చైర్‌పర్సన్ ఇచ్చిన వివరణనూ తోసిపుచ్చారు. ముఖ్యంగా ఐసిఐసిఐ, మహీంద్రా గ్రూప్ విషయంలో ఇచ్చిన వివరణ ఏమాత్రం సరిపోదని పేర్కొన్నారు. సెబి చీఫ్‌పై తమ పార్టీ నేత పవన్ ఖేరా తాజా ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాని మోడీపై విమర్శలు ఎక్కుపెట్టింది. సెబి చైర్‌పర్సన్‌పై వస్తున్న ఆరోపణల గురించి మోడీకి తెలుసా? అంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ప్రశ్నించారు. బయటకు పొక్కని సున్నితమైన ధరల సమాచారం కలిగిన లిస్టెడ్ సెక్యూరిటీల్లో సెబి చైర్‌పర్సన్ ట్రేడింగ్ చేసిన విషయం తెలుసా? భారత్ వెలుపల సెబి చీఫ్‌కు పెట్టుబడులు ఉన్న విషయం తెలుసా? అంటూ నిలదీశారు. ఒకవేళ తెలిస్తే, పెట్టుబడులు, ఆయా తేదీలు చెప్పగలరా? ఓ వైపు చైనాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సెబి చైర్‌పర్సన్ చైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన విషయం తెలుసా? అని ప్రశ్నించారు.



## ప్రపంచ అత్యుత్తమ వెయ్యి కంపెనీల్లో భారత్ నుంచి 22 కంపెనీలు..

**ముంబై, సెప్టెంబరు 14:** ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల జాబితాను తాజాగా విడుదల చేసింది. టైమ్ బెస్ట్ కంపెనీస్ 2024 పేరిట విడుదల చేసిన ఈ లిస్ట్‌లో ప్రపంచవ్యాప్తంగా మొత్తం 1000 కంపెనీలు ఉండగా, వీటిలో భారత్‌కు చెందిన 22 సంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఇందులో కంపెనీల జాబితాలో తొలి స్థానంలో ఏ అదానీ సంస్థనో, అంబానీకి చెందిన సంస్థనో చోటు దక్కించుకుందనుకుంటే పొరపాటే. ప్రముఖ టెక్ కంపెనీ హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ తొలి స్థానా న్ని కైవసం చేసుకుంది. టైమ్ విడుదల చేసిన అత్యుత్తమ భారతీయ కంపెనీల జాబితాలో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 112 ర్యాంక్‌తో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాత 119 ర్యాంకుతో ఇన్ఫోసిస్, 134ర్యాంక్‌తోవిప్రో, 187ర్యాంక్‌తో మహీంద్రా గ్రూప్ నిలిచాయి. బ్యాంకుల విభాగంలో 504 ర్యాంక్‌తో యాక్సిస్‌బ్యాంకు ముందంజలో ఉంది. ఆ తర్వాత స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518 ర్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు 525 ర్యాంక్‌తో, కోటాక్ మహీంద్రా బ్యాంకు 551 ర్యాంకు దక్కించుకున్నాయి. ఇక రిలయన్స్ ఇండస్ట్రీస్ 646 ర్యాంకు, అదానీ గ్రూప్ 736 ర్యాంకు సంపాదించుకున్నాయి. ఉద్యోగుల సంతృప్తి, ఆదాయాల్లో వృద్ధి, సుస్థిరత, సమానత్వం ఆధారంగా టైమ్, ఈ కంపెనీకు ర్యాంకింగ్ ఇచ్చింది. 50 దేశాల్లో మొత్తం 1,70,000 మంది ఉద్యోగులపై ఈ సర్వే నిర్వహించినట్లు తెలిపింది. దీంతోపాటు 2021 నుంచి 2023 వరకు కంపెనీ వృద్ధిని పరిగణనలోకి తీసుకుంది. 2023 నాటికి కంపెనీలు 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆదాయం కలిగి ఉన్న వాటిని ఎంపిక చేసింది. హెచ్‌సిఎల్ టెక్ 112, ఇన్ఫోసిస్ 119, విప్రో 134, మహీంద్రా గ్రూప్ 187, యాక్సిస్‌బ్యాంకు 504, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 518, ఐసిఐసిఐ బ్యాంకు 525, ఎల్‌అండ్‌టి 549, కోటాక్ మహీంద్రాబ్యాంకు 551, ఐటిసి 586, హీరో మోటోకార్ప్597, రిలయన్స్ ఇండస్ట్రీస్646, మథర్ సన్‌గ్రూప్ 697, అదానీగ్రూప్ 736, ఎన్‌టిపిసి లిమిటెడ్ 752, ఎస్ బ్యాంకు 783, బ్యాంకు ఆఫ్‌ఇండియా 850, గోద్రెజ్ 921, బజాజ్ గ్రూప్ 952, సిప్లా 957, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ 987, ఎంఆర్‌ఎఫ్ 993.



## ఆల్‌టైమ్ గరిష్టానికి భారత్ విదేశీ నిల్వలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** భారత్ విదేశీ నిల్వలు సరికొత్త రికార్డు గరిష్టాలకు చేరాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటనలో తెలిపింది. ఈ నెల 6వ తేదీతో ముగిసిన వారానికి భారత్ విదేశీ నిల్వలు 5.2 బిలియన్ డాలర్లు పెరిగి ఆల్‌టైమ్ హై 689.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఆగస్టు 30తో ముగిసిన వారంలో నిల్వలు 2.3 బిలియన్ డాలర్లు పెరిగి 683.99 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆర్‌బిఐ వీక్లీ స్టాటిస్టికల్ డేటా ప్రకారం, మొత్తం విదేశీ నిల్వల్లో విదేశీ కరెన్సీ ఆస్తులవిలువ 5.10బిలియన్ డాలర్లు పెరిగి 604.1 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. విదేశీ కరెన్సీల్లో యూరో, పౌండ్, యెన్, యూఎస్ డాలర్ వంటి కరెన్సీ ఆస్తులు అధికంగా ఉన్నాయి. అలాగే బంగారం నిల్వలు 129మిలియన్ డాలర్లు పెరిగి 61.98 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. ఐఎంఎఫ్ వద్ద మనదేశ స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 9 మిలియన్ డాలర్లు పెరిగి 4.63 బిలియన్ డాలర్లకు చేరాయి. అమెరికా డాలరుతో భారత్‌కరెన్సీ రూపాయిమారకం క్షీణతను నియంత్రించేందుకు ఆర్‌బిఐ ఎప్పటికప్పుడు లిక్విడిటీ మేనేజ్‌మెంట్ ద్వారా జోక్యం చేసుకుంటోంది.




## పెరగనున్న వంట నూనె ధరలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** మన దేశంలో గత కొన్ని రోజులుగా స్థిరంగా ఉన్న వంట నూనెల ధరలు ఇప్పుడు మరింత పెరగనున్నాయి. ముడి, రిఫైన్డ్ వంటనూనెలపై ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక్కసారిగా దిగుమతి సుంకం పెంచేసింది. దీనికి సంబంధించి కేంద్రం ఒక ప్రకటనచేసింది. గతంలో వీటిపై అసలు ఎలాంటి టాక్స్ లేదు. ఇప్పుడు దాదాపు 20శాతం వరకుపెంచేసింది. ప్రపంచంలోనే అతిపెద్దవంట నూనెల ఎగుమతిదారుగా ఉన్న భారత్, స్థానికంగా నూనె పండించే రైతులకు మద్దతుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయంతో వంట నూనెల ధరలు పెరగనున్నాయి. డిమాండ్ తగ్గనుండమే దీనికికారణంగా చెప్పవచ్చు. ఈ క్రమంలోనే పామాయిల్, సోయా ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ వంటి వాటి విదేశీ కొనుగోళ్లు తగ్గుతాయని చెప్పొచ్చు. చాలా కాలం తర్వాత ప్రభుత్వం వినియోగదారులు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా వెజిటబుల్ ఆయిల్ బ్రోకరేజ్ సంస్థ సన్‌విన్ గ్రూప్ సిఇఒ సందీప్ బజోరియా అన్నారు. ఈ చర్యతో సోయాబీన్ సహా ఆయా పంటలను పండించిన రైతులకు నిర్ణయించిన కనీస మద్దతు ధర లభించనుంది. దేశీయ సోయాబీన్ ధరలు 100 కిలోలకు దాదాపు రూ.4,600 ఉన్నాయి. రాష్ట్ర సెట్ మద్దతు ధర రూ.4,892 కంటే తక్కువగా ఉంది. భారతదేశంలో కూరగాయల నూనె డిమాండ్‌లో 70శాతానికి పైగా దిగుమతుల ద్వారా వస్తుంది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ నుంచి పామాయిల్‌ను కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా, ఉక్రెయిన్ నుంచి సోయా ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నారు. భారతదేశం ఎడిబుల్ ఆయిల్ దిగుమతుల్లో 50శాతానికిపైగా పామాయిల్ కలిగి ఉంది. కాబట్టి వచ్చే వారం పామాయిల్ ధరలపై భారత్ సుంకం పెంపు ప్రతికూల ప్రభావం చూపుతుందని న్యూఢిల్లీకి చెందిన గ్లోబల్ ట్రేడింగ్ హౌస్ డీలర్ అన్నారు.



## 'ఇవి'లను ప్రోత్సహించేందుకు కేంద్రం నయా పాలసీ..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పిఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటివకు భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ యేడాది మార్చిలో ముగిసింది. పిఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం పిఎం ఇ-బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38వేల కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేవపెట్టిన పిఎం ఇ-డ్రైవ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పిఎం ఇ-డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఇవిలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాను అందిస్తుంది. పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు, హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పిఎం ఇ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు.



## ఉల్లిగడ్డలపై నిషేధం ఎత్తివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 14:** ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దేశీయంగా ఉల్లి ధరలు పెరగకుండా ఎగుమతులపై కేంద్రం గతేడాది ఆంక్షలు విధించింది. తాజాగా వీటిని ఎత్తేయడంతో తిరిగి ఎగుమతులు పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వంతొలుత ఆంక్షలు పెట్టిన సమయంలో 40శాతం ఎగుమతి సుంకం చెల్లించాలనే నిబంధన తీసుకొచ్చారు. ఈ యేడాది మే నెలలో ఆ సుంకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే అదే సమయంలో టన్ను ఉల్లి ఎగుమతికి 550 డాలర్లు కనీస ధరను నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువకు ఉల్లిని విదేశాలకు అమ్మకూడదు. దాంతో ఎగుమతులు తగ్గి దేశీయంగా ధరలు పెరగకుండా కట్టడి చేయొచ్చని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా జూన్‌లో ఉల్లి ఎగుమతులు 50శాతానికిపైగా పడిపోయాయి. 2024-25 యేడాదికిగాను జులై 31, 2024 వరకు 2.60 లక్షల టన్నుల ఉల్లిపాయలను ఎగుమతి చేశారు. అదే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా 17.17 లక్షల టన్నుల ఉల్లి పాయలను ఎగుమతి చేశారు. మహారాష్ట్ర లోని నాసిక్‌లో దేశంలోనే అతిపెద్ద ఉల్లి మార్కెట్ ఉంది. ఏప్రిల్-జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి స్థానికంగా ఓట్లుతగ్గిపోవడంకొంత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.